epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
WWW.VAARTHA.COM
fb.com/vaartha
Published from
Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-1-2025 గురువారం సంపుటి: 30
సంచిక: 355 పేజీలు: 14 వెల: 6.50
విశాఖపట్నం

## హైకోర్టు జడ్జిలుగా హరిహరనాథశర్మ, లక్ష్మణరావు



**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులుగా జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావులను కేంద్రన్యాయశాఖ నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను >>2

# గూగుల్ క్లౌడ్ విస్తరణ!



బుధవారం దావోస్‌లో గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

### విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటుకు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

### పెప్సికో ప్రతినిధులతోనూ సిఎం చర్చలు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖ పట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి కోరారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఎపిని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన సిఎం చంద్రబాబు. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ >>2

# ఆరోగ్యం, విద్యకే పెద్దపీట



బుధవారం దావోస్‌లో బిల్‌గేట్స్‌తో సిఎం చంద్రబాబు సమావేశ దృశ్యం

### సహకరించాలని బిఎంజిఎఫ్‌కు సిఎం చంద్రబాబు వినతి

### బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి భేటీ

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు మూడోరోజు బిల్ గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై చర్చించారు. చంద్రబాబు దావోస్‌లో బుధవారం మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్‌తో కలిసి సమావేశ మయ్యారు. సాంకేతికతను వినియోగించుకోవడంలోనూ, ఆవిష్కరణలపై దృష్టిపెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. ఆరోగ్యం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్నోవేషన్‌పై పరస్పరం సహకరించుకోవడానికి గల అవకాశాలను ఇరువురం చర్చించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలని... ఇందుకోసం ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. బిల్ గేట్స్‌తో తొలిసారిగా 1995లో కలిశానన్నారు. అప్పుడు తమ మధ్య ఐటీ గురించి చర్చ జరిగిందని వెల్లడించారు. ఇప్పుడు 2025లో మరోసారి గేట్స్‌తో సమావేశ మయ్యానని, అయితే ఈసారి తమ మధ్య ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అంశం చర్చకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బిల్ గేట్స్‌ను మళ్లీ కలవడం సంతోషం కలిగించిందని తెలిపారు.

1995లో తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉన్నప్పుడు బిల్‌గేట్స్‌ను కలిసి మైక్రోసాఫ్ట్ పెట్టడంతో హైదారాబాద్ రూపురేఖలు మారిపోయాయన్నారు. ఇప్పుడు తాను బిల్‌గేట్స్‌ను కృతిమ మేథ(ఎఐ) గురించి కలిసి సంప్రదింపులు చేస్తున్నానన్నారు. దక్షిణ భారత్‌లో గేట్స్ పౌండేషన్ కార్యకలపాలకు తాను ఇప్పుడు ఎపిని గేట్‌వేగా నిలపాలని లోకేష్ కోరారన్నారు. బిల్‌గేట్స్‌ను కలిసిన అంశంపై చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.ఇకవరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాను సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ ప్రభుత్వం ఆదేశం

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ఎపి ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకోసం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జ్యుడిషియల్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొక్కిసలాట ఘటనపై 6 నెలల్లో నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే జనవరి 8వ తేదీన తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు >>2

# రాష్ట్రంలో 'మాస్టర్ కార్డ్'

### డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై సంస్థ మార్కెటింగ్ చీఫ్ రాజ్‌మన్నార్‌తో మంత్రి లోకేష్ చర్చలు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దావోస్ పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రులు, అధికారులు బృందం బిజీబిజీగా ఉంటున్నాయి. మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేశ్,కేంద్రమంత్రి కింజరపు రామ్మోమననాయుడు,రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌లు బృందాలుగా ఆయా దేశాల చర్చలు జరుపుతున్నారు.కీలకంగ మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ ఐటి,ఎఐ,ఇతర ప్రాధాన్యత రంగాలకు సంబంధించి పెట్టుదారులు,పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలకు సాంకేతిక సాయం, అమరావతి, విశాఖ, తిరుపతిల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్ల నిర్మాణం, మెరుగైన ఆరోగ్య ప్రమాణాల కోసం శిక్షణ వంటి రంగాల్లో సహకారం అందించాలని వివిధ రంగాల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని పారిశ్రామిక వర్గాల నుంచి సానుకూల స్పందన వచ్చింది. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో సమావేశమైన మంత్రి నారా లోకేశ్ సమర్థవంతమైన పవర్ ట్రాన్స్‌మిషన్ >>2

# 2027 కల్లా షింకన్‌సేన్ హైస్పీడ్ రైళ్లు

**న్యూఢిల్లీ జనవరి 22:** రైల్వేల్లోఆధునిక రైళ్లతోపాటు రైల్వే మార్గాలను ఆధునీకరిస్తున్న ప్రధానిమోడీ ఎన్డీయే సర్కారు 2029-30 కల్లా కొత్త అత్యంత వేగంగా పయనించే ఆధునిక షింకన్‌సేన్ ఆల్ఫా ఎక్స్ లేదా ఈ10 హైస్పీడు రైలును భారత్‌ట్రాక్‌పైకి తీసుకోస్తోంది. 1700 కోట్ల డాలర్ల విలువైన ముంబయి అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు భారత ప్రభుత్వం, గుజరాత్, మహారాష్ట్ర, నేషనల్ హైస్పీడ్ రైల్‌కార్పొరేషన్‌ల జాయింట్ వెంచర్‌గా వస్తోంది. 2026 నాటికి ఈ హైస్పీడ్‌రైలును జపాన్ భారత్‌కు అందచేయనున్నది. 280 కిలోమీటర్లు వేగంతోప్రయాణించే ఈ రైళ్లు ప్రస్తుతం గంటకు 249 కిలోమీటర్ల వేగంతో నడుపుతారు. ఇందుకోసం ఇండియన్ రైల్వే ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ రూ.867 కోట్ల కాంట్రాక్టును బిఇఎంఎల్‌కు అందచేసింది. గత ఏడాది అక్టోబరులోనే ఈ కాంట్రాక్టు ఇచ్చింది. ఉత్పత్తిచేయడంతోపాటు ఈరైళ్లనుప్రారంభించే బాధ్యతకూడా ఆ కంపెనీదే. బుల్లెట్‌రైలు మౌలికవనరులను వృధాగా పోనీయకుండా 2026-27 నాటికి భారత్‌జపాన్‌లు ఇప్పటికే టెస్ట్ రన్‌ను నిర్వహించాలని నిర్ణయించాయి. దేశీయంగానే ఉత్పత్తి అవుతున్న సెమీ హైస్పీడ్ బుల్లెట్‌రైళ్లు అహ్మదాబాద్ ముంబయి కారిడార్‌లో 2027కల్లా పరుగులు తీయవచ్చని అంచనా. భారత్‌జపాన్‌లు ఇపుడు తాజాగా షింకన్‌సేన్ ఇ10 ఎక్స్‌ప్రెస్ రైళ్లను తీసుకురావాలని గట్టిపట్టుదలతో ఉన్నాయి. వచ్చే ఏడాది బుల్లెట్‌రైలు ప్రాజెక్టు పూర్తయితే అహ్మదాబాద్ ముంబయి కారిడార్‌లో ఈ రైళ్లునడుస్తాయని అంచనా.

## కల్తీ నెయ్యి ఘటనలో ఏం తేల్చారు?

### సిబిఐ సిట్ నివేదికలు గప్‌చుప్

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** "కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా"తిరుమల శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణల్లో వాస్తవాలు వెల్లడికావడంలో జాప్యమెందుకనే విమర్శలు భక్తులు, టిటిడి వర్గాల నుండి వ్యక్తమవుతున్నాయి. దాదాపు నాలుగైదునెలలుగా కల్తీనెయ్యి ఘటనలో లోతుగా విచారణ చేపట్టిన సిబిఐ సిట్ అధికారులు కూడా నివేదికలు రూపొందించినా ఇంతవరకు ఎలాంటి వివరాలు బయటకు రాకుండా చూడటంలో ఆంతర్యమేమిటనే ప్రశ్నలు అంతటా గుప్పుమంటున్నాయి. అసలు గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి పాలకమండలి లడ్డూల తయారీకి పెద్దమొత్తంలో అవసరమైన నెయ్యి సరఫరాచేసుకోవడంలో లోపాలు ఉన్నాయనేది టిటిడి అధికారుల వాదన. ఆ దిశగా నెయ్యి కల్తీజరిగిందనే ఆధారాలు కూడా ఆరునెలల క్రిందట ప్రస్తుత టిటిడి అధికారులు గుర్తించి ల్యాబ్ రిపోర్టులు ఇచ్చారు. అయితే కల్తీనెయ్యి కేసులో ఏకంగా సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణకు ఆదేశించడం, సిబిఐ చీఫ్ ఆధ్వర్యంలో సిబిఐ అధికారులు, రాష్ట్రపోలీసువిభాగం అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారి దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేశారు. అయితే వివరాలు మాత్రం ఇప్పటికీ బయటకు వెల్లడించకపోవడంలో ఆంతర్యమేమిటనేది భక్తుల్లో వినిపిస్తున్న అనుమానాలు. మరీ సిబిఐ సిట్ అధికారులు కూడా నెలరోజుల ముందే తిరుపతిని వీడినా ఇప్పటికీ నివేదిక ఏందనేది వెల్లడికావడంలేదు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సమానంగా భావించే పవిత్రమైన లడ్డూప్రసాదాల తయారీలో స్వచ్ఛమైన ఆవునెయ్యికి బదులు జంతువుల కొవ్వునూనెతో కలీనెయ్యి వినియోగించారనే బలమైన ఆరోపణలు ఆరునెలలక్రిందటే భక్తులను కలవరపెట్టింది. అదే సమయంలో రాష్ట్ర >>2

# భారీ సముద్ర రవాణా ఎపిలోనే

**విజయవాడ.జనవరి22.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా ఎపిలో రాబోతుందని, అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు.రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను తీసుకువచ్చేందుకు దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి విరామం లేకుండా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన వివిధరంగాలకు చెందిన కంపెనీల సిఇఒలతో, అధిపతులతో చర్చలు జరుపుతున్నారు. 130 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ రవాణా రంగంలో రారాజులా వున్న మార్స్క్ రాష్ట్రానికి వస్తే సముద్రరవాణాలో ఎపి దేశంలోనే అగ్రగామి రాష్ట్రం అవుతుందన్నారు. దావోస్‌లో జరుగు తున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్స్క్ కంపెనీ సిఇఒ విన్సెంట్ క్లర్క్‌తో కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని, విన్సెంట్ క్లర్క్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సిఇఒ జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ సిఎం చంద్రబాబు చర్చలుజరిపారు. ఇంటిగ్రే టెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని సూచించారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు రాష్ట్రంలోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

**మార్స్క్ రాష్ట్రానికి వస్తే ఎన్నో లాభాలు**

ప్రపంచ వ్యాప్తంగా భారీ ఉత్పత్తులు, వాణిజ్య వస్తువులు సముద్ర మార్గం ద్వారా రవాణా చేయడంలో మార్స్క్‌కు తిరుగులేదు. మార్స్క్ ఎపికి వస్తే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. రాష్ట్రంలోని ఓడరేవులు, ప్రధానంగా విశాఖపట్నం పోర్టు మరింత అభివృద్ధి చెందుతాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లకు రవాణా హబ్‌గా ఎపి మారే అవకాశం ఉంటుంది. అటు ఎగుమతులు, దిగుమతుల రంగం బలపడుతుంది. ఏపీ ఒక గ్లోబల్ లాజిస్టిక్ హబ్‌గా ఎదగడమే కాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధిలో ప్రధాన పాత్ర పోషించేందుకు దోహదపడుతుంది.

**పెట్టుబడుల కోసం సిస్కోకు ఆహ్వానం పలికిన సీఎం**

ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీ వంటి నెట్‌వర్కింగ్‌లో సాంకేతికతలను అందించడం,

### విశాఖలో రీజనల్ టెక్నాలజీ హాబ్ ఏర్పాటు

### దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుల్లో సిఎం చంద్రబాబు బిజీబిజీ

డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సిఇఒ చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా వున్న సిస్కో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చుక్ రాబిన్స్ దగ్గర ముఖ్యమంత్రి తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశాఖపట్నం లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (బిదిది) ఏర్పాటుకు యోచన చేయమని... రాష్ట్రంలో ప్రతిభకు లోటు లేదని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. 1053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. మరో ఏడాదిన్నరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్‌టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలసిస్విస్‌పరిశోధన సంస్థలు కలసి పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ తో చంద్రబాబు భేటీ**

ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ షిన్ హాక్ చియోల్‌కు రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎల్జీ కెమ్ దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ, 1.5 బిలియన్ లిథియంఅయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు యోచనలో వున్న ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ భేటీలో కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని సూచించారు.

# పట్టాలపై ఘోరం



### పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు వ్యాపించనట్లు వదంతులు

### దూకేసిన ప్రయాణీకులపైనుంచి దూసుకెళ్లిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్

### 12 మంది దుర్మరణం, పలువురికి తీవ్ర గాయాలు

**జల్‌గావ్,(మహారాష్ట్ర), జనవరి 22:** మహారాష్ట్రలోని జల్‌గాంవ్ జిల్లాలో ఘోరమైన రైలుప్రమాదం జరిగింది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులపై నుంచి మరో రైలు దూసుకెళ్లడంతో ఇప్పటివరకూ 12 మందిచనిపోయినట్లు రైల్వే శాఖప్రకటించింది. మరో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా మృతుల సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉంది క్షతగాత్రులను చికిత్సనిమిత్తం సమీపంలోని పలు ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సాయంత్రం ఐదు గంటల సమయంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులోమంటలు వ్యాపించినట్లు వదంతులు వ్యాపించగా భయంతోప్రయాణీకులు ఆరైలు చైన్‌లాగి పట్టాలపై దిగారు. ఈ క్రమంలో పట్టాలు దాటుతుండగా పచోరా రైల్వేస్టేషన్ సమీపంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ వచ్చి వారిని ఢీకొని వారిపైనుంచి దూసుకుపోయింది. అందిన వివరాలను బట్టిచూస్తే పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌రైలులోని ఒక కోచ్‌లోహాట్‌యాక్సిల్ లేదా బ్రేక్ బైండింగ్ కారణంగా నిప్పురవ్వలు లేచాయని రైల్వేఅధికారులు తెలిపారు. ప్రయాణీకులు భయాందోళనలకు గురై చైన్ లాగారనితెలిపారు. కొందరుట్రాక్‌లపై దూకేసిన సమయంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రావడంతో ఈదుర్ఘటన జరిగినట్లు తేలింది. మరోవైపు ఈఘటనలో ఇప్పటివరకూ 10నుంచి 12 మందివరకూ మృతిచెంది ఉంటారని మహారాష్ట్ర మంత్రి గిరీశ్‌మహాజన్ అన్నారు. ప్రయాణీకులు చైన్ లాగితే లక్నో ముంబయి పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఆగిందని, ఈరైలు ఆగాక ఒకబోగీనుంచి కొందరుప్రయాణీకులు దిగి మరోట్రాక్‌పైకి వెళుతున్న క్రమంలో అటుగా వస్తున్న బెంగళూరు ఢిల్లీ కర్ణాటకఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకుల్ని ఢీకొట్టిందని గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించేందుకుఅంబులెన్సులు పంపించామని ఘటనాస్థలికి విపత్తు సహాయక రైలు బయలుదేరిందని తెలిపారు.

రైలు ప్రమాదంపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ విచారం వ్యక్తంచేసారు. మృతులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నామంత్రివర్గ సహచరుడు గిరీశ్‌మహాజన్ జిల్లాఎస్పీ ఘటనా స్థలానికి వెళ్లారని, జిల్లాకలెక్టర్‌కూడా అక్కడకు వెళ్లారని జిల్లా యంత్రాంగం మొత్తం రైల్వే అదికారులతో సమన్వయం అవుతూ పనిచేస్తోందని సిఎం అన్నారు. ఎనిమిది అంబులెన్స్‌లను పంపించారని, క్షతగాత్రులకు చికిత్సఅందించేందుకు జనరల్ ఆసుపత్రులతోపాటు సమీపంలోని ఇతర ప్రైవేటు సుపత్రులను సిద్ధంచేసామన్నారు.

## వాహనం బోల్తా: ముగ్గురు వేద విద్యార్థులు, డ్రైవర్ దుర్మరణం

### మంత్రాలయం విద్యార్థులు హంపికి వెళ్తోండగా సింధనూరు వద్ద ప్రమాదం

**మంత్రాలయం, జనవరి 22,ప్రభాతవార్త:** ప్రతి నిత్యం వేదాలతో గడిపే విద్యార్థులు,సంస్కృత విద్యలో పట్టాపొందాలనే ఉద్దేశంతో చిన్న వయసులోనే ఆ విద్యార్థులు వేదపాఠశాలలో చేరారు.ఆధ్యాత్మిక జీవితంలో ఎన్నో ఉన్నత శిఖారాలు చేరాలని ఆ విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షతో మంత్రాలయంలోని సంస్కృత విద్యాపీఠంలో చేర్పించారు.అయితే మంగళవారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఆ విద్యార్థులు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు సంస్కృత పాఠశాల విధ్యార్థులతో పాటు వాహనం డ్రైవర్ మొత్తం నలుగురు మృత్యువాత పడ్డారు.

దీంతో పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో తీవ్ర విషాధ ఛాయలు అలుముకున్నాయి. వివరాల మేరకు మంత్రాయంలోని శ్రీమఠం కర్ణాటకలోని హంపిలోఉన్న శ్రీనరహరి తీర్థుల బృందావనంలో మంత్రాలయం >>2

### అనంతపురం నుంచి గుంటూరు దాకా

## జాతీయ రహదారి విస్తరణ

### రూ.5,417 కోట్లతో పనులు

**విజయవాడ, జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం నుంచి గుంటూరువరకు ఉన్న జాతీయ రహదారి (544డీ)లో రెండు కీలక ప్యాకేజీలను నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. బుగ్గగిద్దలూరు మధ్య 135 కి.మీ, వినుకొండ -గుంటూరు మధ్య 84.80 కి.మీ కలిపి మొత్తం 219.80 కి.మీ (దాదాపు 220 కి.మీ.) విస్తరణ పనుల్లో రెండు ఎలైన్‌మెంట్లకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వీటి నిర్మాణానికి మొత్తం రూ.5,417 కోట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) వెచ్చించనుంది. రెండు ప్యాకేజీల్లో 21 చోట్ల బైపాస్‌లు నిర్మించేందుకు అనుమతించింది. అనంతపురం నుంచి ముచ్చుకోట, బుగ్గ, కైప, గిద్దలూరు, వినుకొండ మీదగా గుంటూరు వరకు ఎన్‌హెచ్ 544డిఉంది. ఇందులో అనంతపురం నుంచి బుగ్గ వరకు నాలుగు వరుసలుగా విస్తరణ పనులు ఇప్పటికే జరుగుతున్నాయి. గిద్దలూరు-వినుకొండ మధ్య 135 కి.మీ రెండు వరుసలుగా విస్తరించి 2022లో అందుబాటులోకి తెచ్చి, దాని నిర్వహణ గుత్తేదారుకు అప్పగించారు. ఇక మిగిలిన బుగ్గగిద్దలూరు, వినుకొండ-బుగ్గ గిద్దలూరు మధ్య 135 కి.మీ విస్తరణలో 25 కి.మీ నల్లమల రక్షిత అటవీ ప్రాంతం మీదగా వెళ్తుంది. దీంతో అక్కడ రెండు వరుసలుగానే విస్తరించాలని భావించారు. రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తితో నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కమిటీ ఆమోదించింది. రక్షిత అటవీ ప్రాంతం కావడంతో నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు రాకపోతే ఆ 25 కి.మీ. రెండు వరుసలకే పరిమితం కావాలని కమిటీ సూచించింది.

అంకిరెడ్డిపల్లి, రాఘవరాజుపల్లి కనకాద్రిపల్లి, కొలిమిగుండ్ల, రామాపురం అవుకు, బనగానెపల్లె, కైప, అప్పలాపురం, టంగుటూరు, రాయపాడు తెల్లపురి, పసురపాడు, ఎస్.నాగుల వరం, దీబగుంట్ల, గాజులపల్లి, దిగువమెట్ట, గిద్ద లూరు మొత్తం 15బైపాస్‌లు, వినుకొండ-శ్యావల్య పురం, సంతమాగులూరుపాత మాగులూరు, పెట్లూరివారి పాలెం, జొన్నలగడ్డ, సాతులూరు, ఫిరంగిపురం బైపాస్‌లు వస్తాయి. బుగ్గగిద్దలూరు, వినుకొండ -గుంటూరు మధ్య నాలుగు వరుసల హైవే220 కి.మీ. మేర నిర్మాణం, 21 చోట్ల బైపాస్‌లు ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది.

23-1pg2exHMNWJQEGP.qxd:23-1pg2exHMNWJQEGP.qxd 1/1/02 7:37 AM Page 1






దావోస్‌లో బుధవారం కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్

# గూగుల్ క్లౌడ్ విస్తరణ!

>> సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు. గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు మన రాష్ట్రం చేసుకుంది.ఈ క్రమంలోక్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు ఏపీతో ఒప్పందం చేసుకుంది. 2047 నాటికి భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా మొదటి, లేక రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయం. సంపదను సృష్టించడంలో, ప్రపంచ సమాజ సేవ చేయడంలో భారతీయులు ముందుంటారు. దావోస్ సదస్సుకు హాజరైన తెలుగువారందరినీ చూస్తుంటే భవిష్యత్తులో తన కలలు వాస్తవరూపం దాల్చుతాయన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్‌ను అభివృద్ధి చెందిన నగరంగా మార్చేందుకు కృషి చేశాను. 25ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారు. 1991లో భారత్‌లో తొలితరం ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణల ఆధారంగా, రెండో తరం ఆర్థిక సంస్కరణలను నేను ప్రవేశపెట్టాను. 1999లో తొలిసారిగా విద్యుత్తు సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఈ సంస్కరణలు అమలుచేసినందుకుగాను అప్పటి ఎన్నికల్లో ఓడిపోయాను. ఇప్పుడు ఆ సంస్కరణలే ఏపీకి సానుకూల ఫలితాలను అందిస్తున్నాయి.

**ఇంటింటా సౌర విద్యుత్తే లక్ష్యం**

ఏపీలో విద్యుత్తు ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయి. విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. దానితోపాటు సౌర విద్యుత్తు వినియోగంపై దృష్టి సారించాం. ఇందులోభాగంగా పిఎం సూర్యఘర్ కింద ఇంటింటా సౌర ఉత్పత్తిని చేసే వినూత్న విధానం అమలు చేస్తున్నాం. ఈమేర కొనుగోలు, సౌర ఫలకాల ఏర్పాటుకు ముందుకొచ్చినవారికి రాయితీలు ఇస్తున్నాం. ఏపీలో ఐదు ఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాం. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీ జెన్కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిచేయబోతున్నాయి. మా రాష్ట్రంలో విస్తారమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నాయి. అత్యంత తక్కువ ఖర్చుతో విద్యుత్తును అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అదే సమయంలో పర్యావరణాన్ని పరిరక్షించే చర్యలకు కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు.

**పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు..**

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెట్రోనాస్ మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యూల్స్ సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

**పెప్సీకో అధిపతులతో సమావేశం**

పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజెస్ సిఇఒ యూజీన్ విల్లెమ్సెన్, పెప్సీకో ఫౌండేషన్ వైస్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాట్లింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సికో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరింపజేయాలని కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతోపాటు పెప్సీకో తమ సప్లై చైన్‌ద్వారా రైతులకు ప్రయోజనంచేకూర్చేలా ఏపీఎస్ఎస్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంలో ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సిఇఒ అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపికి రావాలని వారిని ఆహ్వానించారు.ఈ రోజు సిఎం యునిలీవర్, డీపీ వరల్డ్ గ్రూప్, ఆస్ట్రా జెనికా సంస్థల అధిపతులను కలుసుకున్నారు. దావోస్ సమావేశాలలో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబరేషన్, గ్రీన్ హైడ్రోజన్ - పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరుకానున్నారు. ఏపీలో పెట్టుబడులకు వున్న అవకాశాలను చంద్రబాబు వివరించనున్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ఉన్నఅవకాశాలు, ఉన్నతమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడి దారులకు ఉన్న స్నేహపూర్వకమైన పాలసీలు, వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలపై పెట్టుబడిదారులకు చంద్రబాబు వివరిస్తారు. దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు కలుసుకున్నారు.



బుధవారం దావోస్‌లో మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్‌తో లోకేష్ భేటీ దృశ్యం

# రాష్ట్రంలో 'మాస్టర్ కార్డ్'

>> కోసం రాష్ట్రంలో హెచ్‌వీడీసీ వంటి అధునాతన సాంకేతికత అమలుకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో 3 వేస్ట్‌టుఎనర్జీ ప్లాంట్‌లను కడప, అనంతపురం, తాడేపల్లిగూడెంలో ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను పునఃపరిశీలించాలని కోరారు. కంపెనీ సహకారంతో చర్చించి ప్లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని భరత్ కౌశల్ హామీ ఇచ్చారు. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే వ్యవస్థలను హిటాచీ అభివృద్ధి చేస్తుందని వివరించారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై చర్చించారు. దక్షిణాది రాష్ట్రాల్లో మాస్టర్ కార్డ్ కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందని లోకేశ్ పేర్కొన్నారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్ స్పందిస్తూ... భారత్‌లో 'పాస్ కీ' చెల్లింపుల సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. సురక్షిత ఆన్ లైన్ లావాదేవీల కోసం ఓటీపీ ఆధారిత సేవలు అందిస్తామని చెప్పారు.

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికగా స్వనీతి రౌండ్ టేబుల్ సమావేశం**

దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఈఎఫ్) వేదికగా స్వనీతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 'పర్యావరణ పరిరక్షణవాతావరణ ఉద్యమం భవిష్యత్తు' అనే అంశంపై ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి పోర్చుగల్ మాజీ ప్రధానితో పాటు జోర్డాన్ రాణి, యునెస్కాప్ చీఫ్ సైంటిస్ట్, తదితరులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నారాలోకేశ్ మాట్లాడుతూ... కర్బన ఉద్గారాల నియంత్రణకు క్లీన్ ఎనర్జీ ఏకైక పరిష్కారం అన్నారు. సుస్థిర శక్తి వనరుల రంగంలో ప్రపంచ అగ్రగామి అయ్యేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని చెప్పారు. సంప్రదాయేతర ఇంధన రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు యత్నాలు చేస్తున్నామని వివరించారు. పునరుత్పాదక రంగంలో ఏపీ గణనీయ ప్రగతి సాధిస్తోందని నారా లోకేశ్ పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తి రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని... తద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని వివరించారు.

**డబ్ల్యూటీసీ చైర్మన్‌తో లోకేష్ చర్చలు**

లోకేశ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ గ్లోబల్ ఛైర్మన్ జాన్ డ్రూతో భేటీ అయ్యారు. ఏపీలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆగ్నేయాసియా, మిడిల్ ఈస్ట్ ఆసియాతో భారత మార్కెట్‌ను అనుసంధానించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్‌లో ట్రేడ్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం భారత్‌లో 13 ప్రపంచ వాణిజ్య కేంద్రాలు పనిచేస్తున్నాయని జాన్ డ్రూ తెలిపారు. ఇందులో 7 నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు. మరో 9 చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. భారతీయ వ్యాపారాలు, అంతర్జాతీయ మార్కెట్ల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ఇండియా బేస్డ్ ట్రేడ్ హబ్‌లను ప్రాంతీయ మార్కెట్లకు అనుసంధానించాలని తాము భావిస్తున్నట్లు వివరించారు. ఏపీలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

**స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్**

రాష్ట్రంలో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్ నెలకొల్పాలని ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా గోంట్కోవికోవాను లోకేశ్ కోరారు. ప్రకాశం, గుంటూరు పరిసరాల్లో పెద్దఎత్తున పొగాకు సాగు చేస్తున్నందున ఆయా ప్రాంతాలు అనుకూలమని వివరించారు. గుంటూరులో రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేసిన ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**గ్లోబల్ కెపాసిటీ సెంటర్**

బహుళ జాతి ఐటీ సంస్థ సిస్కో ఉపాధ్యక్షురాలు ఫ్రాన్సిన్ కట్సౌదాస్‌నూ లోకేశ్ కలిశారు. విశాఖలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అమెరికాలోని భారతీయ ఐటీ వర్క్ ఫోర్స్‌లో 25 శాతానికిపైగా తెలుగువారేనని అన్నారు. భారత్‌లో అతిపెద్ద ఐటీ టాలెంట్ పూల్ ఉన్న ఆంధ్రప్రదేశ్ సిస్కో దీర్ఘకాల వ్యూహానికి అనువుగా ఉంటుందని, కంపెనీ తయారీ నెట్‌వర్క్‌ను విస్తరించాలని కోరారు. కృత్రిమ మేథ, నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్ తయారీకి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# హరిహరనాథశర్మ, లక్ష్మణరావు

>> బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తులుగా నియమితులైన వారిలో అవధానం హరిహరనాథ శర్మ 1968 ఏప్రిల్ 16, కర్నూలులో జన్మించారు. కర్నూలు ఉస్మానియా కళాశాల నుంచి బీఎస్సీ, నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రం పూర్తి చేశారు. 1994లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొని కర్నూలు జిల్లా కోర్టులో న్యాయవృత్తి ప్రారంభించారు.

పదవులు: 2007లో జిల్లా జడ్జిగా ఎంపికై పలు హోదాల్లో పనిచేశారు. 2023 నుంచి ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు..

జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు: 1975 ఆగస్టు 3, ప్రకాశం జిల్లా కనిగిరిలో జన్మించారు. నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రంలో బంగారు పతకాలు సాధించారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీజీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 2000లో న్యాయవాదిగా న్యాయవృత్తి ప్రారంభించారు. 2014లో జిల్లా జడ్జిగా ఎంపికై పలు హోదాల్లో సేవలందించారు. ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా కొనసాగుతున్నారు

# వేద విద్యార్థులు, డ్రైవర్ దుర్మరణం

>> శ్రీమఠం ఆధ్వర్యంలో పూజలు చేసుకోచ్చని కర్ణాటక కోర్టు కొద్దిరోజుల క్రితం తీర్పు వెలువరించింది.ఇందులో మంత్రాలయం భక్తులు,శ్రీమఠం సిబ్బంది సంబరాలు చేసుకోవాలని అందరూ మంత్రాలయం నుండి హంపికి బయలు దేరారు.ఇందులో భాగంగా ఓవాహనంలో మొత్తం 12 మందితో రాత్రి సమయంలో బయలుదేరారు.అయితే కర్ణాటకలోని సింధనూరు వద్ద వాహనం వెళుతుండగా వాహనం టైరు పంక్చరై వాహనం బోల్తాపడింది.ఇందులో ప్రయాణిస్తున్న వేదపాఠశాల విద్యార్థులు అభిలాష్, హైవదన, సుజయీంద్ర(20)డ్రైవర్ శివ(20) మొత్తం నలుగరు అక్కడికక్కడే మృతిచెందారు.ఇందులో అభిలాష్,హైవదన కర్ణాటక ప్రాంతానికి చెందిన విద్యార్థులు కాగా సుజయీంద్ర మాత్రం మంత్రాలయంకు చెందిన కృష్ణాచారి, జానకిల కుమారుడిగా గుర్తించారు.అదేవిధంగా డ్రైవర్ శివకూడా మంత్రాలయంకు చెందిన సోమన్న,కాశమ్మల కుమారుడుగా తెలుసుకున్నారు.ఐదుమందికి గాయాలయ్యాయి.ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఒకే ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో మంత్రాలయంలో తీవ్ర విషాధ చాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపట్ల సిఎం చంద్రబాబు,ప్రతిపక్షనేత జగన్ మంత్రాయలం ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి,టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరుపున అదుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది.

## ఫిబ్రవరి 5న ప్రధానిమోడీ
# కుంభ్‌మేళాలో పవిత్రస్నానం

**న్యూఢిల్లీ, జనవరి 22:**యూపిలోని ప్రయాగరాజ్‌లో భారీ ఎత్తున జరుగుతున్న మహాకుంభ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పవిత్రస్నానం ఆచరించేందుకు వెళ్లాలనినిర్ణయించుకున్నారు. ఫిబ్రవరి ఐదో తేదీన ప్రధాని మోడీ త్రివేణి సంగమ స్థలిలో పుణ్యస్నానం ఆచరిస్తారని బిజెపినేతలు చెపుతున్నారు. మరోవైపు ఈనెల 27వ తేదీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా త్రివేణిసంగమంలోపవిత్రస్నానం ఆచరించనున్నారు. గంగాహారతి కార్యక్రమంలోనూ పాల్గొంటారు. అధికారులతో భేటీ కానున్నారు. ప్రధాన కూడాళ్లవద్ద మరోసారి అధికారులు కూడా షా రాక సందర్భంగా గట్టిబందోబస్తు తనిఖీలుచేసారు. వచ్చేనెల ఒకటవ తేదీ ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ దంపతులు, ఫిబ్రవరి 10వ తేదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రయాగ రాజ్‌కు రానున్నారు. దట్టమైన మంచు కప్పుకున్నప్పటికీ భక్తులు లక్షలాదిమంది పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి13న మ ఒదలైన కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీ పూర్తి అవుతుంది. మౌని అమావాస్య రెండో షహీస్నానం జనవరి 29న ఫిబ్రవరి మూడో తేదీ వసంతపంచమిరోజు మూడో షహీస్నాన్, ఫిబ్రవరి 12న మాఘపూర్ణిమ సందర్భంగా అత్యధికంగా భక్తులు వస్తారని అంచనా. ఫిబ్రవరి 26న మహాశివరాత్రితోకుంభమేళా ముగుస్తుంది. యుపి రాష్ట్ర గణాంకాలప్రకారం జనవరి 20 నాటికి 8.81 కోట్లమందికిపైగాభక్తులు పుణ్యస్నానలాలుచేసారు.

# తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకుండా చేస్తాం హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకుండా చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. సురక్ష కమిటీలు, సిసి కెమెరాల ఏర్పాటు మంచి కార్యక్రమం భద్రత విషయంలో ప్రజలను భాగస్వామ్యం చేయడమేనన్నారు.పోలీస్ గా పనిచేయడం చాలా పెద్ద బాధ్యతన్నారు.విజయవాడ ప్రజలకు కీలకమైన బెంజి సర్కిల్ ట్రాఫిక్ ను నియంత్రించ గలిగామన్నారు. నగరంలోని ఎ ప్లస్ ఫంక్షన్ హాల్ నందు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనర్ రేట్‌లోని పోలీస్ స్టేషన్ పరిదిలో సురక్షా కమిటీల ప్రారంబోత్సవం, దాతల సహకారంతో నగరంలో ఏర్పాటు చేసిన 1000 సి.సి.కెమెరాలను ఈ రోజు మంత్రి అనిత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 700 నుంచి 800 హాట్ స్పాట్లను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.పోలీస్ వ్యవస్థ గర్వంగా గౌరవాన్ని స్వీకరించేలా పని చేస్తోందన్నారు.విజయవాడ వరదల నుంచి ప్రాణ నష్టంలేకుండా బయటపడడం పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం అనిర్వచనీయమన్నారు.లక్షల మంది దుర్గ భక్తులు వస్తున్నా అవాంతరం లేకుండా సీఎం మెచ్చుకునేలా పోలీసులు పని చేశారన్నారు.టెక్నాలజీని వినియోగించుకోవడంలో సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యలు అద్భుతం,అమోఘమన్నారు.డ్రోన్ సీసీ కెమెరాలు వంద మంది పోలీసు లతో సమానంఅన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. ప్రైవేట్ కార్యక్రమాలన్నింటిలో టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కలిగించే హోర్డింగ్లు, ఫ్లెక్సీ, బ్యానర్లకు ప్రజాప్రతినిధులు ప్రాధాన్యతనివ్వాలన్నారు. నేరరహిత సమాజంకోసం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ తీసుకున్న చర్యలకు అభినందనలు తెలిపారు.35 ఏళ్లుగా సేవలందిస్తున్నా నూతన ఆవిష్కరణలు, టెక్నాలజీకి పెద్దపీట వేస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు చొరవకు అభినందనలు తెలిపారు.పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలందరినీ ఒకే తాటిపై ఒకచోట చేర్చిన విజయవాడ ఎంపీ శివనాథ్ అన్నకి అభినందనలుఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ సిపి రాజశేఖర్ బాబు కృషి ప్రశంసనీయం. బుడమేరు, భవానీ దీక్షల ఏర్పాట్లు సహా ప్రతి పనిలో ముందుండి నడిపిస్తున్న ట్రాఫిక్, క్రైమ్ డిసిపిలందరికీ అభినందనలు తెలిపారు.ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సురక్ష కమిటీలను ప్రారంభించడం సంతోషంగా ఉంది, పోలీసులు పనితీరు, సాధించిన ఫలితాలు ఆశ్చర్యం కలిగించాయి, ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు సాంకేతికత ద్వారా మంచి ఫలితాలు సాధించారు, ఎన్.టి.ఆర్. జిల్లాలో ఉన్న ఎంపి, ఏడుగురు ఎమ్మెల్యేలు ఇంతసేపు ఇక్కడ ఉండటం ఆనందం కలిగించింది, పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు పని తీరు ఆదర్శంగా నిలుస్తుంది, గతంలో పోలీసు అంటే కటువుగా ఉంటారు, అమ్మో పోలీస్ అనే పరిస్థితి ఉండేది, ఇప్పుడు అంతా మారింది ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారు, డిజిపి ముందుచూపు, సూచనలు పాటించి బెజవాడ పోలీసులు ప్రజల మన్ననలు పొందారు. ఒక వైపు డ్రోన్ లు, మరోవైపు సిసి కెమెరాల ద్వారా నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. ఎక్కడా ట్రాఫిక్ ఆగకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి చర్యలు తీసుకుంటున్నారు, విజయవాడ వరదల సమయంలో పోలీసులు పని తీరుతో ప్రజల మన్ననలు పొందారు, ప్రజలు కూడా పోలీసులు తీసుకునే నిర్ణయాలకు స్వాగతం పలుకుతూ సహకారం అందిస్తున్నారు, ఇప్పుడు సాంకేతికత ను ఉపయోగించుకుని పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు, టెక్నాలజీ పేరు చెబితే గుర్తు వచ్చే మొదటి పేరు సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఒక్క డ్రోన్ నేడు వంద మందితో సమానంగా పని చేస్తుంది. తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకూడదు అన్న చంద్రబాబు మాటలను ఆచరించేలా పోలీసులు పని చేస్తున్నారు, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు రవాణా పూర్తిగా నిరోధిస్తాం, ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను బాగా ప్రచారం చేయాలి, ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే ఆ నెంబర్ లకు కాల్ చేసేలా ఉండాలి, కూటమి ప్రభుత్వం లో మంచి పోలీసింగ్ ద్వారా ప్రజలు ఒక ధైర్యం తో ఉన్నారు అని తెలియజేశారు. రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్. ద్వారకా తిరుమలరావు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ.. సిసి కెమెరాల ద్వారా నేరాలను నియంత్రణ జరుగుతుంది, మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రం మొత్తం మీద లక్ష కెమెరాలు పెట్టబోతున్నాం, సురక్ష కమిటీల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నాం,డ్రోన్ కెమెరా ల కొనుగోలుకు ప్రజాప్రతినిధులు సహకారం అందించారు, కాలానుగుణంగా పోలీసింగ్ లో కూడా మార్పులు రావాలి, విజిబుల్ పోలీసింగ్ ఇన్ విజిబుల్ పోలీసింగ్ అని సి.ఎం గారు ఎప్పుడూ చెబుతుంటారు, సాంకేతికత ను వాడుకోవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి అన్నారు.

# న్యాయ విచారణ

>> భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. అలాగే పలువురు భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. ఘటన జరిగిన తీరుపై ఆరా తీసిన చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశిస్తామని వెల్లడించారు. ఈ క్రమంలోనే తాజాగా జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# దావోస్‌లో పెట్టుబడిదారుల సదస్సుకు కాలినడకన లోకేష్

**విజయువాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ఏపీ ప్రభుత్వ పెట్టుబడుల కోసం యత్నాలను ముమ్మరం చేసింది. దావోస్ లోని కాంగ్రెస్ సెంటర్‌లో ఓ సమావేశానికి నారా లోకేశ్ కాలినడకన వెళ్లడం ఓవీడియాలో కనిపించింది. తాము బస చేస్తున్న హోటల్ నుంచి వాహనంలో బయల్దేరిన లోకేశ్.,మార్గమధ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ జామ్ లో వాహనం నిలిచిపోవడంతో, తన బృందంతో కలిసి ఆయన రోడ్డు మార్గంలో కాలినడకన కాంగ్రెస్(సదస్సు) సెంటర్ చేరుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
నవమి సా.5.38
విశాఖ తె.5.07
వర్జ్యం : ఉ.8.45-10.31
దు.ఉ.10.34-11.19
2) మ.3.05-3.50
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం** : అధిక శ్రమను పంచుకోవడానికి నమ్మకస్తులైన వారికి కొన్ని బాధ్యతలు అప్పగిస్తారు.

**వృషభం**:లిఖిత పూర్వక ఒప్పందములకు వక్ర భాష్యములను తెచ్చే తుంటరి వర్గం పట్ల అప్రమత్తంగా ఉండండి.

**మిథునం**:బరువు బాధ్యతలకు దూరంగా కొంతకాలం ఒంటరిగా కాలం గడపాలనుకుంటారు.

**కర్కాటకం** : సుదూర ప్రాంత ప్రయాణాలలో ముఖ్యమైన వ్యవహారాలలో స్వల్పమైన ఆటంకాలు ఏర్పడతాయి.

**సింహం**: కుటుంబ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడానికిగాను కావలసిన సలహాలను పెద్దల నుండి తీసుకొంటారు.

**కన్య** : మారుతున్న కాలానికి అనుగుణంగా మీరూ మార్పును కోరుకుంటారు. వాహన యోగం.

**తుల** : నిష్కారణమైన తగాదాలు అపనిందలు తప్పకపోవచ్చు. జీవిత భాగస్వామితో వివాదాలు ఏర్పడతాయి.

**వృశ్చికం**: మిత్ర బృందంలోనికి కొత్తవారికి చోటు కల్పిస్తారు. మీ నడవడి సూటిగా ఉంటుంది.

**ధనుస్సు**: రొటీన్ సంతకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. అనుకోని ప్రయణాలు లాభిస్తాయి.

**మకరం**: న్యాయ నిపుణుల సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. నూతన ప్రణాళికలను రూపొందించుకుంటారు.

**కుంభం**: మీపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు.

**మీనం** : ఆర్థిక విలువైన పత్రాల భద్రతా విషయంలో జాగ్రత్తలు అవసరం. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కల్తీ నెయ్యి ఘటనలో ఏం తేల్చారు?

>> సర్కార్ కూడా కొన్ని ఆధారాలతో లడ్డూలకు కల్తీనెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై నిజానిజాలు తేల్చేందుకు సుప్రీంకోర్టు సిబిఐ సిట్‌ను నియమించి మూడువారాలు పాటు తిరుపతి,తిరుమలలలో, తమిళనాడు దిండిగల్, వైష్ణవిడైరీలో తనిఖీలు చేపట్టింది. కల్తీనెయ్యి ఎలా జరిగింది, ఎప్పుడు, ఏ సంస్థ టెండర్‌దారుడు సరఫరా చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, ఇతరత్రా పదార్థాల నూనె కలిపారనే వివరాలు సేకరించింది. ఈ కల్తీనెయ్యి పరీక్షలను గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ(పరిశోధనశాల)నుండి సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని,అయితే కొన్ని రకాల ఆహారపదార్థాల నూనెలు కలిపారనేది టిటిడి అధికారులు వెల్లడించారు. ఇప్పుడు ఆ పరీక్షా ఫలితాల నివేదికలతో బాటు కల్తీనెయ్యితో తయారుచేసిన లడ్డూలను కూడా గుజరాత్‌లోని ల్యాబ్‌లోనే పరీక్షించి రిపోర్టులు తెప్పించుకున్నారనేది విశ్వసనీయ సమాచారం. ఈ నివేదికలు ఆధారంగానే కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూసిందనేది టిటిడి వర్గాల్లో ఆసక్తికర అంశం. ఆరుమంది సభ్యులు కల్తీనెయ్యి బాగోతంపై అన్ని కోణాల్లో విచారణ చేసి కీలక ఆధారాలు సేకరించారని తెలుస్తోంది..తిరుమల లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర, ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తారు. లడ్డూధర 50రూపాయలు పెంచినా నాణ్యత లేదనేది గత ఐదేళ్ళలో భక్తుల అపరిమిత ఆరోపణలు. 175గ్రాముల బరువున్న లడ్డూలు గతంలోనే రోజుకు 3.50లక్షల వరకు తయారుచేశారు. 2021వ సంవత్సరం మార్చివరకు టిటిడికి లడ్డూల కోసం కర్నాటక మిల్క్‌ఫెరేడషన్‌కు చెందిన కెఎంఎఫ్ నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా చేసింది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది.

**'సిట్' విచారణ నివేదికలు సుప్రీంకు సమర్పించారా?:**

తిరుమల లడ్డూలను నాణ్యతగా, రుచిగా తయారుచేయడంలో పోటువిభాగం కీలకం. అందిన ముడిసరుకులతో నాణ్యతగా, రుచిగా తయారుచేసేది వైష్ణవబ్రాహ్మణులే. పోటుపై తొలిరోజునుండే సిట్ బృందం దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూందీ కీలకం, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేసుకున్నారు? కాంట్రాక్టర్లు ఏ ప్రాంతం వాసులు, ఎక్కడ నుండి పంపారు అనే వివరాలు సేకరించారు. టిటిడి మార్కెటింగ్ కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణను, పోటులో కీలకంగా ఉన్న సూపరింటెండెంట్, ఎఇలను విచారణ చేశారు. తిరుమలలో నెయ్యిట్యాంకర్లను కూడా పరిశీలించారు. నెయ్యిట్యాంకర్లనుండి నమూనాలు సేకరించారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. మరీ ఈ నివేదికల్లో ఆంతర్యంమాత్రం వెలుగుచూడటం లేదు.



బుధవారం ప్రయాగ్‌రాజ్‌లోని సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మంత్రులు

# త్రివేణి సంగమంలో యోగి కేబినెట్ పవిత్ర స్నానం

**ప్రయాగరాజ్, జనవరి 22:** ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రయాగరాజ్‌లో బుధవారం ప్రత్యేక కేబినెట్‌సమావేశం నిర్వహించారు. అనేక ముఖ్యప్రతిపాదనలను చర్చించి ఆమోదించారు. గంగానదిపై ఆరులైన్ల వంతెన నిర్మించాలనినిర్ణయించారు. ప్రయాగరాజ్ మరియు పరిసర ప్రాంతాల స్థిరమైన అభివృద్ధిపై దృష్టిసారించారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టారు. ప్రయాగరాజ్‌ని మీర్జాపూర్, భదోహి, కాశీ,చందౌలికి కలుపుతూ ఘాజీపూర్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేకి అనుసంధానంచేస్తూ గంగా ఎక్స్‌ప్రెస్‌వే పొడిగింపును చేపడుతున్నట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ కేబినెట్‌భేటీ అనంతరం తెలిపారు. ఆ తర్వాత యూపి సీఎం యోగి, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్‌మౌర్య, బ్రజేష్ పాఠక్, మంత్రులు కూడా పవిత్ర త్రివేణి సంగమంలో పవిత్రస్నానాలుచేసారు.

23-01Pg3exHMNWJQETCRK.qxd:23-01Pg3exHMNWJQETCRK.qxd 1/1/02 7:43 AM Page 1



# తిరుమల సమాచారం

## ఫిబ్రవరి 4న ఒకేరోజు ఏడువాహన సేవలు

### - రథసప్తమికి తిరుమల ముస్తాబు



**తిరుమల,జనవరి 22ప్రభాత వార్త ప్రతినిధి:** మాఘ మాసం సప్తమి తిథి ఘడియల్లో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఒకేరోజు ఏడు కొండల దేవుడు ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించ నున్నారు. సూర్యజయంతినే రథ సప్తమి అని కూడా పిలుస్తారు. తిరుమలలో ఈ వేడుకలను మినీబ్రహ్మోత్స వమ్‌గా నిర్వహిస్తారు. ఆ రోజు ఉద యం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్స వమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు జోరుగా సాగుతున్నాయి. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. సూర్యజయంతి (రథసప్తమిన)రోజున ఫిబ్రవరి 4వతేదీ తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్స వం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్స వం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్స వం, సహస్రదీపాలంకార సేవలు రద్దుచేశారు.

## మహాకుంభమేళా చిత్రకూట్‌లో శ్రీనివాసకల్యాణం

### - గోవిందనామస్మరణలతో భక్తుల తన్మయత్వం



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** మహాకుంభమేళా సందర్భంగా త్రేతాయుగంలో శ్రీరాముడు సీతాదేవి,లక్ష్మణుడితో కలసి 12సంవత్స రాలు అరణ్యవాసం చేసిన పవిత్రమైన స్థలం మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో బుధవారం ఉత్తరాది అహోబిల మఠంలో కన్నులపండువగా శ్రీనివాసకల్యాణాన్ని జరిపించారు. ముందుగా తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్స వర్లను కల్యాణవేదిక వద్దకు వేంచేపుచేశారు. అక్కడ ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు వేదపండితులు వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ,మంగళసూత్రధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామిఅమ్మవార్లకు నక్షత్రహారతి ,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో 1008 రాజ్‌గురు పీఠాధీశ్వర్ స్వామిబద్రిప్రసన్నాచార్యజీ మహారాజ్, టిటిడి ఎస్టేట్ అధికారి గుణభూషన్‌రెడ్డి, బొక్కసం సూపరింటెండెంట్ గురురాజస్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో దుకాణాలపై రెవెన్యూవిజిలెన్స్‌కన్నెర్ర



**తిరుమల,జనవరి 22ప్రభాత వార్తప్రతి నిధి:** భక్తుల సేవపేరుతో రకరకాల దుకాణాలు ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్న వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలోగాక అదనంగా స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై టిటిడి రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు కన్నెర్రజేశారు. ఆక్రమణలపై తొల గించడం షరామామూలే అయినా మళ్ళీ వ్యాపారులు తమ దుకాణాల స్థలాన్ని గాక ఇంకా అధికంగా ఖాళీస్థలం ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనిపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందిన ఫిర్యాదుతో ఇప్పటికే పలుదఫాలుగా దాడులు చేసినా తాజాగా బుధవారం ఉదయం తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్, మినీవే ప్రాంతాల్లో ఈ ఆక్రమణలను తొలగించారు. దుకాణాదారులు తమకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా విధించారు.



బాలికల హాస్టల్ ప్రారంభించి విద్యార్థులకు సూచనలిస్తున్న కలెక్టర్

## తిరుపతి సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి రూ.6కోట్లు

### శ్రీకాళహస్తిలోని బాలికల హాస్టళ్లను మోడల్‌గా తీర్చి దిద్దుతాం: కలెక్టర్

**తొట్టంబేడు,జనవరి 22 ప్రభాతవార్త** బాలికలు ఆహ్లాద వాతావరణంలో చదువుకునేలా సాంఘీక సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తిలోని బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు,కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతిజిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ హాస్టళ్ళలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం రూ.6కోట్లు మంజూరు చేసిందన్నారు. శ్రీకాళహస్తిలోని ఈ హాస్టల్‌ను రాష్ట్రంలోనే నెంబర్‌గా మోడల్‌గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ౦రెండు నెలల్లో సదుపాయాలుకల్పిస్తామన్న శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పట్టుబట్టి నెలలోనే బాగు చేయించాలని కలెక్టర్ ప్రసంసించారు. సమాజంలో బాలికల విద్య ఎంతో అవసరం అన్నారు. జిల్లా సాంఘీక సంక్షేమ శాఖాధికారి చెన్నయ్యతో కలసి వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎంఎల్‌ఏ సొంతంగా పనులు ప్రారంభించి అక్కడున్న విద్యార్థులకు 48రోజులలో వసతి గృహంలో ఉన్నటువంటి టాయిలెట్స్ రూమ్స్,కిచెన్ బాగు చేయించటం బాలికల విద్యపట్ల శాసనసభ్యుడుకి గల గుర్తింపుకు నిదర్శనం అని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్,ఎంఎల్‌ఏ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్‌మాట్లాడుతూ ప్రభుత్వం రూ.6కోట్లు నిధులుమంజూరు చేసి ఉందన్నారు. శ్రీకాళహస్తిలోని హాస్టల్‌ను ఆదర్శంగా తీసుకొని ఇతర ప్రాంతాల్లో హాస్టళ్ళను తీర్చిదిద్దుతామని వివరించారు.శ్రీకాళహస్తిలో ఏడు హాస్టల్స్ ఉన్నాయని వాటిలో నాలుగు ఎంఎల్‌ఏ సొంత నిధులతో బాగు చేసారన్నారు. మిగిలిన వాటిని త్వరలోనే ప్రభుత్వ నిధులు మంజూరు చేసి బాగు చేస్తామని కలెక్టర్ వెంకటేశ్వరన్ ప్రకటించారు.శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను నెల ముందు పట్టణంలోని హాస్టళ్ళను తనిఖీ చేసామన్నారు. అయితే అక్కడ విద్యార్థులు దయనీయ స్థితిలో చదువుకకుంటున్నారని కనీసం సరైన వసతులు కాదు కదా బాత్‌రూంలకు సరైన తలుపులు కూడా లేదన్నారు.

ఈ పరిస్థితి తన నియోజకవర్గంలో ఉండటం తనకు అవమానం అనిపించిందన్నారు.రాబోవు రోజుల్లో జిల్లా కలెక్టర్ సహాయంతో కంప్యూటర్లు,బెడ్లు, ఆర్వో ప్లాంటు,వాషింగ్ ఏరియా, కిచెన్,లు ఏర్పాటుకు భరోసా ఇచ్చారన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్, శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ టి.బాపిరెడ్డి,ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## గోవిందరాజస్వామి ఆలయంలో కియోస్క్

**తిరుపతి, జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్య భక్తులు సులభంగా రూపాయి నుండి లక్షరూపాయల వరకు విరాళాన్ని అందిం చేందుకు వీలుగా టిటిడి తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయంలో కియోస్క్‌యంత్రాన్ని ఏర్పాటుచేసింది. ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఈ కియోస్క్‌యంత్రం ఆలయంలో బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ మునికృష్ణారెడ్డి, ఎస్‌బిఐ డిజిఎం లేఖామీనన్, ఆర్‌ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా ఇప్పటికే టిటిడిలో ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఐదు కియోస్క్‌యంత్రాలు తిరుమల,తిరుపతి,దేవునికడపలోని ఆలయాల్లో వినియోగంలో ఉన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో వేద విద్యార్థుల మృతిపై మాజీ సిఎం జగన్ దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలోని సింధనూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు వేద విద్యార్థులు మరణించడంపై మాజీ ఎఈసెం వైయస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నుంచి కర్ణాటకలోని హంపీ ఆరాధన కార్యక్రమాలకు వెళ్తుండగా వాహనం బోల్తా పడిన ఘటనలో ముగ్గురు వేదపాఠశాల విద్యార్థులు , డ్రైవర్ చనిపోయిన ఘటన అత్యంత బాధాకరం. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అన్నారు.

## జైళ్ల శాఖలో డ్రైవర్ పోస్టులకు మార్చి 2న రాతపరీక్ష

**విజయవాడ.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:భ** జైళ్ల శాఖ డ్రైవర్ పోస్ట్ లకు మార్చి 2న రాత పరీక్ష నిర్వహిస్తున్నామని జైళ్ల శాఖ డైరక్టర్ జనరల్ కుమార్ విశ్వజిత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జైళ్ల శాఖలో 5 డ్రైవర్ పోస్ట్ లకు గాను గతంలో నిర్వహించిన డ్రైవింగ్ టెస్ట్ లో పాల్గొని అర్హత సాధించిన 311 మందికి ఈ ఏడాది మార్చి 2న వ్రాత పరీక్షను నెల్లూరు జిల్లా మూలపేట లోని ఏపీ స్టేట్ ట్రైనింగ్ అకాడమి ఫర్ రిఫార్మేషన్ సర్వీసెస పాత సెంట్రల్ జైల్ ఆవరణలో నిర్వహించనున్నామని తెలిపారు. ఎల్‌ఎంవీ అభ్యర్థులు ఉదయం 8గంటలకు, హెచ్‌ఎంవీ అభ్యర్థులు మధ్యాహ్నం 12గంటలకు పరీక్షా కేంద్రానికి హాజరుకావాల్సి ఉంటుం దన్నారు. నిర్దేశించిన సమయానికి హాజరుకాలేని అభ్యర్థులను పరీక్షా ప్రాంగణంలోకి అనుమ తించబడరు అని చెప్పారు. మరింత సమాచారం కోసం సంబంధిత వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించారు.

## ఐపిఎస్ అధికారి ఎన్.సంజయ్ బెయిల్‌పై తీర్పు వాయిదా

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఐడీ పూర్వ చీఫ్, ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ కేసులో ముందస్తు బెయిల్‌పై తీర్పును ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీగా, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన కాలంలో సంజయ్ తన హోదాను అడ్డుపెట్టుకొని నిధులు దుర్వినియోగం చేశారంటూ ఏసీబీ అధికారులు కేసునమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం సంజయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్న క్రిత్యాప్ సంస్థ డైరెక్టర్లు శరణు వినయకుమార్, పాలవలస వెంకట తులసీరాం, సౌత్రికా సంస్థ డైరెక్టర్లు శరణు సూర్యలలిత వీరమాచనేని శ్రీహరిత దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును వాయిదా వేస రూ.1.75 కోట్ల మేర ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపించారు. అగ్ని ఎన్వోసీ వెబ్‌సైట్, యాప్ అభివృద్ధి నిర్వహణ , 15 ట్యాబ్‌ల సరఫరా ఒప్పందం పేరుతో సౌత్రికా టెక్నాలజీస్ అండ్‌ఇన్‌ఫ్రా సంస్థకు సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన సదస్సుల నిర్వహణ ఒప్పందం పేరుతో క్రిత్యాప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రజాధనం దోచిపెట్టారన్నారు. పనులు పూర్తికాకముందే ఒప్పందం చేసుకున్న వారం రోజుల్లోనే సౌత్రికా టెక్నాలజీస్ సంస్థకు సొమ్ములు చెల్లించారని తెలిపారు. ఆ సంస్థలతో కుమ్మక్కై నిధులు దారిమళ్లించారని కోర్టుకు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టంపై అవగాహన సదస్సులక క్రిత్యాప్ సంస్థతో 2024 జనవరి 30న ఒప్పందం జరిగిందని, అదేరోజు చెల్లింపులు చేశారని ఏజీ వెల్లడించారు. వాస్తవానికి ఒప్పంద తేదీకి ముందే సీఐడీ అధికారులు సమక్షంలో సదస్సులు నిర్వహించారు. క్రిత్యాప్ సంస్థ సదస్సులు నిర్వహించకుండానే తప్పుడు బిల్లులు సమర్పించింది. కాంట్రాక్టు ఒప్పదం సంస్థలతో సంజయ్ కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారన్నారు.ఆ సొమ్ము తిరిగి సంజయ్‌కి చేరిందా లేదా అనేది దర్యాప్తులో తేలాలి. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారనే వాస్తవాలనూ వెలుగులోకి తేవడానికి సంజయ్‌ని కస్టోడియల్ విచారణ చేయాల్సి ఉంది. సంజయ్‌కి ముందస్తు బెయిలిస్తే దర్యాప్తునకు విఘాతం కలుగుతుంది. బెయిలు పిటిషన్‌ను కొట్టేయాలి అని ఏజీ పేర్కొన్నారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపించారు. పిటిషనర్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ లేదని కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటా రన్నారు. బెయిలు మంజూరుచేయాలని కోరారు. రెండు వైపులా వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## విఐపిలకు సమయంకేటాయింపు: సామాన్య భక్తులకు సుదర్శనం

### సిసి కెమెరాలు:డ్రోన్లతో పర్యవేక్షణ - శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



**శ్రీకాళహస్తి,జనవరి 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే శివయ్య పండగను నభూతో అన్నట్లు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని స్థానికశాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు. బుధవారం పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు చేపట్టిన వ న ు ల న ు , చే వ ట్టా ల్సి న పనులకు సంబందించి సుమారు మూడు గంటల పాటు సమీక్షించారు. తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోవు మహ శివరాత్రి బ్రహ్మో త్స వాలలో విఐపిలకు ప్రత్యేకంగా ఉదయం సాయంత్రం సమయం కేటాయిస్తామన్నారు. సామాన్య భక్తులకు సుదర్శనమే లక్ష్యంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. సిసి కెమెరాల ఏర్పాట్లు డ్రోన్లతో పర్య వేక్షించనున్నట్లు వివరించారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో సామాన్య భక్తులకు సుదర్శనం సత్వర దర్శనానికి అదికారులకు ఆదేశించినట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు.క్యూలైన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.వచ్చిన భక్తుడు అర్ధగంటలో దర్శనం చేసుకొని బయటకు వచ్చేటట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాది తాము సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శివరాత్రి పర్వదినాన 'స్వామి ముందు కూర్చొని ముందు తమ దర్శనం చేసుకునే' వాతావరణం ఉండదన్నారు. శివరాత్రి రోజుల భక్తులువాయులింగేశ్వరుని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తాం తప్పా 'కుటుంబపెత్తనం' ఉండదని సుధీర్‌రెడ్డి వివరిం చారు.శివరాత్రి 13రోజులు 24 గంటలు నీళ్ళు,భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తా మన్నారు. ఈ ఏడాది శివరాత్రికి ప్రముఖ సినీనటులను ఆహ్వానిస్తు న్నట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రీకాళ హస్తీశ్వరుని బ్రహ్మో త్స వాలకు సంబంధించి ఉత్తేజంగా చూస్తుంటారన్నారు. అందుకే ఈ అందుకే ఈ సారి ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. మరో సమావేశం ఫిబ్రవరి 1న జిల్లా ఇన్‌చార్జి మంత్రి, దేవాదాయశాఖ మంత్రులతో సమీక్ష ఉంటుందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు సంబంధించి 13రోజుల్లో కనీసం పది లక్షల మంది భక్తులు దర్శించుకుంటారనే అంచనాలతో ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. ఎక్కడా భక్తులు నిరీక్షించకుండా టిక్కెట్లు కోసం ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్ టిక్కెట్లు జారికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ వివరించారు.

## అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం

### - పురపాలక మంత్రి పి.నారాయణ



**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం శుభవార్తచెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవుతాయని ఆయన స్పష్టం చేశారు. గతేడాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.. అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తా మంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే. ఇక కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది.

## సంక్రాంతి ప్రత్యేక బస్సులతో రూ.21.11 కోట్ల భారీ రాబడి-

### రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతికి వివిధ ప్రాంతాల నుంచి తమ స్వగ్రామాలు,పట్టణాలు,నగరాలకు వచ్చి. తిరిగి వెళ్లిన వారికోసం ఎపీఎస్‌ఆర్టీసీ నడిపిన 9097 ప్రత్యే బస్సు లను నడిపింది. తద్వారా రూ.21.11 కోట్ల రాబడి వచ్చింది. ఆ మేరకు ప్రణాళికాబద్ధంగా ఆర్టీసీ బస్సు లను నడిపించి ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూసుకున్నామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి తెలిపారు.అంచనాలకు అనుగుణంగా ఆర్టీసీ ఆదాయం లభించిందన్నారు.తొలుత 7200 బస్సు లు నడిపేలా ఏర్పాట్లు చేయగా, ప్రయాణికుల రద్దీ పెరగడంతో 9097 బస్సు లు నడిపినట్లు వివరించారు.. సాధారణ రోజుల్లో ఆర్టీసీ రోజువారీ ఆదాయం సగటున రూ.16-17 కోట్లు కాగా ప్రత్యేక బస్సు ల కారణంగా ఈ నెల 20న ఆర్టీసీ చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూ.23.71 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈనెల 13 నుంచి 20 వరకు ప్రత్యే బస్సు లు నడపగా ఇందులో మూడు రోజులు రూ.20 కోట్లకు పైగా రాబడి సమకూరింది. అదనపు ఛార్జీలు లేకుండా బస్సు లు నడపడంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు ల వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. సంక్రాంతి రద్దీ సమయంలో ఆర్టీసీ బస్సు లు సరిపోకపోతే స్థానికంగా సమీప పట్టణాలకు ప్రయాణికులను తరలించేందుకు ప్రైవేటు బస్సు లు ,స్కూల్ బస్సు లు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. దీంతో ఈ నెల 11 న గుంటూరులో నాలుగు ప్రైవేటు బస్సు లను వినియోగించారు. 12న విజయవాడలో నాలుగు స్కూల్ బస్సు ల్లో ప్రయాణికులను తరలించారు.

## ఆచార్య బేతవోలు రాంబ్రహ్మాంకు డాక్టర్ ఉమర్ ఆలీషా పురస్కారం

### అవార్డుతో పాటు,రూ.50,116 నగదు బహూకరణ



**విజయవాడ, జన వరి22, ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగునాట అత్యంత ప్రతి ష్టాత్మక సాహిత్య అవార్డు" డాక్టర్ ఉమర్ ఆలీషా పురస్కారం ఈ ఏడాది ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మాంకు లభించింది.554 ఏళ్ళ కితం పిఠాపురంలో నెలకొల్పబడిన శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠానికి డాక్టర్ ఉమర్ ఆలీషా 1928 నుంచి1945 వరకు షష్ఠ పీఠాదిపతిగా, ప్రముఖ కవిగా తెలుగు సాహిత్యంలో అవధాన ప్రక్రియతో సహా అనేక సంగతుల్లో నిష్ణాతులుగా నిలిచి ప్రసిద్ధిపొందారు. ఎంపీగాను సేవలు అందించారు.ఆయన పేరిట గత 35 ఏళ్ళగా సాహితీ సమితి ఏర్పడి కవులను కళాకారులకు పురస్కారాలు అందిస్తున్నారు.ఈ ఏడాది ఈ అవార్డు ఆచార్య బేతవోలుకు లభించింది.విశిష్ట జ్ఞాపిక రూ. 50,116 నగదు పురస్కారంగా అందిస్తారు. ఉమర్ ఆలీషా పురష్కారాలతో లబ్ధప్రతిష్టులకు నిర్దేశిత వార్షికాల్లో శ్రీహుస్సేన్ షా కవి పురస్కారాలు సమితి ఆధ్వర్యంలోనే అంద జేస్తారు. ఈ నెల 23న పశ్చిమ గోదావరి భీమవరంలో డాక్టర్ ఉమర్ ఆలీషా 80వ వర్ధంతి, సాహితీ సమితి 32 వార్షికోత్స వ సభలో ఆచార్య బేతవోలు రామబ్రహ్మాంకు అవార్డును కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఉపసభాపతి కనుమూరు రఘురా మకృష్ణం రాజులు అందజేస్తారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్ : 96409 33383, E-Mail: cs8333@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, అసిల్‌మెట్ట, విశాఖపట్నం(105610) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శ్యామ్ ఇండస్ట్రీస్ (ఖాతా నెం.105610IL00000022, 105610IL00000068, 10564011000543, 10567011000346, 10567011000445), ప్లాట్ నెం.77 & 78, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, కె కె ఇంజినీరింగ్ వర్క్స్, గొల్లపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా – 535558. పార్ట్‌నర్స్ : 1. శ్రీ కె. శ్యామ్ గణేష్, 2. శ్రీమతి కె. హేమ శాంతి లక్ష్మి, డోర్ నెం. 63-6-60ఎ/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం, వార్డు నెం.48, విశాఖపట్నం – 530011. హామీదారు : శ్రీ కంద్రేగుల కోటేశ్వరరావు, డోర్ నెం.5-13, గవర్ల, అనకాపల్లి, మునగపాక, తోటాద పోస్ట్, విశాఖపట్నం. డిమాండ్ నోటీసు తేది.09-05-2024, బకాయి మొత్తం: తేది.09-05-2024 నాటికి రూ.78,75,979/- మరియు తేది.01.05.2024 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనత తేది : 10-07-2024

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 25-02-2025, సాయంత్రం 5 గం||ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 26-02-2025 ఉ|| 10.00 గం||ల నుండి సా|| 5.00 గం||ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| మెస్సర్స్ కె.కె. ఇంజినీరింగ్ వర్క్స్ – ప్రొప్రయిటర్ శ్రీ కంద్రేగుల కోటేశ్వరరావు వారి పేరున గల ఆస్తి : విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, సర్వే నెం.21 పార్ట్ లోని 3167.46 చ||గ||ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.77 & 78 లోని బొబ్బిలి ఎపిఐఐసి గ్రోత్ సెంటర్ వద్ద గల ఫ్యాక్టరీ భూమి & భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.99 & 100, పడమర : 24 మీ||ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.76, ఉత్తరం : ప్లాట్ నెం.79. సేల్ డీడ్ నెం.4879/2017, తేది.09.10.2017, రిజిస్ట్రేషన్ తేది.28.10.2017. | రూ. 130.33 లక్షలు | రూ. 13.03 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.26.02.2025న ఉదయం 10.00 గం||ల నుండి సా|| 5.00 గం||ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://ebkray.in & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 09-01-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

వార్త


నేరం చేసిన వాడిని శిక్షించడమే ప్రధానం కాదు. ఆ నేరం చేయడానికి ఏ పరిస్థితులు అతడ్ని పురికొల్పాయో వాటిని తొలగించడం ప్రధానం.

-ఎమ్.ఎన్.రాయ్

# భూగర్భజల సంక్షోభం?

నీటిని నీలిబంగారం అంటారు. వాస్తవంగా చెప్పాలంటే అసలు బంగారం కన్నా నీలి బంగారమే అత్యంత విలువైంది. గొంతు తడారి పోతున్న వ్యక్తికి కావల్సింది గుక్కెడు నీళ్లే తప్ప బండెడు బంగారం కాదు. దురదృష్టం ఏమిటంటే వేసవిలో నీరు గగనమైపోతున్నది. వర్షాకాలంలో అంచానకు మించి వర్షాలు కురుస్తున్నా వేసవి వచ్చేసరికి నీటికష్టాలు ఇబ్బడిముబ్బడిగా ఏర్పడుతున్నాయి. ఈసారి కూడా ఎండాకాలంలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చే పరిస్థితులు గోచరిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ మట్టాలు యేడాదియేడాదికి దిగజారిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా భూగర్భజలాల వాడకం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ఇందులో ఎనభై శాతానికిపైగా వ్యవసాయానికి,పదిహేను శాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించుకుంటున్నారు. వినియోగం నానాటికీ తీవ్రస్థాయిలో పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు భూగర్భ జలాల భర్తీకి ప్రయత్నాలు జరగకపోవడంతో మట్టాలు నానాటికీ తగ్గిపోతున్నాయి. మరొకపక్క గోదావరి, కృష్ణా, గంగా, యమున, కావేరి లాంటి జీవ నదుల నుండి కోట్లాది ఎకరాలకు సరిపడే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా దాదాపు మూడువందల ఘనపుకిలో మీటర్లకుపైగా భూగర్భజలాలు భారత్‌లో వినియోగించుకుంటున్నారు. దేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా, వీటిలో మూడో వంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు తోడేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మిగతా బ్లాకులు పరిధిలోకి చేరుకొని దేశంలో భూగర్భజలాలు మరింత అడుగంటిపోతాయి. భారత్‌లో బోరుబావుల సంఖ్య గత అరవైయేళ్లలో దాదాపు నూటయాభై రెట్లుపైగా పెరిగింది. ఇంకా పెరుగుతూనే ఉన్నది. వీటివల్ల కోట్లాది మంది సన్నకారు, చిన్నకారు రైతులు లాభపడిన మాట వాస్తవమే అయినా నీటి సంరక్షణ పద్ధతులు పాటించకుండా పొదుపు విస్మరించడంతో నానాటికీ బోరుబావుల మీద అధికంగా ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తుందని భూగర్భ శాస్త్ర నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. భూగర్భ జలాలను వృధాచేయడం కూడా పెరిగిపోతున్నది. పంజాబ్‌లో డెబ్బైఐదు శాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటకలో, తమిళనాడుల్లో నలభైశాతంపైగా భూగర్భజలాలు వాడుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు దశాబ్దాల్లో దేశ వనరుల్లో అరవైశాతంపైగా హరించుకుపోతాయని ప్రపంచబ్యాంకు గతంలో ఒక నివేదికలో హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో యేటా అరవైలక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలను తోడేస్తుండడంతో సముద్ర మట్టాల్లో దాదాపు ఐదుశాతం పెరుగుదల నమోదు అవుతుందని గతంలో జరిపిన అధ్యయనంలో వెల్లడయింది. మరొకపక్క దేశంలో అధికశాతం జిల్లాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవే కావని, కేంద్రప్రభుత్వం అంగీకరించడం కలవరపరిచే పరిణామమే. గతంలో ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం 254 జిల్లాల్లోని భూగర్భ జలాల్లో ఇనుము 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షారత, 34 జిల్లాల్లో భూగర్భజలాలలో పాషాణస్థాయి అధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా పాషాణం లాంటి లోహాలను భూగర్భజలాల నుంచి తొలగించడం కష్టతరంగా మారుతుందని అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ఉచిత విద్యుత్ సరఫరాకూడా బోరుబావుల సంఖ్య పెరగడానికి కారణం అవుతున్నది. చట్టాలు, నిబంధనలు ఎన్ని ఉన్నా అంతగా అమలు కాకపోకవడం కూడా మరొక కారణంగా చెప్పొచ్చు. ఇక కొన్ని పరిశ్రమలు ప్రధానంగా శీతలపానీయాలు, మద్యం తయారీ కంపెనీలు భారీ స్థాయిలో భూగర్భజలాలను వినియోగించుకుంటున్నాయి. ఇంకొక పక్క దేశవ్యాప్తంగా మునిసిపాలిటీల్లో కూడా వాడకం పెరిగిపోతున్నది. పాలకులకు చిత్తశుద్ధి, ప్రజల్లో అవగాహన లోపించిన కారణంగానే భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తుందనే ఆందోళనలను తోసిపుచ్చలేం. భూగర్భ జలాల మట్టాల పెంపునకు దేశవ్యాప్తంగా చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. తెలంగాణ ప్రభుత్వం గతంలో మిషన్ కాకతీయ కార్యక్రమం తర్వాత చెరువులు, కుంటల్లో పూడికలు తీయించి మరమ్మత్తులు చేయించడంతో చాలా ప్రాంతాలలో భూగర్భజలాలు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు. కానీ అవి వాడుతున్న భూగర్భ జలాల మట్టాల ను భర్తీ చేయలేకపోతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాలకు మంచినీటి సమస్య తీవ్రరూపం దాలు స్తున్నది. కోట్లాది మంది ప్రజలు పడరానిపాట్లు పడుతు న్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీరు తాగి రోగాల బారిన పడుతున్నారు. కేవలం కలుషిత నీరువల్లనే దాదాపు ఇరవైఎనిమిది రకాల వ్యాధులు సంభవిస్తున్నాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. మరొకపక్క దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. యేడాది యేడాదికి ఆ వ్యాపారం విస్తరించిపోతున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలి.

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమే కాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.



వి.జాన్సన్

# ప్యాకేజీలతో సరా! సొంత గనులివ్వరేం!

**విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మినహా దేశంలో అన్ని ఉక్కు కర్మాగారాలకు 'కాప్టివ్ మైన్స్' (మూల గనులు) ఉన్నాయి. ప్లాంట్ నిరంతరం పని చేయడానికి వీలైనంత ఎక్కువ బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడానికి వీలుగా వెంటనే ఇనుప ఖనిజం గనులను కేటాయించవలసిన అవసరం ఉంది. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంతంగా గనులు కేటాయించడం అవసరం. దీనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండా కేంద్రప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ప్యాకేజీ ప్రకటించడం కేవలం కంటితుడుపు చర్య మాత్రమే. స్టీల్ ప్లాంట్‌కు ఉన్న సమస్యలకు అది ఎంత మాత్రమూ శాశ్వత పరిష్కారం కాదు.**

చిమ్మె.జాన్ బర్నబాస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరు దశాబ్దాల క్రితం అమృతరావు అనే దళితుడు నిరాహార దీక్ష చేయగా 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అంటూ పెద్ద ఉద్యమానికి దారితీసింది. అప్పటి విశాఖ పట్టణం, లోక్‌సభ సభ్యుడు తెన్నేటి విశ్వనాథం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కు కోసం కమిటీల్ప ఏర్పడి నిరాహార దీక్షా శిబిరాలు అన్ని పట్టణాలలో ఏర్పాటు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు తీవ్రమైన నిరసనలు చేపట్టారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రజలు ప్రాణాలర్పించారు. సుదీర్ఘమైన పోరాటంతో దిగివచ్చి ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆంధ్రప్రదేశ్‌కు ఉక్కు ఫ్యాక్టరీని ప్రకటించి విశాఖ పట్టణంలో ఏర్పాటుకు అంగీకరించింది. ఇలా పోరాట ఫలితంగా ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్రప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడంతో తెలుగు ప్రజలు తీవ్ర ఆవేదన చెందారు. దాదాపు ఐదు సంవత్సరాల నుంచి విశాఖపట్టణంలో నిరసనలు, నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, సభలు అన్నీ ఏర్పాటు చేశారు. అందులో పనిచేస్తున్న కార్మికులు, వాటి అనుబంధ సంఘాలు వారికి సంఘీభావం తెలుపుతున్న ప్రజలు ప్రజాసంఘాలు ఆందోళనతో పాల్గొంటున్నారు. దాదాపు వెయ్యిరోజుల నుంచీ నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. తాజాగా ఈ నిరసనలను శాంతింప చేయడానికీ, ప్రజలను మభ్యపెట్టడానికే కేంద్రప్రభుత్వం 11వేల 500 కోట్ల నిధులతో ఒక ప్రత్యేక ప్యాకేజీని ఈ ఉక్కు ఫ్యాక్టరీని ప్రకటించింది. కానీ వాస్తవానికి ఉక్కు ఫ్యాక్టరీకి కావలసింది ప్యాకేజీలు కాదు సొంత గనులు కావాలి. రాష్ట్రానికి సమీపంలో ఉన్న ముడిఖనిజం గనులతోనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పునరుజ్జీవింప చేసే విధంగా యోచించాలి. అదే ఆంధ్ర ప్రజల ఆకాంక్ష. కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీకేవలం కంటి తుడుపు చర్య మాత్రమే. ఈప్యాకేజీని రాష్ట్ర ప్రజలు అంగీకరించడం లేదు. ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకొని ప్రభుత్వమే దానిని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్‌పరం చేయబోమనే ప్రకటన ఇంత వరకూ కేంద్రప్రభుత్వం చేయడం లేదు. తెలుగుదేశం జనసేన, భారతీయ జనతా ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కలిసివచ్చే లోక్‌సభ సభ్యుల మద్దతుతో కేంద్రప్రభుత్వాన్ని ఇప్పుడే ఒప్పించాలి. కేంద్రప్రభుత్వం ఆధారపడి ఉన్నది కాబట్టి ఈ సమయంలో కాకుండా భవిష్యత్తులో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ మాటను అంగీకరించే పరిస్థితిఉండదు. కేంద్రప్రభుత్వం రూ. 11,500 కోట్ల ప్యాకేజీ ఇచ్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా ఆమోదించింది. దీనికి అనుకూల మీడియా కేంద్రం 'విశాఖ ఉక్కుకు ప్రత్యేక ప్యాకేజీ' అంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. కేంద్రం నిర్ణయాన్ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటిస్తూ 'ఇది భారీ పునరుద్ధరణ ప్యాకేజీ స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కుపోర్ట్ ఆథారిటీ స్టీల్‌ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్లతరబడి సమస్యలు వేధిస్తున్నాయి. విశాఖ ఉక్కును ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ తక్షణమే అమలులోకి వస్తుంది. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ప్రారంభమవుతాయి. ఆగస్టు నాటికి మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోనికి వస్తాయి. ముడి ఖనిజం కోసం ఎన్ఎమ్‌డిసితో చర్చి



స్తున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌లో విశాఖ ఉక్కుది కీలకపాత్ర. దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ది కీలకపాత్ర. అంటూ అధికారికంగా కేంద్రమంత్రి ప్రకటించారు. అయితే ఆచరణలో కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని గౌతమ్ అదానీకి అప్పచెప్పడానికి గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర ప్రయత్నం చేసిన నేపథ్యంలో తాజా ప్రకటన కాస్త ఊరట నిచ్చిందనుకున్నా ఉక్కు ఫ్యాక్టరీ భవిష్యత్‌పై ఇంకా ఆందోళన తొలగలేదు. విశాఖఉక్కు ఫ్యాక్టరీని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో విలీనం చేయడానికి కేంద్రప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోంది? ఈ ప్రశ్న ఉదయిస్తోంది. విశాఖఉక్కును బలోపేతం చేయడానికి అవసరమైన గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించకుండా ఒకరకంగా విశాఖ ఉక్కును బలహీనపరుస్తున్నదనే చెప్పాలి. బలోపేత చర్యలు చేపట్టకుండానే ఇప్పుడు ప్యాకేజీ ప్రకటించింది. ఎంతో మంది కార్మికులు విశాఖ ఉక్కు నిలబెట్టుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గతఐదు సంవత్సరాల నుంచి కేంద్రప్రభుత్వ చర్యలను తిప్పికొడుతున్నారు. ప్రజాపోరాటాలకు భయపడే కేంద్రప్రభుత్వం ఈ ప్యాకేజీ ప్రకటించింది. ఒక పథకం ప్రకారం మోడీప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని నష్టాల్లోకి నెడుతున్నదనే సందేహం రాక మానదు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతకు ముందు అధికారంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి కూడా విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు కృతనిశ్చయంతో ప్రయత్నం చేయలేదు. ప్రతి సంవత్సరం 7:3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖఉక్కు కర్మాగారం 2023-24లో రూ.4,848.86కోట్లు, 2022-23లో రూ. 2,858.74 కోట్లు నష్టాన్ని మూటగట్టుకొన్నది. ఉక్కు ఉత్పత్తి కొరకు పెట్టుబడి కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. కర్మాగారం నడవడానికి చేసిన అప్పులు పెరగడం, తగినంత ముడిసరుకులు లేకపోవడం, ఇతర సమస్యలు దీనికి అదనం. ఉత్పత్తిలో విశాఖ స్టీల్ ప్లాంట్ 120 శాతం రేటింగ్ సామర్థ్యంతో ప్రసిద్ధి చెందింది. గతంలో లాభాలు ఆర్జించింది. పాత ఆర్థిక వనరులను ఉపయోగించి ఉత్పత్తి 3.4మిలియన్ టన్నుల నుంచి 7:3మిలియన్ టన్నుల సామర్థ్యానికి పెరిగింది. మూలధన పెట్టుబడి, ముడిసరుకు సరిపడినంత సమకూరకపోవడంతో ప్రస్తుతం 50శాతం సామర్థ్యంతోనే నడుస్తున్నది. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా పునరుద్ధరిస్తే వీలైనంత త్వరగా లాభాల్లోకి వస్తుంది. దీనికోసం వెంటనే మూలపెట్టుబడిని ఏర్పాటు చేసి అవసరమైన బ్యాంక్ రుణాలు తీసుకునేందుకు 'లెటర్ ఆఫ్ కంఫర్ట్' జారీ చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మినహా దేశంలో అన్ని ఉక్కు కర్మాగారాలకు 'కాప్టివ్ మైన్స్' (మూల గనులు) ఉన్నాయి. ప్లాంట్ నిరంతరం పని చేయడానికి వీలైనంత ఎక్కువ బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడానికి వీలుగా వెంటనే ఇనుప ఖనిజం గనులను కేటాయించవలసిన అవసరం ఉంది. విశాఖఉక్కు కర్మాగారానికి సొంతంగా గనులు కేటాయించడం అవసరం. దీనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండా కేంద్రప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామని ఎన్నికలసమయంలో ఇచ్చినహామీని నిలబెట్టుకోవాలి. ప్యాకేజీ ప్రకటించడం కేవలం కంటితుడుపుచర్య మాత్రమే. స్టీల్ ప్లాంట్‌కు ఉన్న సమస్యలకు అది ఎంత మాత్రమూ శాశ్వత పరిష్కారంకాదు. ఇచ్చిన ప్యాకేజీ కేవలం రెండులేదామూడు నెలలకు మాత్రమే సరిపోతుంది. ప్యాకేజీలతో ఒరిగేదేమీ లేదు. స్టీల్‌ప్లాంట్‌కు 17వేల కోట్ల రూపాయలు అప్పులున్నాయని చెప్పుతున్న ప్రభుత్వం ప్యాకేజీ పేరుతో కేవలం 11,500కోట్ల రూపాయలు కేటాయించడం సమస్యకు పరిష్కారంకాదు. విశాఖస్టీల్ ప్లాంట్‌ను కాపాడడానికి కేంద్రప్రభుత్వం 'కాప్టివ్‌మైన్స్' కేటాయించి స్టీల్‌అథారిటీ ఆఫ్‌ఇండియాలో విలీనం చేయడం ఒక్కటే శాశ్వతపరిష్కార మార్గం. ●

# పర్యాటక రంగంపై యుద్ధాల ప్రభావం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెన్ యుద్ధం ఎప్పుడు ఆగుతుందో తెలియదు కాని రోజుకో మలుపు తిరుగుతోంది. ఇరు పక్షాలు మాటల తూటాలు పేలుస్తున్నాయి. ఒకరి కీలక ప్రాంతాలపై మరొకరు దాడి చేశామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి మాట్లాడుతూ 38 వేలకు పైగా శత్రు సైన్యం ను హతం చేశాం అని చెప్పారు. రష్యా ప్రధాన భూభాగం ఖిర్స్క్ లో ఉక్రెయిన్ దళాలు ఉధృతంగా పోరు సల్పుతున్నాయి. మా దాడిలో రష్యా సైన్యం ఉత్తర కొరియా సైన్యం మరణించారు. అదే సమయంలో రష్యా కూడా మేము ఉక్రెన్ సైనికులను తమ బలగాలు హతమార్చాయని రష్యా ప్రకటించింది. ఇలా రెండు దేశాలు పరస్పర ప్రకటనలు చేయడం చూస్తున్నదే. ఇద్దరిలో ఎవరిది పై చేయో అర్థం కావడం లేదు. ప్రోక్రోస్క్ ప్రాంతంలో రెండు దీటుగా పోరాడుతున్నాయి. ఫలితంగా ఉక్రెన్ లోని ఖర్కివ్, సుమి ప్రాంతాలలో రష్యా బాంబులు వేస్తోందని ఉక్రెన్ ఆరోపించింది. ఇది ఇలా ఉండగా రష్యా మిలిటరీ ఆస్తులు ధ్వంసం చేశామని జెలెన్ స్కి ప్రకటించారు. వెంటనే రష్యా కూడా ఓ ప్రకటన జారీ చేసింది. ఉక్రెన్ మాపై ప్రయోగించిన అమెరికా క్షిపణులను, డ్రోన్లను కూల్చి, కోలుకోలేని దెబ్బ తీశామని రష్యా ప్రకటించింది. ఇలా రెండు దేశాలు వ్యూహ ప్రతివ్యూహాలతోనే సరిపెట్టుకుంటున్నాయి. దేశ క్షేమంకోసం ఎవరూ చూడటంలేదు. ఇక అభివృద్ధి ఎక్కడ ఉంటుంది. ఎవరి భూభాగాల పరిరక్షణకు వాళ్ల మార్గం సుగమం చేసుకుంటున్నారు. రెండు దేశాలు ఏభూభాగం పై దాడి చేద్దామా అనే సమాలోచనలు చేస్తున్నారు కాని శాంతికి అడుగు ముందుకు పడటం



లేదు. అసలు ఆదిశలో అవి ఆలోచించడం లేదు, ప్రయత్నాలు చేయడంలేదు. రెండు దేశాలు కూడా ఏ కీలక ప్రాంతం పై దాడిచేద్దామా అనే ఆలోచనతో ఉన్నాయి. ఇటువంటి సమయంలోరష్యాను దర్శించటానికి ఇక పర్యాటకులు ఎలా వస్తారు. అదేవిధంగా ఉక్రెయిన్‌లో వైద్య విద్యను అభ్యసించటానికి విదేశీ విద్యార్థులు ఎలా వస్తారు? రెండు దేశాలు గణనీయ మైన ఆదాయాన్ని కోల్పోతున్నాయి. రష్యాలో పర్యాటకులు ఎవరూ అడుగు పెట్టడం లేదు. ఉక్రెన్ లోని మెడికల్ కళాశాలలో కూడా విదేశీ విద్యార్థులు లేరు. పోరు తగ్గి మాములు పరిస్థితులు వచ్చినా కొంత కాలం ఎవరూ ఆయా దేశాలలో అడుగు పెట్టరు. ఎందుకంటే పునర్నిర్మాన పనులలో అవి నిమగ్నమై ఉంటాయి. విదేశీ ధనం రావాలి అంటే రెండుదేశాలు శాంతి వాతావరణం నెలకొల్పాలి. వీటి సయోధ్యకు అమెరికా నూతన అధ్యక్షుడు దోనాల్డ్ ట్రంప్ ఏ విధమైన చర్యలు తీసుకుంటాడో, ఒక వేళ యుద్ధం ఆగితే అతని చొరవతోనే ఆగిపోవాలి. ఉక్రెన్ కు ఆయుధ సరఫరా ఇక అందించం, శాంతి కోసం ప్రయత్నం చేస్తాం అందుకు ఇతర దేశాలు కూడా కలసిరావాలి అని పిలుపు ఇవ్వవచ్చు. దీనికి భారత్ సంసిద్ధతవెలిబుస్తుంది. రష్యా కూడా యుద్ధాన్ని సమాప్తిచేసి దెబ్బతిన్న ఉక్రెన్‌కు ఆర్థిక సహకారం అందచేసి తన ఉదారతను చాటుకోవాలి. ఉక్రెన్ కూడా చేతనైనంత సహాయ, సహకారాలు రష్యాకు అందచేయాలి. రెండు దేశాలు చాలా వరకు తీవ్రంగా దెబ్బతిన్నాయి కాబట్టి, ఒకరికొకరు దాడి, ప్రతిదాడి చేసుకోకుండా దేశం ,పౌరులకోసం, ప్రగతి, అభివృద్ధి, శాంతి కోసం అడుగు ముందుకు వేయాలి. ●

# ప్రజావాక్కు



## ఏమిటీ హత్యలు, ఆత్మహత్యలు?

ఇవి కొత్త కాకపోయినా ఈ మధ్య మరీ ఎక్కువయ్యాయి. భార్య భర్తలు మస్పర్థలతో పవిత్ర వివాహ బంధానికి ఏమాత్రం విలువనివ్వక ఒకరినొకరు చంపుకుంటున్నారు. ఇక ప్రేమించలేదని, పెద్దలు ఒప్పుకోలేదని, పరువు హత్యలు. ఇలా బహురూపాలలో జీవితాలు నాశనమైపోతున్నాయి. పిల్లలు సెల్ ఫోన్లను వదలటం లేదు. మందలిస్తే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరికి ఫోన్లను అలవాటు చెయ్యొద్దు మొర్రోఅనిమేధావులు పేపర్లలో టీవీలలో మొరపెట్టినా కన్నవారికి జ్ఞానోదయం కాకపోవటం మిక్కిలి విషాదకరం. ఇకపోతే కోల్‌కతాహాస్పిటల్ హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కు చనిపోయే వరకూ జీవిత ఖైదువిధించడం, అలాగే ప్రియుడికి కూల్ డ్రింక్‌లో విషం కలపి హతమార్చిన యువతికి మరణ శిక్ష ఖరారు చేయడం చాలామంచిపని. హత్యలు, మానభంగాలు చేసిన వారికి సైబర్ క్రిమినల్స్‌కు మరణ దండనే సరియైన తీర్పు కాగలదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

**మహిళా** సాధికారతకావాలని అనుకుంటే మరింత ఊతం పొదుపుసంఘాలకు అందించడంఅవసరం. ఉపాధి హామీలోఒక వ్యక్తికి ఉన్నఅర్హత కలిగిన 100రోజుల పని పూర్తి చేయించడం ద్వారా ఉన్నతి కార్యక్రమం ద్వారా మరింత మంది మహిళలను వ్యాపార వేత్తలుగా సొంత వ్యాపారస్తులుగా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం సాధ్యం అవుతుంది. ఆహార రంగాలు, బట్టల పరిశ్రమ కుట్లు అల్లికలు వాతావరణం వేడెక్కకుండా చేపట్టేపేపర్ ప్లేట్ల పరిశ్రమలకు యజమానులుగా మహిళలు ఎదిగే అవకాశము ఉంది. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్ లాంటిరాష్ట్రాలు నేత పరిశ్రమ హబ్‌లుగా తీర్చిదిద్దే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## ప్రమాదకరం

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డుదాటుతున్న పాదచారులని ఢీ కొడుతూవారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. అంతేకాదు రాంగ్‌రూట్లో వెళుతూ ఇతర వాహనదారులని ఇబ్బందిపెడుతున్నారు. ప్రమాదాలకుకారకులవుతున్నారు.

-ఎం.సాగర్, నల్గొండ

## నకిలీ డాక్టరేట్లు

**విద్యార్థులు** ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు చదివి డాక్టరేట్ పట్టా తీసుకుంటుంటే, వివిధవిభాగాల్లో ప్రముఖులు, పలు రంగాల్లో అత్యున్నత సేవలుఅందించిన వారికిగుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చెస్తున్నాయి. పలుయూనివర్సిటీలు అయితే అలాంటి గౌరవడాక్టరేట్ల విశిష్టమైనపట్టాకు విలువ లేకుండా చేస్తున్నారు. కొందరు ప్రబుద్ధులు నకిలీ యూనివర్సిటీలను పెట్టి, డబ్బులు తీసుకొని గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తున్నారు. అత్యంత గౌరవప్రదమైన డాక్టరేట్లను సంతలో కూరగాయలను అమ్మినట్టు అమ్ముతున్నారు. దేశంలో కొందరు నకిలీ యూనివర్సిటీల నిర్వాహకులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకొని, ఏజెంట్ల ద్వారా ప్రచారం చేసుకుని ఫేక్ డాక్టరేట్లను యధేచ్ఛగా విక్రయిస్తునాయన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఈ నకిలీ దందా జోరుగా సాగుతున్నా ప్రభుత్వ పరంగా నియంత్రణా చర్యలు చేపట్టడం దురదృష్టకరం. ఇటువంటి నకిలీ డాక్టరేట్లతో కొందరు యునివర్సిటీలలో అధిక వేతనాలకు ఉద్యోగాలు కూడా పొందుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సిబ్బందిని నియమించాలి

**దేశవ్యాప్తంగా** పులుల అభ్యరణ్యాలనిర్వహణకు దేశవ్యాప్త విధానం ఉండాలని సుప్రీంకోర్టు సూచించడం ఎంతో అవసరం, విలువైనది. ఏపిలో కొన్ని జిల్లాల్లో పులి ప్రయాణికులకు ఎదురుపడిన భయానక స్థితికి ప్రభుత్వ యంత్రాంగం సవాలుగా తీసుకొని చర్యలు చేశారు. ఇచ్చట ఇతర శాఖల సమన్వయం కోసం దేశవ్యాప్త విధానం రాష్ట్రాలకు ఎంతో మార్గదర్శకం. దీని అమలు కొంత భయాన్ని నివారిస్తుంది. సిబ్బంది అందుబాటు కూడా ముఖ్యం.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

**పిల్లలు** చెడు అలవాట్లకు బానిసలవడానికి ముఖ్య కారణం గారాబమే! పిల్లలను గారాబంగానే పెంచాలి, కాని అది హద్దుమీరినట్లయితే కొంప మునుగుతుంది చిన్నతనంలోనే పిల్లలు చేసే తప్పులను వెంటనే సరిదిద్దాలి. పసిపిల్లలు వాళ్లకేం తెలుసు అని అశ్రద్ధ చేస్తే, అవే క్రమంగా పెద్దవై వారి జీవిత పతనానికి కారణం అవుతాయి. తల్లిదండ్రులు కాస్త తీరిక చేసుకొని రోజుకు కనీసం ఒక గంటసేపయినా పిల్లల వద్ద కూర్చుని చదివించాలి.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నిరుద్యోగుల ఆశలు తీరేనా?

శ్రవణ్ కుమార్

మన దేశంలో మిగితా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, తెలంగాణ ఒక భావోద్వేగా రాష్ట్రం. కదిలిస్తే ఇక్కడ అమర వీరుల తల్లుల కన్నీళ్లు కన్పిస్తాయి. నీళ్ల, నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువు వస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్కచేయకుండా, ప్రాణాలని పణంగా పెడితే ఆ త్యాగాల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి. అది వారిహక్కు కూడా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, అసంతృప్తినీ, ఆందోళనీ అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు పదేపదే మాది నిరుద్యోగుల ప్రభుత్వం అని, మా ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తనమేనిఫెస్టోలో పెట్టిన 2లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగా జాబ్ క్యాలెండరు అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. టీజీపిఎస్సీ ఛైర్మన్ పదవీకాలం పూర్తి కాకముందే కొత్త ఛైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుండి గ్రామీణ పేద విద్యార్థులకి విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందించడంతోపాటు వసతి సౌకర్యం కల్పించాలి. కమ్మటి మాటలతో కడుపు నింపుతున్నదని, కానీ కొలువులు ఇవ్వకుండా కాంగ్రెస్ నిరుద్యోగులని నిలువునా మోసం చేస్తున్నదని నిరుద్యోగులంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. సంవత్సరం తిరిగేలోపే ఇచ్చిన హామీలని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగులని నమ్మించి మోసం చేసిందని నిరుద్యోగులంతా భగ్గుమంటున్నారు. కొలువుల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పైకోటి ఆశలు నిరుద్యోగులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయ్యింది. రెండులక్షల ఉద్యోగాలు దేవుడెరుగు, 12వేల ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పుకుంది. ఇచ్చింది లేదు ఇచ్చేది లేదు అయినా నాయకులు పోటాపోటీగా కృతజ్ఞత సభలు ఎందుకు పెడుతున్నారో అర్థంకావడం లేదు. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదు, చదువుకున్న వారిని కూడా సునాయసంగా మోసం చేస్తాం అంటే ఎలా? ఉద్యోగాల ఊసే లేదు. గౌరవ ముఖ్యమంత్రి పదేపదే చెప్తున్నా 55000 ఉద్యోగాల రికార్డు గురించి పరీక్ష రాసిన నిరుద్యోగులకి, పరీక్ష పట్టిన ప్రభుత్వానికి తెలుసు కానీ సామాన్య ప్రజలకి తెలియదు. ఇదే వాళ్ల బలం. పదేపదే రికార్డు స్థాయిలో ఉద్యోగాలని భర్తీ చేస్తున్నాం అని చెప్తూ ఇటు ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ, అటు జాబ్ క్యాలెండరు, 2లక్షల ఉద్యోగాలని తొక్కిపెడుతు



న్నారు. చివరికి అప్పులంటూ, వర్గీకరణ అంటూ కాలయాపన చేస్తున్నారని నిరుద్యోగులంతా ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఉద్యోగాల భర్తీవిషయంలో ఎస్సీ వర్గీకరణఅడ్డంకి కాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుచేస్తాం అంటూనే జాబ్ క్యాలెండరుని ఇటీవల విడుదల చేసింది. జాబ్ క్యాలెండరు అమలులో, ఉద్యోగాల భర్తీ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోరాని అడ్డంకి తెలంగాణలో ఎందుకు వస్తున్నది?. నిరుద్యోగులు ఎన్నో కలలు కన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు ద్వారా భర్తీ చేస్తుందని అనుకున్నారు. అంతే కాని అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడివేయడం నిజంగా బాధాకరం. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడంలేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలుపోరాడారు కదా, కొట్లాడారు కదా? అప్పుడు మీరు అప్పులతో ఉద్యోగాలని ఎందుకు ముడిపెట్టలేదు? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీ చేయాలనీ నిరుద్యోగులంతా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు పెంపు చేస్తున్నట్టు, ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల వయస్సు పెంపు ప్రతిపాదనలని సిద్ధం చేయాలనీస్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించడంతో మళ్లీ నిరుద్యోగులలో తీవ్ర నిరాశ నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కొలువు వస్తదనీ అనుకున్న నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లినట్లే, ప్రభుత్వం ఇచ్చిన హామీనీ నెరవేర్చకుండా రిటైర్మెంట్ వయస్సు పెంపు అనేది నిరుద్యోగుల కలలకి మరణ శాసనమే. యేండ్లకేండ్లు కుటుంబాలకి దూరంగా, అర్థ ఆకలితో, అగ్గిపెట్టే అంత సైజు గదిలో ఉంటూ, అప్పులు చేస్తూ పోటీ పరీక్షలకి ప్రాణం పెట్టి చదివే నిరుద్యోగులపై కోలుకోలేని విధంగా కాంగ్రెస్ చేస్తున్న మోసంపై పోరాటం చేయాలనీ నిరుద్యోగులంతా నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఆర్థిక ఇబ్బందులు అనే కారణంతో ప్రభుత్వం రిటైర్ అయ్యే ఉద్యోగుల అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం ఇలా ప్రభుత్వమే నిరుద్యోగుల ఉద్యోగ కలలని సమాధి చేస్తదని ఊహించలే. పేదరికం కారణంగా తల్లిదండ్రులకి ఆర్థిక భారం కాకూడదనే కారణంతోట్యూషన్ చెప్పాడమో, రోజంతా క్యాటరింగ్ వెళ్లడమో, కరపత్రాలు పంచడమో, రాపిడో, జొమాటో, స్విగ్గివంటి పనులు చేస్తూ దయానియా పరిస్థితిలో, బాధని భరిస్తూ, దుఃఖన్ని దిగమింగుతూ పోటీ పరీక్షలకి సన్నద్ధం అవుతున్నారు. ప్రభుత్వం నిరంకుషంగా ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచడంపై రానున్న రోజులలో ఈ సమస్యపై మరో తెలంగాణ తరహా ఉద్యమం చేయాలనే ఆలోచనలో నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, ఇలా ఉద్యోగాల వయస్సు పెంచుకుంటూఉన్న ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు అమలు చేయకుండా ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, అవసరమైతే త్వరలో ఢిల్లీలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో ఢిల్లీ ఓటర్లకి వివరించాలని నిరుద్యోగులు నిర్ణయం తీసుకున్నారు. ప్రతిష్ఠాత్మకమైన గ్రూప్ 1 ఉద్యోగాలనీ ప్రభుత్వం ఏదోతప్పుడు జీవో 29 తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యోగాలని లక్కోవాలనీ చూస్తున్నది. ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన జీవో 29తీసుకువచ్చిందని నిరుద్యోగులంత ప్రభుత్వంపై పోరాడారు. ఇ జీవో 29ప్రత్యేకత ఏమిటంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ పాటించకుండా కేవలం మెరిట్‌కే ప్రాధాన్యతఇవ్వడంవల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వంటి బలహీన వర్గాల వారి కలలకి మరణశాసనం జీవో29. ఇప్పటికి జీవో 29 రాజ్యాంగ బద్ధ మని హై కోర్ట్‌కానీ, ఏన్యాయస్థానం తెల్చాలే. కేవలం సాంకేతిక కారణంతో, కేసువేయడంలో జాప్యం అనే కారణంతో హై కోర్ట్ 29పై ఉన్నకేసులన్నింటిని కొట్టివేసింది. నిరుద్యో గమే లేని తెలంగాణకోసం ప్రభుత్వం కృషి చేయాలి. ఎప్పటికప్పుడు ఖాళీఅయ్యే ప్రతి ఉద్యోగాన్ని, భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ●

23-1Pg5.qxd:23-1Pg5.qxd 1/1/02 6:56 AM Page 1



# జన్మతః పౌరసత్వం రద్దుపై 22 రాష్ట్రాలు న్యాయపోరాటం

## తొలి అడుగులోనే వివాదాస్పదంగా ట్రంప్ నిర్ణయాలు



**వాషింగ్టన్ డిసి, జనవరి 22:** వివాదాలతో సవారీచేయడం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అలవాటుగా మారిపోయింది తన తొలివిడత అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో అనుసరించిన దూకుడు కూడా ఏమాత్రం తగ్గ లేదు. ఆయన ప్రమాణస్వీకారంచేసిన తర్వాత చేసిన తొలి సంతకాలు ఇపుడు ఆయనకు వివాదాలు తెచ్చిపెడుతున్నాయి. తాజాగా అమెరికా రాజ్యాంగం 14వ అధికరణం కింద ప్రవేశపెట్టిన జన్మతఃపౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించి అందుకు సంబంధిం చిన కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకంచేసారు. శతాబ్దానికి పైగా అమలులో ఉన్న ఈ చట్టాన్ని రద్దుచేయడం వల్ల అమెరికాలో పుట్టిన పిల్లలకు ఇపుడు పౌరసత్వం లభించే అవకాశాలు లేకుండా పోతున్నాయి. వీటిపై ఇపుడు డెమొక్రాట్ల ఆధ్వ ర్యంలోని 22 రాష్ట్రాలు ఉద్యమిస్తున్నాయి. న్యాయపరంగా పోరాటానికి దిగుతున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, వలస వాదుల సంఘాలు, తల్లులు కాబోతున్నవారు ట్రంప్ సంతకం చేసిన వెనువెంటనే కోర్టుల్లో పోరాటానికి పిటిషన్లు దాఖలుచేసారు. 22 డెమొక్రాట్ల అధీనంలోని రాష్ట్రాలతోపాటు కొలం బియా జిల్లా, శాన్‌ఫ్రాన్సిస్కో నగరానికి చెందిన వారు బోస్టన్, సియాటెల్‌కోర్టుల్లో దావాలు వేసారు.

అద్యక్షుడు తనఅధికారాలు, పరిధినిమించి వ్యవ హరించారని, అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిం చారని, అమెరికా గడ్డపై జన్మించినవారికి పౌర సత్వం మంజూరు అనేది దానంతటదే వస్తుందని అయితే ట్రంప్ ఉత్తర్వుకారణంగా ఇపుడు అన్నీ నిలిచిపోయేప్రమాదం ఉందని ప్రవాసభారతీయు లందరూ కలిసి మరో దావావేసారు. ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేకుండా సుమారు 1.50 లక్షలమంది ఏటా అమెరికాలో జన్మిస్తున్న వారికి ఇపుడు పౌరసత్వం లేకుండాపోయే ప్రమాదం ఏర్పడుతుందని మసాచుసెట్స్ అటార్నిజనరల్ ఆండ్రియా జాయ్ కాంప్‌బెల్ అన్నారు. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ఆధారంగా 1868 నుంచి కూడా ఎవరు అమెరికాలో జన్మించినా వారికి ఆదేశ పౌరసత్వం లభిస్తుంది. ఇమ్మిగ్రేషన్ నేషనాలిటీ చట్టం 1952 ప్రకారం ఈ పౌరసత్వం మంజూరవు తుంది. 1868లోనే అమెరికా 14వ సవరణను ధృవీకరించారు. నాలుగేళ్ల అమెరికా సివిల్‌వార్ తర్వాత సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకటిస్తూ ఆఫ్ర కన్ అమెరికన్లకు పౌరసత్వ హక్కులేదన్నారు. ఆఫ్రికన్ అమెరికన్లకున్న ప్రాథమిక హక్కులు హరించవేసేవిధంగా ఈనిర్ణయం ఉందని అప్పట్లో అమలుచేయలేదు. బానిసలుగా వచ్చిన వారు అమెరికా పౌరులు కాలేరని అందువల్ల ఫెడరల్‌ప్రభుత్వంనుంచి వారికి రక్షణ లభించదని సుప్రీంకోర్టు డ్రెడ్ స్కాట్ వర్సెస్ సాన్‌ఫోర్డ్ కేసులో పౌరసత్వం మంజూరును తిరస్కరిం చింది. ఇపుడు ట్రంప్ ద్వారా ఈ వివాదాన్ని మళ్లీ రాజేసినట్లయింది. తండ్రి అమెరికన్ పౌరుడు కాకపోయి ఆతని భార్య అంటే జన్మిం చిన బిడ్డతల్లి అక్రమంగా అమెరికాలో ఉంటూ ప్రసవించినప్పటికీ ఆబిడ్డకు పౌరసత్వం మంజూరు కాదని ట్రంప్ ఉత్తర్వులు చెపుతు న్నాయి. తాత్కాలికంగా చట్టబద్ధంగా తల్లి అమెరికాలో ఉన్నా, విద్యార్థి, టూరిస్టు వీసాలపై ఉన్నవారు, తండ్రి అమెరికా పౌరుడు కాక పోయినా లేదా శాశ్వత నివాసి కాకపోయినా వారిపిల్లలకు పౌరసత్వం వర్తించదు. ఇప్పటి కిప్పుడు లెక్కలుచూస్తే అమెరికాలో 11 మిలి యన్ల వరకూ అక్రమ వలసదారులున్నారు. గతేడాది జనవరినాటికి ఉన్న ఈ గణాంకాలు ఇపుడు 14 మిలియన్లకు పెరిగే అవకాశం ఉంది. వారి అమెరికాలోపుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇచ్చే అవకాశం ఇవ్వాలి. ఇపుడు ట్రంప్ ఉత్తర్వులప్రకారం అయితే వారికి మెడికెయిడ్ ఆరోగ్య బీమాకూడా వర్తించదు. వారు పెద్దవారయి చట్టబద్ధంగా ఓటింగ్‌లో పాల్గొనడం, ఉద్యోగాలుచేస్తుంటే వారికి పౌరసత్వం ఇవ్వమంటే ఎలా అని రాష్ట్రాలు ఇపుడు కోర్టుల్లో వాదనలు వినిపిస్తున్నాయి. ఆయనకు నచ్చింది ఆయనకు చేసుకుపోతున్నా చివరకు కోర్టులు నిర్ణయిస్తాయని ఆయన సొంతంగా ఏదీ నిర్ణయించడానికి లేదని ట్రంప్ నిర్ణయం లక్షలాదిమందికి నచ్చలేదని అన్నారు. ఇపుడు చట్టరూపంలోకి రావాలంటే ప్రతినిధుల సభలో మూడింట రెండొంతుల మెజార్టీ అవ సరం అవుతుంది. సెనేట్‌లో రిపబ్లికన్లకు 53 మంది ఉన్నారు. 220 మంది ప్రతినిదులసభలో ఉంటే గ్రాండ్‌ఓల్డ్‌పార్టీకి ఇక మెజార్టీపరంగా ఢోకాలేదని అందుకే ట్రంప్ దూకుడుగా వ్యవహ రించినట్లు తెలుస్తోంది. ఇపుడు మసాచుసెట్స్, న్యూహ్యాంప్‌షైర్‌లలో నాలుగు కేసులు నమో దయ్యాయి. నాలుగు రాష్ట్రాలు అయితే వాషిం గ్టన్‌లో వేరవేరు కేసులు దాఖలుచేసారు. ఐదో లాసూట్ మేరిలాండ్ ఫెడరల్‌కోర్టులో దాఖలు చేసారు. గర్భిణీలబృందం ఈ కేసును దాఖలు చేసింది. అయితే ఇప్పటికిప్పుడు తాత్కాలిక ఉపశమనం వీరికి లభించవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. ప్రకృతి వైపరీత్యాలున్న దేశాలు, సాయుధ విప్లవాలున్న దేశాలు, అత్యంత తీవ్రస్థాయి సంఘటనలు చోటుచేసుకున్న దేశా లకు కొంత ఉపశమనం లభించవచ్చన్న అంచనా లున్నాయి. మొత్తం 17 దేశాలకు సంబంధించి పదిలక్షలమంది ప్రజలకు ఈ బర్త్‌రైట్ సిటిజన్ షిప్ సమస్యాత్మకం కానున్నదనే చెప్పాలి. ఈ దావాలతోపాటు నేషనల్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం కూడా ప్రత్యేక లాసూట్ దాఖలు చేసింది. 37 ఏజెన్సీలకు ఈ ఏజెన్సీ ప్రాతినిధ్యం వహిస్తోంది.



## మణిపూర్ బీరేన్‌సింగ్ సర్కార్‌కు జెడియు మద్దతు ఉపసంహారణ

### ఏకైక జెడియు ఎమ్మెల్యే ఇపుడు ప్రతిపక్షంలోకి...

**ఇంఫాల్, జనవరి 22:** బీహార్ సిఎం నితీష్ కుమార్ ఆధ్వర్యంలోని జెడియు ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటిం చారు. ఆపార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఇపుడు ప్రతిపక్ష బెంచ్‌ల్లో కూర్చుంటున్నారు. మణిపూర్‌ప్రభుత్వ స్థిరత్వంపై ఈ ప్రభావం మచ్చుకయినా ఉండకపోయినా ఓపక్క బీహార్‌లో కీలక మిత్రపక్షంగా కొనసాగుతూ మణిపూర్‌లో ప్రతిపక్షంగా మారడాన్ని ఎవ్వరూ కూడా ఊహించని విషయంగా చెపుతున్నారు. కోన్రాడ్ సంగ్మా ఆధ్వర్యంలోని నేషనల్‌పీపుల్స్ పార్టీ కూడా మణిపూర్‌లో బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు ఆరుస్థానాలు గెలిచింది. ఎన్నికల తర్వాత కొన్ని నెలలకే ఐదుగురు ఎమ్మెల్యేలు బిజెపికి వెళ్లిపోయారు. దీనితో అధికారపార్టీ నంబర్లు మెజార్టీకి అనుగుణంగా మారాయి. ప్రస్తుతం బిజెపికి అసెంబ్లీలో 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. 60 మంది సభ్యులున్న అసెంబ్లీలో నాగా పీపుల్స్ ఫ్రంట్ ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులు మద్దతివ్వడంతో ఇపుడు మెజార్టీ తగ్గుతుందన్న ప్రశ్న ఉదయించదు. బీరేన్‌సింగ్ జెడియు బీహార్ యూనిట్‌ను రన్‌చేస్తున్నారు. గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు ఆయన లేఖరాసారు. 2022లో జరిగిన ఎనినకల్లో మణిపూర్‌లో ఎన్నికలు జరిగాయి. జనతాదళ్ యునైటెడ్ నుంచి గెలిచిన ఆరుగురు అభ్యర్థులు వెనక్కి వచ్చేసారు. కొన్ని నెలల తర్వాత ఐదుగురు ఎమ్మెల్యేలు బీజెపికి పార్టీ ఫిరాయించారు.

స్పీకర్ ట్రిబ్యునల్‌లో ఈ అంశం పెండింగ్‌లో ఉంది. ఇండియా కూటమిలో జెడియు భాగ స్వామి అయిన తర్వాత బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించింది. ఇపుడు ఏకైక జెడియు ఎమ్మెల్యేకు సీటింగ్ కూడా మార్చారు. మహ్మద్ అబ్దుల్ నసీర్‌కు విపక్ష బెంచ్‌ల్లో స్థానం కల్పించారు. నితీష్ కుమార్ ఆధ్వర్యంలోని జెడియు ఈ ఏడాది ఎన్నికల్లో 12 స్థానాలు గెలిచింది. బిజెపి మెజార్టీ మార్కు చేరేందుకువీలుగా మిత్రపక్షాలకు సైతం సీట్లు లభించాయి.

బిజెపి, జెడియులు బీహార్‌లో మిత్ర పక్షంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలు ఈఏడాదే జర గాల్సి ఉంది. జెడియు అధ్యక్షుడు బీహార్‌సీఎం నితీష్‌కుమార్ రాజకీయంగా ఎత్తుపల్లాలను చవిచూసిన వ్యక్తికావడంతో తిరిగి ఎన్డీయే కూటమిలోకి వచ్చేసారు.

## ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బందికి లేఆఫ్‌లు!

### మెమో జారీ చేసిన ట్రంప్ కార్యవర్గం

**వాషింగ్టన్, జనవరి 22:** అగ్రరాజ్యానికి రెండో సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశా లను జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారంద రినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యా లయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరినీ వేతనంతో కూడిన సెలవుపై పంపించా లని సంబంధితఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగాతొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డిఇఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసు కున్న ఒప్పందాలనుకూడా రద్దు చేయాలని ఆదే శించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగిం చారు.

వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాలకోతపై నూతనఅధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూప నుందనేది ఇంకా స్పష్టం కాలేదు.



## ఓటమి తప్పదని తెలిసే ఆప్ రోజుకో హామీ

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రచారం ఊపందుకుంది. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ర్రచారంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొని ఆమ్ ఆద్మీపార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. ఢిల్లీలో ఆప్‌కు ఓటమి తప్పదని, అది తెలిసేరోజుకో హామీ ఇస్తోందని, ఆపార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని, దీనిపై అధి కార పార్టీని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఆప్‌మోసాలకు శీష్‌మహల్ ఒక ఉదాహరణ అని ఢిల్లీ ఎన్నికల్లో కార్యకర్తలవల్లే బిజెపికి విజయం దక్కుతుందన్నారు. పోలింగ్‌కేంద్రంలో 50 శాతం ఓట్లు బిజెపికేపడేలా కార్యకర్తలు ప్రచారం చేయాలని మోడీ సూచించారు. ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ ఢిల్లీలో ప్రచారం హోరెత్తుతోంది. ఈసారి ఎలాగైనా రాష్ట్ర అధికారం చేపట్టాలని పట్టుదలతో ఉన్న బిజెపి అడుగడుగునా ఆప్ పై అవినీతి ఆరోపణలు, మద్యం పాలసీ, నేతల అరెస్టులను ప్రస్తావి స్తోంది. ప్రధానంగా ఇపుడు శీష్‌మహల్ అంటూ కేజ్రీవాల్ అద్దాలమేడ నిర్మించుకున్నారంటూ ప్రధాని తనదైనశైలిలో ఆరోపణలుచేస్తూ దూసుకుపోతున్నారు. ఆప్‌కూడా అందుకు తక్కువేమీ కాదన్నట్లుగా ఓపక్క లేఖాస్త్రాలు సంధిస్తూ, బిజెపిని ఇరుకున పెట్టేప్రశ్నలు సంధిస్తోంది.

## కోటలో మరో ఇద్దరు జెఇఇ విద్యార్థుల ఆత్మహత్య




**జైపూర్, జనవరి 22:** రాష్ట్రంలోని కోటలో కోచింగ్‌కు వస్తున్న అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. ఈనెలలోనే మొత్తంగా ఆరుగురు ఆత్మహత్యలపాలయ్యారు. అస్సాంకు చెందిన నాగాంవ్‌కు చెందిన పరాగ్ అనే విద్యార్థి విద్యార్థి బుధవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతడు నివసిస్తున్న మహావీర్‌నగర్ ప్రాంతంలోని ఆతని ఇంట్లోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇపుడు ఆత్మహత్యలకు కోట హబ్‌గా మారడంతోపాటు చెడ్డపేరు వస్తోందని విద్యాసంస్థలు కూడా కలవరపాటుకు గురవుతున్నాయి. వర్సిటీ ప్రవేశపరీక్షలు, పోటీపరీక్షల్లో తమ సత్తాను నిరూపించుకునేం దుకుగాను విద్యార్థులు ఎక్కువగా రాజస్థాన్‌లోని కోటకు వస్తున్నారు. పరాగ్ ఉదంతానికి కొన్ని గంటలముందే ఆఫ్సా షేక్ అనే యువతి కూడా హాస్టల్‌రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందింది. ఆమె గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన షేక్ వైద్యకళాశాలలో ప్రవేశం కోసం నీట్ పరీక్షకు సిద్ధం అవుతోంది. ఈ మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈనెలలోనే 19 ఏళ్ల నీరజ్ ఐఐటి జెఇఇకోసం చదువుకుంటున్న యువకుడు 7వ తేదీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఆ తర్వాత 24 గంటలకే 20 ఏళ్ల అభిషేక్ అనే జెఇఇ విద్యార్థి మరణించాడు. ఇక ఈనెల 16వ తేదీ 18 ఏళ్ల అభిజిత్ జెఇఇకోసం శిక్షణకు వచ్చి ఆత్మహత్యకుపాల్పడ్డాడు. 24 గంటలు గడిచిన వెంటనే మనన్‌శర్మ అనే యువకుడు జెఇఇకోసమే వచ్చి ఆత్మహత్యచేసుకున్నాడు. పరీక్షలకు నాలుగురోజులకు ముందే జెఇఇ అభ్యర్థి ఒకరు ఆత్మహత్యచేసుకున్నాడు. గత ఏడాది 17 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా మొత్తం 38 కేసులునమోదయితే వాటిలో 23 కేసులు ఆత్మ హత్యలుగా పోలీసులు నిర్ధారించారు. గత ఏడాది ఈ ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో విద్యార్థుల సంఖ్య తగ్గినప్పటికీ కోచింగ్ సంస్థ లకు రూ.3500 కోట్లు ఆదాయం లభించింది.

## ఆర్జీకర్ ఘటనలో దోషికి మరణశిక్ష విధించాలి

### హైకోర్టును ఆశ్రయించిన బెంగాల్ సర్కార్

### దోషి, సిబిఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాతే పిటిషన్‌ను స్వీకరిస్తామన్న కోర్టు



**కోల్‌కత్తా, జనవరి 22:** ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కార్ కలకత్తా హైకోర్టును ఆశ్రయిం చిన విషయం తెలిసిందే. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణనలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్‌రాయ్, సిబిఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై విచారణ జరుపుతా మని తెలిపింది. కాగా ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సిబిఐ వ్యతిరేకించింది.

కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని ఇందులో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతేడాది ఆగస్టు 9 రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుం బానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కార్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

## తుర్కియే ప్రమాదంలో 76కు పెరిగిన మృతుల సంఖ్య



**అంకారా, జనవరి 22:** వాయవ్య తుర్కియేలోని ప్రముఖ స్కీ రిసార్టుహోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతులసంఖ్య పెరిగింది. ఇప్పట వరకూ 76 మందిచనిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. మరో 51 మంది తీవ్రంగా గాయ పడి ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్టులోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హోటల్ రెస్టా రెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హోటల్‌లో ఉన్నట్లు అంచనా. ఆదేశ అంతర్గత మంత్రి ఆలీ యెర్లికాయ మాట్లాడుతూ కర్తాల్‌కాయలోని 12 అంతస్తుల హోటల్‌లో తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని రిసార్టుగదుల్లోని తెరలను ఉపయోగించి కిందకు దిగేందుకు యత్నించారని అదికారులు తెలిపారు.

## కుంభమేళాలో మహాప్రసాదాన్ని వడ్డించిన రాజ్యసభ ఎంపి సుధామూర్తి!

**ప్రయాగ్‌రాజ్, జనవరి 22:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాను సందర్శించుకున్నారు ప్రముఖ వితరణశీలి, రాజ్యసభ ఎంపి సుధామూర్తి. మూడు రోజుల పర్యటన నిమిత్తం ప్రయాగ్‌రాజ్ చేరుకున్న ఆమె పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. స్థానిక ఇస్కాన్ క్యాంప్‌ను సందర్శించి భక్తులకు స్వయంగా మహాప్రసా దాన్ని వడ్డించారు. తొలుత ఇస్కాన్ కిచెన్‌కు వెళ్లిన ఎంపి అక్కడి వలంటీర్లతో కొంతసేపు ముచ్చటించారు. మెషిన్లతో భోజన తయారీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కౌంటర్ వద్ద నిలబడి కుంభమేళాకు వచ్చిన భక్తులకు చపాతీ, భోజనం వడ్డించారు. ఈ మహా కుంభమేళాను ఆమె 'తీర్థరాజ్'గా అభివర్ణించారు. తన పూర్వీకు లకు తర్పణం వదిలేందుకు ఇక్కడకు వచ్చానని చెప్పారు. మహాకుంభమేళాలో ప్రముఖ ఆధ్యా త్మిక సేవాసంస్థ ఇస్కాన్, అదానీ గ్రూప్‌తో కలిసి నిత్యం లక్షమంది భక్తులకు భోజనాలు సమకూ రుస్తోంది. తమ శిబిరాల్లో ఈ భోజనాలు వండి ప్రయాగ్‌రాజ్‌లోని కేంద్రాలకు చేరవేస్తోంది. ఆహారం పంపిణీకి అదానీ గ్రూప్ వంద వాహా నాలు, వలంటీర్లనుసమకూర్చింది. దీంతో పాటు గీతా ప్రెస్‌తో కలిసి కుంభేమేళాకు వచ్చిన భక్తులకు ఆర్ది సంగ్రహా పుస్తకాలను ఉచితంగా అందిస్తోంది. అదానీగ్రూప్ చైర్మన్ గౌతమ్ ఆదానీ కూడా తన కుటుంబంలో కలిసి ఇస్కాన్ శిబిరాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఇక్కడ భోజన తయారీలో వారు పాలుపంచు కున్నారు. యాత్రికులకు స్వయంగా వడ్డించారు..

## ఆరోగ్యశాఖలో 'ఆప్' రూ. 382 కోట్ల అవినీతి: అజయ్ మాకెన్

**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశరాజధానిలోని ఆమ్ ఆద్మీ పార్టీ సర్కార్‌పై కాంగ్రెస్ విరుచుకుపడింది. ఆరోగ్యశాఖలో ఆప్ సర్కార్ రూ.382 కోట్ల అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లీకైన నివేదికలోని వ్యత్యాసాలను పేర్కొంటూ ఆప్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిం దంటూ 14 కాగ్ నివేదికలు చూపుతున్నాయని తెలిపారు. అవినీతిపై పోరాటం చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారని దుయ్యబట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ నివేదిక పేర్కొందని అన్నారు. ఆప్ నేతలు తమ అక్ర మాలు ఎక్కడ బయటపడతాయోఅని అసెంబ్లీలో నివేదికలను ప్రవేశపెట్టకుండా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. కొవిడ్ మహమ్మారి సమయంలో కేంద్రం మంజూరు చేసిన నిధులలో 56 శాతం నిధులను ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి వినియోగించుకోవడంలో ఆప్ ప్రభుత్వం విఫల మైందని అన్నారు.ఆసుపత్రుల్లో రోగుల కోసం పడకలను పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఆసుపత్రుల్లో పడ కలు, ఇతర సౌకర్యాలను కాగ్ తనిఖీ చేసిందని, సిబ్బంది కొరత కారణంగా ఉన్నట్లు గుర్తించిందని అన్నారు.



## ట్రంప్ వ్యాఖ్యలకు పనామా అధ్యక్షుడు ఘాటుగా కౌంటర్

**దావోస్, జనవరి 22:** పనామా కాలువ తమదే నంటూ గత కొన్నిరోజులుగా వ్యాఖ్యలుచేస్తున్న డొనాల్డ్‌ట్రంప్ ఇటీవల తన ప్రమాణస్వీకారం సమయంలోనూ ప్రస్తావించారు. ఆ కాలువను తప్పకుండా వెనక్కి తీసుకుంటామని ఘంటా పథంగా చెప్పారు. దీనిపై పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ మిలినో తీవ్రంగా స్పందించారు. ఈ కాలువను అమెరికా తమకేం బహుమతిగా ఇవ్వ లేదని ఘాటుగా అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ములినో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పనామాకాలువపై ట్రంప్ చెప్పిన ప్రతిమాటను కూడా మేం తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని, ఎందుకంటే అదంతా నిజం కాదని, ఆకాలువ అమెరికానుంచి మాకు బహుమతి గానో, రాయితీగానో వచ్చింది కాదని, ఆ కాలువ మాదేనని మాకు మాత్రమే సొంతం అని చెప్పారు. ప్రమాణస్వీకారంలో ట్రంప్ మాట్లా డుతూ పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోందని మేం దాన్ని చైనాకు ఇవ్వలేదని పనామాకు ఇచ్చామని ఇపుడు దాన్ని వెనక్కి తీసుకుంటామని అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే ములినో స్పందించారు. అంతేకాకుండా ఈ కాలువ విషయంలో చైనా ఎలాంటిజోక్యంలేదని ఆయన స్పష్టంచేసారు. పనామా ప్రజలు ఇలాంటిప్రకటనలతో తప్పుదారి పట్టించలేదర న్నారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాలమధ్య జరిగిన ఒప్పందంమేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే అమెరికా వాణిజ్య, నావికాదళ నైకలనుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలుచేస్తోందని వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఆ కాలువను వెనక్కి తీసేసుకుంటామని హెచ్చరించారు. దీనితో రెండుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

## ఆటోడ్రైవర్‌ను ఆప్యాయంగా హత్తుకున్న సైఫ్ అలీఖాన్

**ముంబయి, జనవరి 22:** తన ప్రాణాలను కాపాడిన ఆటోడ్రైవర్‌ను బాలివుడ్ నటుడు తన నివాసానికి పిలిపించుకుని ఆతడిని ఆప్యాయంగా గుండెలకు హత్తుకుని తన ప్రాణాలు కాపాడావని కృతజ్ఞతలు చెప్పారు. ఆటోడ్రైవర్ భజన్‌సింగ్ రాణా దాడిజరిగినరోజు ఆటోతో పోతుండగా ఒక మహిళ బిగ్గరగా అరుస్తూ రోకోరోకో అంటూ వచ్చిం దని, వెంటనే తాను అక్కడ రక్తంతో తడిసిన ఒక వ్యక్తిని చూసానని వెంటనే ఆటోలో ఎక్కించుకుని అక్కడికి సమీపంలోనే ఉన్న లీలావతి ఆసుపత్రికి తీసుకుని వెళ్లినట్లు చెప్పారు. అంతకుముందు ఆసుపత్రిలోనే నటుడు రాణాను లీలావతి ఆసుపత్రిలో కలిసి ఆతడికి కృతజ్ఞలు తెలిపారు. సైఫ్ ఆలీఖాన్ రాణా పక్కనే నిలుచుని చిరునవ్వుతో ఫోటోలకు పోజులిచ్చారు.

ఇదిలాఉంటే సకాలంలో స్పందించి ముఖ్యమైన వ్యక్తులు,ఒక సెలబ్రిటీ నటుడికి సకాలంలో చికిత్స అందేవిధంగా స్పందించినందుకుగాను ముంబయిలోని ఒక ప్రైవేటు సంస్థ ఆటో డ్రైవర్‌కు 11 వేల రూపాయల నగదు బహుమతి నిచ్చింది. అంతేకాకుండా భజన్‌సింగ్‌ను దుశ్శా లువతో సత్కరించింది. తనకు మధ్యాహ్నం 3.30 గంటలకు టైమ్ ఇచ్చారని, తాను అక్కడికి వెళ్లేసరికి 4-5 నిమి షాలుగడిచాక లోనికివెళ్లానని,ఆయన కుటుంబం మొత్తం తనను పలకరించారని, అందరూ తనను ఎంతో గౌరవంగా చూసారని అన్నారు.

23-1Pg6exHMNWJQE.qxd:23-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1



# అనంతపురంలో భారీ చోరీ

## - కోట్లు విలువచేసే బంగారు నగలు అపహరణ - 25 లక్షలు మాయం

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరం శివారులో సవేరా ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న రాజహంస విల్లాస్‌లో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలియవచ్చింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి ఇంట్లో కోట్ల విలువైన బంగారు నగలు అపహరణ కావడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు డాకు మహారాజ్ సినిమా సక్సెస్ మీట్ జరుగుతుండగా మరోవైపు చోరీ సంఘటన చర్చనీయాంశమైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి తన కూతురు వివాహం కోసం దాచి ఉంచిన నగలు, నగదు చోరీ అయినట్లు సమాచారం. కోట్ల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, 25 లక్షల రూపాయల నగదు చోరీ అయినట్లు తెలిసింది.

సిసి కెమెరాలో రికార్డైన దుండగుల కదలికలు ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై జిల్లా పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ఆర్‌పిఎఫ్ దళం నిర్వహించిన మారథాన్ ర్యాలీని ప్రారంభిస్తున్న డిఆర్‌ఎం సిఎస్ గుప్తా

# నేతాజీ జయంతి సందర్భంగా మారథాన్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌పిఎఫ్

**గుంతకల్లు రైల్వే,జనవరి 22,ప్రభాతవార్త** ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. భారత జాతీయ సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక డిఆర్‌ఎం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రక్షక దళం ఆర్‌పిఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ టి మురళీక్రిష్ణ ఆధ్వర్యంలో జరిగే మారథాన్ ర్యాలీని డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నేతాజీ తన జీవితాంతం యువత ఎప్పుడూ అధైర్య పడకుండ,ధైర్య సాహసాలతో దృఢసంకల్పంతో ఉండాలని కాంక్షించేవారని ఆయన స్ఫూర్తిని నేటితరం యువతలో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో శౌర్య దినోత్సవం సందర్భంగా 42.2కి.మీల మారథాన్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో తమతో పాటు మరో 72మంది ఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,ఎఎస్‌సి అనిల్‌కుమార్ సింగ్,వివిధ విభాగాలకు చెందిన అధికారులు అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి నారాలోకేష్‌తో జేసి పవన్

# చంద్రబాబు, లోకేష్‌తో భేటీ అయిన టిడిపి యువ నేత జెసి పవన్

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు నెల కొల్పేందుకు వీలుగా పెట్టుబడిదారులు కలిసేందుకు దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత, మంత్రి లోకేష్ ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు జేసి పవన్‌రెడ్డి బుధవారం సిఎం చంద్రబాబునాయుడుని, మంత్రి నారాలోకేష్‌ను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంతో, మంత్రి లోకేష్‌తో జెసి పవన్ ఏమి చర్చించారన్నది తెలియాల్సి ఉంది.

# అనంతపురంలో అట్టహాసంగా 'డాకు మహారాజ్' సక్సెస్‌మీట్

## - విజయోత్సవ సంబరాలకు భారీగా తరలివచ్చిన అభిమానులు
## - సినీ హీరో బాలకృష్ణ, మంత్రి సబిత, ఇతర ఎమ్మెల్యేలు హాజరు



**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**అనంతపురం జిల్లా క ఏంద్రంలో సవేరా ఆసుపత్రి సమీపంలో బుధవారం రాత్రి అట్టహాసంగా డాకు మహారాజ్ విజయోత్సవ పండగ సంబరాలు జరిగాయి. సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాకు మహారాజ్‌లో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణతోపాటు డైరెక్టర్ బాబి, సినిమా హీరోయిన్లు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో బాలకృష్ణ అభిమానులు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. టిడిపి నాయకులు కూడా ఎక్కువ మంది హాజరు కావడం విశేషం. రాష్ట్ర మంత్రి సవిత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, హిందూపురం ఎంపి బి.కె.పార్థసారధి, ఎ మ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూరరెడ్డి, బండారు శ్రావణిశ్రీ, మాజీ మేయర్ స్వరూప, టిడిపి జిల్లా మహిళా నేత విశాలాక్షి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాబిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి ప్రత్యేకంగా నందమూరి బాలకృష్ణ పరిచయం చేశారు.

# దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో ట్రైనింగ్‌కు దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ, జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉంగుటూరు మండలం బాదంపూడి లో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో ట్రైనింగ్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.135వ బ్యాచ్‌లో శిక్షణ పొందుటకు అభ్యర్థులు 19 ఫిబ్రవరి, 2025 వ తేదీలోగా వారి దరఖాస్తులను మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లాకు పంపాల్సిందిగా ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీ కే.ఎస్.వి.నాగలింగచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.. 5వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాధాన్యత, తెలుగులో చదవడం, రాయడం తెలిసిన వారికి అవకాశం ఇవ్వబడును. 18 సంవత్సరములు నుండి 30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు.. అర్హతలు పై ఎంపిక కమిటీ ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవము సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరిచి పంపవలసిందిగా కోరుచున్నారు. ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని వారికి, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకము నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు.. ఉపకార వేతనము లేకుండా, ఇందులో చేరడానికి 20 సీట్లు అందుబాటులో కలవు.. 20.02.2025 ఉదయం 11.00 గంటలకు ఇంటర్వ్యూలను, మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో జరుగును. ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు కార్యాలయం నోటీసు బోర్డు లో ఉంచుతారన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులకు 01.03.2025 నుండి 31.05.2025 వరకు నిర్వహించబడును.. శిక్షణా కాలంలో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లలో చేపలు పెంపకము గురించి భోదన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వబడును. అభ్యర్థి బయోడేటాలను స్వదస్తూరీ గాని, టైప్ చేసి గాని ధరకాస్తులు 19.02.2025 వ తేదీ లోగా ఈ కార్యాలయమునకు చేరవలయును. సదరు ధరఖాస్తు ఫారము సంబంధిత జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏలూరు లేదా మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో లబించును. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు విధిగా తీసుకురావలెను. ఇతర వివరములకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి (సెల్ నెం. 9573337484) మత్స్యశాఖ అధికారి, బాదంపూడి 1 (సెల్ నెం. 7286993033), మత్స్యశాఖ అధికారి, బాదంపూడి 2 (సెల్ నెం. 9492337469) వారిని కార్యాలయము పనివేళల్లో సంప్రదించాల్సిందిగా ఆ ప్రకటనలో ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీ కే.ఎస్.వి.నాగలింగచార్యులు ఆ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రధానార్చకులు అలంకరణ బ్రమ్మా శివైక్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 22, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ప్రధానార్చకులు అలంకార బ్రమ్మా శ్రీ లింగంభొట్ల బద్రీనాద్ శివైక్యం చెందారు. అమ్మవారిని కీలకంగా దేవినవరాత్రి ఉత్సవాల్లో పలు అవతారాల్లో పలు దేవీ మూర్తులుగా అలంకరించడంలోను దేవీ రూపములను దర్శింపచేయగల అలంకార బ్రమ్మా పెద్ద వయస్సు కారణమున బుధవారం ఉదయం గుండెపోటు వలన శివ సాయుజ్యం చేరడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# 24న పరిటాల రవి 20వ వర్ధంతికి సిద్ధమవుతున్న వెంకటాపురం

**అనంతపురం, జనవరి 22, (ప్రభాతవార్త బ్యూరో)**మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురం సిద్ధమవుతోంది. సరిగ్గా 20ఏళ్ల క్రితం, 2005 జనవరి 24వ తేదీన ఆయన అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద శత్రువుల చేతిలో నేలకొరిగారు. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 24వ తేదిన వర్ధంతి కార్యక్రమం వెంకటాపురంలో నిర్వహిస్తున్నారు. వేలాదిగా పరిటాల అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ వర్ధంతికి హాజరవుతుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ ముఖ్యనాయకులు, ఇతర ప్రముఖులు ఈవర్ధంతి కార్యక్రమానికి వస్తుంటారు. ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా జనం వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవి తనయుడు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్వయంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని కీలక నాయకులంతా ఇవాళ వెంకటాపురం తరలివెళ్లారు. భారీగా వచ్చే అభిమానుల కోసం ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్నదానిపై సునీత, శ్రీరామ్ తో చర్చించారు.

మరోవైపు పోలీసు అధికారులు కూడా వెంకటాపురంలో ఈ ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి, వాహనాల పార్కింగ్,

వీఐపీల రాక తదితర అంశాల గురించి సునీత, శ్రీరామ్ తో చర్చించారు. ఐదురోజుల ముందు నుంచే వెంకటాపురంలో హడావుడి మొదలైంది.

# డి.సి.ఎం డిమాండ్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన లోకేష్

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు అనేక మంత్రిత్వశాఖలను అప్పగించారని,వాటిపైనే తన గురి ఉందని ఎపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు.ఆయనను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రి చేయాలంటూ వరుసబెట్టి తెలుగుదేశం నేతలు పబ్లిక్ సమావేశాల్లో, సామాజిక మాధ్యమాల్లో డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ అంశం జనసేనపై తీవ్రంగా స్పందించింది.లోకేష్‌కు డీ.సీఎం ఇవ్వడం తమ అభ్యంతరం లేదని,.పవన్ సీఎంగా చూడాలనుకుంటున్నామని జనసేన నాయకులు తమ పరిధిలో వ్యాఖ్యానించారు.దీంతో ఈ అంశం వివాదాస్పదం కావడంతో టీడీపీ అధిష్ఠానం కన్నెర్ర చేసింది.

# అమరావతి ఉద్యమ వీరుడినంటూ గూండాగిరి చేస్తే ఊరుకోం

## - ఎమ్మెల్యే కొలికపూడిపై మాజీమంత్రి నాగార్జున ఫైర్

**ఎ కొండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం విషయంలో జోక్యం చేసుకుని ఒక గిరిజన కుటుంబం భూక్యా కృష్ణ భార్య చంటిపై దాడిచేసి బూటు కాలుతో తన్ని నానా దుర్భాషలాడుతూ వారి కుటుంబంపై దాడిచేసి గాయపర్చడం అవమానభారంతో భూక్యా చంటి అనే గిరిజన మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం ఎమ్మెల్యే గూండాగారికి నిదర్శనమని ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాజీ మంత్రి మేరుగ నాగార్జున బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తీరును తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ గిరిజన కుటుంబంపై దాడిచేసి క్రమశిక్షణ సంఘం ముందు దాడి చేసిన విషయాన్ని ప్రస్తావించకుండా చంద్రబాబుపై నీళ్లబాటిళ్ల దాడి మాజీ మంత్రి కెఎస్ జవహర్‌పై దాడి మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్‌పై ఈ గిరిజన కుటుంబం దాడి చేసిందని చెప్పడం హాస్యస్పదంగా ఉందని ఈ గిరిజన కుటుంబం ఏనాడు దాడికి పాల్పడలేదని కాని ఎమ్మెల్యే ఈ గిరిజన కుటుంబంపై దాడి చేయటమే గాక సోషల్ మీడియా విషయాన్ని వక్రీకరించిందని చెప్పడం తన రాజకీయ అజ్ఞానానికి అనైతికతకు నిదర్శనమని అవినాష్ నాగార్జున విమర్శించారు. ఈ ఎమ్మెల్యే రాజకీయ వ్యవహార శైలి మార్చుకోకుండా అమరావతి ఉద్యమం ప్రజలపై గూండాగిరి ముఖ్యంగా దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై ప్రదర్శిస్తే రాబోయే రోజుల్లో గట్టిగా తిన బుద్ది చెప్పటానికి వైసిపి అధినేత మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీ కేడర్ ఆయా బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటామని గిరిజన బాధిత కుటుంబానికి వీరు భరోసా కల్పించి ధైర్యం చెప్పారు.

ఈ పార్టీ శ్రేణుల రాకతో తిరువూరు నియోజకవర్గంలో తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాల పార్టీశ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.





ఎమ్మెల్యే దాడిలో గాయపడ్డ గిరిజన మహిళకు పరామర్శ, అవినాష్ నాగార్జున పార్టీ శ్రేణుల రాక

# ప్రభుత్వ లాంఛనాలతో వీర జవాన్‌కు అంత్యక్రియలు

## - ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొంటుంది: కలెక్టర్ సుమిత్‌కుమార్



కార్తీక్ మృతదేహంకు ఆర్మీ అధికారుల గౌరవ వందనం

**చిత్తూరు(బంగారుపాళ్యం), జనవరి 22 ప్రభాతవార్త:** భాతరమాత రక్షణ కోసం ప్రాణాలు ఒడ్డిన వీర జవాన్ కార్తీక్ బుధవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆదివారం జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని నార్త్ జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదులకు భద్రతా దళాలకు జరిగిన పోరులో భారత సైనికుడు కార్తీక్ వీర మరణం పొందారు. కార్తీక్ స్వస్థలం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ఎగువ రాగిమానుపెంట. గ్రామానికి చెందిన వరదరాజులు, సెల్వీల రెండవ కుమారుడు కార్తీక్ 2017లో ఇండియన్ ఆర్మీలో చేరాడు. అప్పటి నుండి దేశ సేవ చేస్తూ ఉన్న కార్తీక్ ఆదివారం ఉగ్రమూకల దాడికి బలయ్యాడు. కార్తీక్ మృతదేహం బుధవారం తెల్లవారుజామున స్వగ్రామం రాగిమానుపెంట గ్రామం చేరుకుంది. అప్పటికే గ్రామస్తులు, పలువురు యువత కార్తీక్ మృతదేహానికి కన్నీటి స్వాగతం పలికారు. సాయంత్రం వారికి చెందిన మామిడి తోటలో కార్తీక్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన భారత సైనిక విభాగ అధికారులు, సిబ్బంది కార్తీక్ మృతదేహంకు గౌరవ వందనం చేశారు. అంతకు ముందు కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, చిత్తూరు మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాష్ కార్తీక్ మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దావోస్ పర్యటన నుండి తిరిగి వచ్చిన అనంతరం ఆర్థిక పరంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. 5 ఎకరాల సాగు భూమి, 5 సెంట్ల ఇంటి స్థలం కార్తీక్ అన్న రాజేష్‌కు ప్రభుత్వ పరంగా ఉద్యోగం అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తన వంతు సహాయంగా జవాన్ కార్తీక్ తండ్రి వరదరాజులుకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు.

# తిరుపతిలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయండి

## - టెమాసెక్ హోల్డింగ్స్ భారత్ హెడ్ రవి లంబాను కోరిన మంత్రి నారాలోకేష్



**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ పర్యటనలో భాగంగా టెమాసెక్ హోల్డింగ్స్ భారత్ హెడ్ రవి లాంబాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెమాసెక్ గ్రూప్ అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా పారిశ్రామిక పార్కులు,డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ,తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు,పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ఈఐటీ విధానంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువల్ ఎనర్జీ,గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ,తిరుపతిలో సెమాటెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు,డేటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. పవర్ ట్రాన్స్‌మిషన్‌ను బలోపేతం చేయడం,గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం,బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నట్లు రవి లాంబా వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ట్రాఫిక్ జాం కారణంగా కాంగ్రెస్ సెంటర్‌లో భేటీకి మంత్రి లోకేష్ కాలినడకన వెళ్లారు.

# జరజాపుపేటలో ఫిబ్రవరి 20,21,22 తేదీల్లో నాటక పరిషత్

## డిసిసిబి మాజీ వైస్ ఛైర్మన్ చనమల్లు వెల్లడి

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జనవరి 22 :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఫిబ్రవరి 20 నుంచి మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో శ్రీ ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పోటీలు నిర్వహించనున్నట్లు పోటీల నిర్వహణ కమిటి కన్వీనర్,డిసిసిబి మాజీ వైస్ ఛైర్మన్, జనసేన పార్టీ నాయకుడు చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. జరజాపుపేటలోని శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాటక పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను జరజాపుపేట గ్రామ పెద్దలతో కలిసి చనమల్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 20వ తేదీన రాత్రి 7 గంటలకు కళాంజలి (హైదరాబాద్) కళాకారులు "రైతే రాజు" నాటికను, 8.30 గంటలకు శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్(కాకినాడ) కళాకారులు"ఎడారిలో వాన చినుకు" నాటికను ప్రదర్శిస్తారని తెలిపారు. 21న రాత్రి 7 గంటలకు శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం (బొరివంక, శ్రీకాకుళం జిల్లా)కళాకారులు "కొత్త పరిమళం" నాటికను,రాత్రి 8.30 గంటలకు విజయనగరానికి చెందిన సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) కళాకారులు "దేవరాగం" నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. 22న రాత్రి 7 గంటలకు కరీంనగర్‌కు చెందిన చైతన్య కళా భారతి కళాకారులు "చీకటి పువ్వు" నాటికను, రాత్రి 8.30 గంటలకు తెలుగు కళాసమితి (విశాఖపట్నం) కళాకారులు "నిశ్శబ్ధమా నీ ఖరీదెంత?' నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా, ఉత్తమ నటుడుగా, నాటిక పోటీల న్యాయ నిర్ణేతగా ఎన్నోసార్లు అవార్డులు అందుకున్న స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారి పేరిట ఈ నాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీలు ప్రతి రోజు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయని, జరజాపుపేటకు చెందిన నేషనల్ ఆర్ట్స్ సమాజ్, నేషనల్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌ల నిర్వహణలో గ్రామస్తుల సహకారంతో శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపం ఆవరణలో జరుగుతాయని చనమల్లు వివరించారు.

### తిరుమలలో అనుమతి లేకుండా శారదా పీఠం భవనం :హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్త ప్రతినిధి:** అనుమతుల్లేకుండా చేపట్టిన నిర్మాణాలను ఉపేక్షించడానికి వీల్లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తిరుమల లోని శారదాపీఠం భవన నిర్మాణం విషయంలో ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ భవనం కూల్చివేతకు ఆదేశాలిస్తామని తెలిపింది. తిరుమలలో ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ప్రశ్నించింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపితే ఏం జరుగుతుందో ఈ కేసు ఉదాహరణ కావాలని పేర్కొంది. విశాఖ శారదాపీఠం తిరుమలలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నప్పటికీ టిటిడి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తిరుమల క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు,న్యాయవాది తుమ్మా ఓంకార్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. గతంలో ఈ పిటీషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు భవన నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. ఈ పిల్‌పై మరోసారి విచారణ జరిగింది. శారదాపీఠం భవనాన్ని సీజ్ చేస్తూ టిటిడి బోర్డు తీర్మానం చేసిందని పిటీషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. బిల్డింగ్ ప్లాన్ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతకు ఆదేశాలిస్తామని పేర్కొంది. కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని శారదాపీఠం తరపు న్యాయవాది అభ్యర్థించగా అందుకు అనుమతిస్తూ తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

### రాజధాని అమరావతి ఔటర్ రింగురోడ్డు నిర్మాణంలో కొన్ని మార్పులు

**విజయవాడ.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ఔటర్ రింగురోడ్డు నిర్మాణంశంలో కొన్ని మార్పులు చోటు చేసుకోనున్నాయి.ఓఆర్ఆర్ ఎంతో కీలకం కానుంది. ఔటర్ రింగురోడ్డు పూర్తయితే సీఆర్డీఏ పరిధిలోని జిల్లాల్లో అభివృద్ధి పరుగులు పెట్టనుంది. ఇతర ప్రాంతాల నుంచి రాజధానికి వచ్చే వారికి ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఓఆర్ఆర్‌తో అన్ని రంగాలు అభివృద్ధి చెంది అమరావతితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ ప్రగతికి బాటలు పడనున్నాయి. బహు ప్రయోజనాలున్న అమరావతి ఓఆర్ఆర్ రాష్ట్రానికే గేమ్ ఛేంజర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. వైఎస్సార్సీపీ పాలనలో అటకెక్కిన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి సర్కార్ పెద్ద యజ్ఞమే చేస్తోంది. ఇప్పటికే రాజధాని నిర్మాణ ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వం అమరావతి బాహ్యవలయ రహదారి ప్రాజెక్టుపైనా ప్రత్యేక దృష్టి సారించింది. 189.4 కిలోమీటర్ల దూరంతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ సహా అన్ని ఖర్చులూ కేంద్రమే భరించనుంది.

# మహాబోధి ఆలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ఆధ్యాత్మిక పర్యటన

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు., సతీమణి పద్మావతి., ఉప స్పీకర్ కె. రఘు రామ కృష్ణ రాజు , సతీమణి బీహార్ రాష్ట్రంలోని ప్రసిద్ధ బోధ్ గయా ప్రాంతాన్ని సందర్శించారు. ప్రపంచప్రసిద్ధ మహాబోధి ఆలయం ప్రాంగణంలో పర్యటించి, దైవిక ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.మహాబోధి ఆలయం బుద్ధిజం చరిత్రలో అత్యంత ప్రధానమైన ప్రదేశంగా భావించబడుతుంది. ఈ ప్రాంతంలోనే భగవంతుడు బుద్ధుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందారు. ఈ వృక్షం బుద్ధిజం ఉద్భవానికి చిహ్నంగా నిలుస్తోంది. మహాబోధి ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు బోధి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శాంతి, ఆనందం కలిగించే ఆధ్యాత్మికతను అనుభవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మహాబోధి ఆలయం వంటి ప్రదేశాలు భారత దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నాయి. ఇక్కడి వాతావరణం మనసుకు అమితానందాన్ని అందిస్తుంద"ని తెలిపారు. బోధి వృక్షం కింద కొన్ని క్షణాలు గడిపి శాంతియుతమైన ధ్యానాన్ని అనుభవించారు. మహాబోధి ఆలయం ప్రాముఖ్యతను గురించి తెలుసుకుంటూ ఆధ్యాత్మిక చింతనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ కూడా ఉన్నారు.



# రాజకీయ కారణాలతోనే ఐ అండ్ పిఆర్ పూర్వపు కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై కేసు

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ కారణాలతో సమాచార, పౌరసంబంధాల శాఖ పూర్వపు కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై కేసు నమోదుచేశారని ఆయన తరపు న్యాయవాది మహేశ్వరరెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. కమిషనర్ హోదాలో ఆయన తీసుకున్న నిర్ణయాలకు నేరపూర్వక దుష్ప్రవర్తనను ఆపాదించడానికి వీల్లేదు. చట్ట నిబంధనలకు విరుద్ధంగా నిర్ణ యాలు తీసుకొని ఉంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప క్రిమినల్ చర్యలు వద్దన్నారు.



## తిప్పల దేవన్ రెడ్డికి
# ఘన సన్మానం

వైసిపి కార్యకర్తల్లో నూతనోత్సాహం

కార్యకర్తలే వైసిపి బలమన్న దేవన్ రెడ్డి

తరువాయి 8లో..



## ఏపీలో పర్యాటక రంగాన్ని
# మరింత అభివృద్ధి చేస్తాం..

### ఏ.పి.టి.డి.సి వైస్ చైర్మన్ అమ్రపాలి వెల్లడి



విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించడానికి విశాఖలో ఏర్పాటు చేసిన సదస్సు ఎంతగానో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి

తరువాయి 8లో..



## 'మహాబోధి'ని సందర్శించిన
# స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:
రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు, డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణ రాజు దంపతులు బీహార్ లోని ప్రసిద్ధ బోధ్ గయా ప్రాంతాన్ని సందర్శించారు.

తరువాయి 8లో..









## అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన గంటా
### నాణ్యత పెంచాలని సూచన

తరువాయి 8లో..



## గీతంలో పుస్తక ప్రదర్శన

తరువాయి 8లో..



## వీఎమ్ఆర్డీఏ పార్కులో షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్

తరువాయి 8లో..



## ఎంవీడీఎమ్ స్కూల్‌లో సోలార్ ప్యానెల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- మిగతా 8 లో..



## ఆర్ఈసిఎస్ పర్సన్ ఇంచార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

- మిగతా 8 లో..

# ఆపరేషన్ షార్జా..

- ఉద్యోగాల పేరుతో మోసం
- దుబాయ్‌లో చిక్కుకున్న బాధితులు
- సమాచారం తెలుసుకొని రంగంలో దిగిన సిపి
- విమాన ఖర్చులు భరించి బాధితులను విశాఖకు తీసుకువచ్చిన పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి



విశాఖపట్నం,జనవరి 22, ప్రభాతవార్త:
దుబాయిలో ఉద్యోగాల ఇప్పిస్తానని నమ్మించి ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఐదుగురి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సొమ్ము తీసుకుని మోసం చేసిన వైనం ఇది. దుబాయ్ వెళ్లిన తర్వాత ఆ ఐదుగురు వ్యక్తులకు ఎటువంటి ఉద్యోగం లేదని తెలియడంతో తమ మోసపోయామని తెలుసుకున్నారు. గత కొద్ది నెలలుగా దుబాయిలో చిక్కుకున్న బాధితులు విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రతబగ్చి కి సమాచారం అందించటం ఆయన వెంటనే స్పందించి విమాన ఖర్చులు ఏర్పాటు చేసి ఐదుగురు బాధితులను దుబాయ్ నుంచి విశాఖకు రప్పించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలుపర్తి లక్ష్మీ నారాయణ, గార రాజేష్, పైల రామస్వామి, కాళ్ల వెంకట్రావు, గెద్దాడ లోకేష్ ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్నారు. సంవత్సరం కిందట వారు గాజువాక లోని శ్రీనగర్ లో ఉన్న విశాఖ వెల్డింగ్ ఇనిస్టిట్యూట్‌ని సంప్రదించి, వెల్డింగ్ పనులు చేయడంలో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది అక్టోబర్ నెలలో ఏజెంట్గా చెప్పుకున్న దుర్గారావు అలియాస్ ప్రసాద్, చందు ఆటోనగర్ లోని మణికంఠ వెల్డింగ్ ఇనిస్టిట్యూట్ యాజమాన్యాన్ని సంప్రదించి, దుబాయ్ లోని షార్జాలో క్వాలిటీ ఇంటర్నేషనల్ కంపెనీలో ఉద్యోగాలు ఉన్నాయని నమ్మబలికారు. ఈ విషయం తెలుసుకున్న పై ఐదుగురు వ్యక్తులు దుబాయ్‌లో పనిచేయడానికి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూలు, వైద్య పరీక్షలు పూర్తయ్యాయని ఈ ఐదుగురికి సదరు కంపెనీలో ఉద్యోగాలు వచ్చాయని దళారులు నమ్మబలికారు. దీంతో గత ఏడాది నవంబర్ 12వ

తరువాయి 8లో..

## జువనల్ హోమ్‌లో..
# కలకలం

- గోడదూకి బయటకు వచ్చిన బాలికలు
- లోపల నరకం చూపిస్తున్నారు ఆవేదన
- స్పందించిన హోంమంత్రి అనిత
- బాలికల ఆరోపణపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్కి ఆదేశం
- ఘటనపై వివరణ ఇచ్చిన హెూం సూపరిండెంట్

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:
ఆరిలోవ జువనల్ హెూమ్స్ నుంచి రోడ్లపైకి బాలికలు వచ్చారన్న వార్త కలకలం సృష్టించింది. హెూం గోడ దూకి బయటకు వచ్చిన బాలికలు తమకి లోపల నరకం చూపిస్తున్నారని బాలికలు ఆవేదన వ్యక్తం చేయడం చర్చనియాంశంగా మారింది. తమకు నిద్ర మాత్రలు ఇచ్చి నిర్జీవులుగా చేస్తున్నారని వారు ఆరోపించారు. తాము తమ తల్లిదండ్రులతో ఇంటికి వెళ్లిపోతాం... విడిచిపెట్టండి అంటూ బాలికలు రోదించారు. ఈ విషయం తెలుసుకున్న హెూం మంత్రి అనిత జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మహిళా పోలీస్ అధికారి, తహశీల్దార్ నేతృత్వంలో బాలికలతో మాట్లాడి,పూర్తి వివరాలు తెలుసుకొని వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆరోపణలు వాస్తవమే

తరువాయి 8లో..



## జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు..

2 లో..

# చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ

### ఎంపీ శ్రీభరత్ వెల్లడి - కాపులుప్పాడలో సరస్సుల పునరుద్ధరణ ప్రాజెక్టు ప్రారంభంలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



భీమిలి, జనవరి22, ప్రభాతవార్త:
విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ బుధవారం కాపులుప్పాడలో చెరువుల పునరుద్ధరణ ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ గారు, వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ గారుపాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును వీఎంఆర్డీఏ, ధన్ ఫౌండేషన్ రెడింగ్టన్ ఫౌండేషన్ సంయుక్తంగా చేపట్టాయి. కాపులుప్పాడలో గొలుసుకట్టు చెరువులు పేరుతో ప్రసిద్ధిచెందిన పోతినవారి చెరువు, బాడ చెరువు, కంబాల చెరువు, బరువ చెరువులను పునరుద్ధరిస్తున్నారు. ప్రధాన పనుల్లో భాగంగా చెరువులలో మట్టిని తొలగించడం, ఒడ్డులను బలపరచడం, రాకపోక మార్గాలను మెరుగుపరచడం, ఆక్రమణలను

తరువాయి 8లో..



## 68వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక,జనవరి 22,ప్రభాతవార్త:
జీవీఎంసీ 68వ వార్డ్‌లో ఒకోటి ఇరవై ఏడు లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, 69లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ శ్రీకారం చుట్టారుజ

## సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధిపథంలో
# ముందుకు తీసుకువెళ్దాం

- జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేబాధ్యత అధికారులపై ఉంది
- మంజూరైన పనులు గ్రౌండింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- జిల్లాలో గుంతల మరమ్మత్తు పనులు జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలి
- జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర



అనకాపల్లి, జనవరి 22, ప్రభాత వార్త
అనకాపల్లి జిల్లాను విశాఖపట్నం జిల్లాతో సమానంగా అభివృద్ధిలో నిలిపేందుకు అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర,అబ్కారి, భూగర్భగానుల శాఖ మంత్రి, అనకాపల్లి జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో

తరువాయి 8లో..



## మృతుని కుటుంబానికి ఇన్సూరెన్స్ సొమ్ము అందించిన ఎస్‌బిఐ

8 లో..




# తిప్పల దేవన్ రెడ్డికి ఘన సన్మానం

## వైసిపి కార్యకర్తల్లో నూతనోత్సాహం

## కార్యకర్తలే వైసిపి బలమన్న దేవన్ రెడ్డి

**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గాజువాక నియోజకవర్గం నూతన సమన్వయకర్తగా నిబతులైన తిప్పల దేవన్ రెడ్డి ని 65వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డిని వార్డు నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దేవన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు వైఎస్ జగన్ సువర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దారని ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన ఏ హామీలు కూడా నెరవేర్చలేదని తెలిపారు. నాయకులు పార్టీ మారినప్పటికీ, కార్యకర్తలు వైసీపీ తోనే ఉన్నారని ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తని కాపాడుకునే బాధ్యత నాది అని దేవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 64వ వార్డ్ ఇన్చార్జి ధర్మాల శ్రీను, వార్డు సీనియర్ నాయకులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను ఇరోతి గణేష్, మంగు నాయుడు, జుత్తు లక్ష్మి, కోలాంటి దేవి, జానా సతీష్, తారక్, విగ్నేష్ ,అనిల్ ,ఆర్మీ రాజు, కొండలరావు, భూలోక, ధన రెడ్డి ,రాంబాబు, సంపత్,కొన మణికంఠ, పోలిస్ శ్రీను,తేజ,శ్రీను,నవీన్,రాజేష్,కనక,మూర్తి,కల్యాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'మహాబోధి'ని సందర్శించిన

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రపంచప్రసిద్ధ మహాబోధి ఆలయం ప్రాంగణంలో పర్యటించి, దైవిక ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు బోధి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శాంతి, ఆనందం కలిగించే ఆధ్యాత్మికతను అనుభవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాబోధి ఆలయం వంటి ప్రదేశాలు భారత దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నాయి. ఇక్కడి వాతావరణం మనసుకు అమితానందాన్ని అందిస్తుందని తెలిపారు. బోధి వృక్షం కింద కొన్ని క్షణాలు గడిపి శాంతియుతమైన ధ్యానాన్ని అనుభవించామని తెలిపారు.

## అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన గంటా

## నాణ్యత పెంచాలని సూచన

**మధురవాడ, జనవరి 22: ప్రభాతవార్త:**

స్థానిక ఐదవ వార్డులోని అన్న క్యాంటీన్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజూ మధ్యాహ్నం, రాత్రి ఎంతమంది భోజనం చేస్తున్నారనే రికార్డును పరిశీలించారు. మధ్యాహ్నం 350 మంది, రాత్రి 200 మంది సగటున వస్తున్నారని సూపర్ వైజర్ చెప్పారు. డిమాండ్ లేనప్పుడు మిగిలిపోయిన ఆహార పదార్థాలు ఏం చేస్తారనేది ఆరా తీశారు. మిగతా ప్రాంతాల్లో ఆహార పదార్థాల అవసరాలను తెలుసుకుని వాటిని అక్కడకు పంపుతామని క్యాంటీన్ ఉద్యోగులు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు తెలుసుకోవడానికి క్యాంటీన్ లో మధ్యాహ్న భోజనం తిన్నారు. అన్నం సరిగా ఉడకలేదని, భవిష్యత్ ఇలాంటి ఫిర్యాదు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూపర్ వైజర్ ను హెచ్చరించారు. భోజనం చేస్తున్న ప్రజలతో నాణ్యత గురించి కొంతసేపు మాట్లాడారు. సాధారణంగా అన్న క్యాంటీన్ లో భోజనం బాగానే ఉంటుందని, ఈరోజు మాత్రం అన్నం పూర్తిగా ఉడకలేదని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం క్యాంటీన్ ఉద్యోగులు తమ సమస్యలను గంటా దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, బోయి వెంకట రమణ, నమ్మి రవి, రాముడునాయుడు, గుప్తా, రమణ పాల్గొన్నారు.

# గీతంలో పుస్తక ప్రదర్శన

**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:**

సాంకేతికంగా ఎంత అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత చిరకాలం ఉంటుందని ముఖ్యంగా విద్యార్థి దశలో పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళుతుందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పేర్కొన్నారు. గీతం నాలెడ్జి రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన పుస్తక ప్రదర్శనను ఆయన బుధవారం తేది:22%-01-%2025న ప్రారంభించారు. విద్యార్థులలో పఠనాసక్తిని పెంచడానికి పుస్తక ప్రదర్శన దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం గ్రంథాలయ డైరెక్టర్ డాక్టర్ ఎస్.పి.ఎ. బాలసుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు ఉపయోగపడేలా దేశంలోని ప్రముఖ ప్రచురణకర్తలతో రెండు రోజుల పాటు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన కనబడుతోందని ఇక పై ఏటా ఇలాంటి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేస్తామని తెలిపారు. గీతం గ్రంథాలయ అధికారి డాక్టర్ శివ ప్రసాద్ పాండా ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా ఈ పుస్తక ప్రదర్శనలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, కంప్యూటర్ సైన్స్, మేనేజ్మెంట్, వైద్య రంగాలకు చెందిన గ్రంథాలను అందుబాటులో ఉంచారు. తాము చదువుతున్న కోర్సులలో నూతన అంశాలపై గ్రంథాలను సహితం పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## వీఎమ్ఆర్డిఏ పార్కుల్లో షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్

**పెద్ద ఎత్తున మొక్కలు నాటిన కలెక్టర్, వీఎంఆర్డిఏ ఛైర్మన్**

**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:**

స్థానిక వీఎంఆర్డిఏ పార్క్ లో వీఎమ్ఆర్డిఏ, ధాన్ ఫౌండేషన్ రెడింగ్టన్ సంయుక్త నిర్వహణలో షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకృతి వైపరీత్యాల తట్టుకొని నిలిచే విధముగా సుమారు 1200 వివిధ ముఖ్యమైన 6 రకాల మొక్కలను 1.5 ఎకరాల విస్తీర్ణంలో నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు హరేంధిర ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు వీఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ముఖ్యోద్దేశం సైక్లోన్లు, తుఫానులు, ఉప్పెనలు సంభవించినప్పుడు తీర ప్రాంత ఇసుక తిన్నెలు కోతకు గురికాకుండా, తీవ్ర గాలులు వీచినప్పుడు ప్రకృతి సహజ సిద్ధమైన కవచంగా వ్యవహరిస్తుందని అన్నారు. అన్ని, ప్రాణ నష్టాలు జరగకుండా ఈ చెట్లు అడ్డుకుంటాయని తెలియజేశారు. వెలగపూడి మాట్లాడుతూ పర్యావరణ వ్యవస్థలు, ఆవాసాలకు దెబ్బతినకుండా జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం అంతేకాకుండా గాలి నీటి నాణ్యత పెంపొందించడం వంటి ఎన్నో ఉపయుక్తమైన ప్రక్రియలు ఈ మొక్కలలో ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా పక్షులే ఉన్న జాలారిపేటకు ఈ ప్లాంటేషన్ వల్ల లబ్ధి చేకూరుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా విశాఖపట్నంలో గ్రీన్ కవర్ పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు. మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ నాటిన మొక్కలను స్వయం సేవక సంఘాలకు సంరక్షించే బాధ్యతను అప్పగించామని తెలియజేశారు.

## ఆర్ఈసిఎస్ పర్సన్ ఇంచార్జ్‌గా బాధ్యతలు

## స్వీకరించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, జనవరి 22, ప్రభాత వార్త :**

గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ ఈ సి ఎస్ ) లిమిటెడ్ కశింకోట పర్సన్ ఇంచార్జ్ గా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీ విజయ కృష్ణన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనర్ ఫర్ కోఆపరేషన్ %ఒ% రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ శాఖ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం అనకాపల్లి జిల్లా కలెక్టర్లను అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ ఈ సి ఎస్ ), కసింకోటకు అధికారక పర్సన్-ఇన్-చార్జిగా నియమిస్తూ వ్యవసాయం %ఒ% సహకార శాఖ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం.శ్యామల, అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్.ఈ.సి.ఎస్) ప్రాజెక్ట్ ఇంజనీర్ జి. ప్రసాద రావు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి

## ఇన్సూరెన్స్ సొమ్ము అందించిన ఎస్‌బిఐ

**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:**

ఎస్బిఐ లో హోమ్ లోన్ తీసుకొని కొద్ది రోజులకే మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 96 లక్షలు ఇన్సూరెన్స్ సొమ్మును ఎస్బిఐ హోమ్ లోన్ సెంటర్ 2 ఏజీఎం ఎస్ . కామాక్షి ప్రసాద్ , చీఫ్ మేనేజర్ జీవన్ కుమార్ అందజేశారు. పెందుర్తిలో నివాసముంటున్న ఎల్లపు. స్వామి శేఖర్ స్టేట్ బ్యాంకులో సొంత ఇల్లు కొనుక్కునేందుకు లోన్ తీసుకున్నారు. లోన్ తీసుకున్న సమయంలో బ్యాంకు సిబ్బంది సూచనల మేరకు సురక్ష ఇన్సూరెన్స్ కూడా ఆయన చేయించుకున్నారు. . అయితే లోన్ తీసుకున్న నాలుగు నెలలకే ప్రమాదవశాత్తు ఆయన మృతి చెందడంతో సుమారు 96 లక్షలు లోన్ అమౌంట్ ను ఇన్సూరెన్స్ ద్వారా బాధిత కుటుంబానికి బ్యాంకు వారు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి శేఖర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బ్యాంకు వారు ఎంతో సహాయం చేశారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం..

అన్నారు. స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి వివిధ ఏజెన్సీలు, టూరిస్టులతో ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరం ఇంటరాక్టివ్ సెషన్ బుధవారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమ్రపాలి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ సెషన్ ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరమ్ వాటాదారులతో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉందని ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరమ్ ప్రెసిడెంట్ కె విజయ్ మోహన్, సెక్రటరీ ఎంవి పవన్ కార్తీక్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ప్రశాంత్, వరుణ్ గ్రూప్ చైర్మన్ వి ప్రభు కిషోర్, దస్పల్లా హోటల్స్ చైర్మన్ కె రాఘవేంద్రరావు వంటి ప్రముఖ పరిశ్రమల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టూరిజం ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో హోటళ్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పర్యాటక అభివృద్ధికి అవకాశాలను అన్వేషించడంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ విజయ్ మోహన్ మాట్లాడుతూ పర్యాటక రంగానికి రాష్ట్రంలో చాలా అవకాశాలు ఉన్నాయని, దీనిపై చర్చించేందుకు ఆమ్రపాలి ముందుకు రావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## ఎంవీడీఎమ్ స్కూల్ లోసోలార్ ప్యానెల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**రూ.4లక్షలతో వేదాంత కంపెనీ ఆధ్వర్యంలో సోలార్ ప్యానెల్ ఏర్పాటు**

**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:**

స్థానిక 39వ వార్డు పరిధిలోని లక్ష్మీ టాకీస్ వద్ద వున్న ఎంవిడియం హైస్కూల్ స్కూల్లో వేదాంత విజీపీఎల్ పోర్ట్ సహకారంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చొరవ మేరకు 4 లక్షల తో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ బుధవారం ప్రారంభించారు. స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించి , తక్షణ సమయంలో సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయడం పట్ల స్కూల్ యాజమాన్యం, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు . కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వేదాంత కంపెనీ యాజమాన్యం సామాజిక బాధ్యతగా దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగ్గ విషయమే ఈ సందర్భంగా తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో ఉన్న కళాశాల, మిగిలిన పాఠశాలలో కూడా పలు కార్యక్రమాలు చేపట్టాలని సీఈఓ సతీష్ ని వంశీ కోరారు. ఈ సందర్భంగా వేదాంత సీఈవో సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు నిరంతరం తమ వద్దకు సౌత్ నియోజకవర్గ అభివృద్ధిలో పాల్గొనాలని, పలు స్కూలుతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు చేపట్టాలని పదేపదే సార్లు మా దృష్టి తీసుకు వస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు దక్షిణ నియోజకవర్గం లో సామాజిక విధిగా చేపడతామని వేదంతా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాధిక్, జనసేన పార్టీ సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ షార్జా..

తేదీన ఇక్కడి నుంచి బయలుదేరి షార్జాలోని క్వాలిటీ ఇంటర్నేషనల్ కంపెనీలో చేరారు. అయితే ఏజెంట్లు ఆఫర్ చేసిన విధంగా వారికి దొరకలేదు. దీంతో మోసపోయామని వారు లబోదిబోమన్నారు. కొద్దిరోజులు వారి వద్ద ఉన్న డబ్బుతో అక్కడే జీవించి, అక్కడ జీవించే మార్గం లేకపోవడంతో వారు విశాఖ నగర పోలీస్ కమిషనర్ కు ఫోన్ చేసి తమ సమస్యను తెలియజేసారు. వెంటనే విశాఖపట్నం నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బగ్చి ఇమిగ్రేషన్ అధికారులతో చర్చించి వారిని విశాఖకు పంపించేందుకు రంగం సిద్ధం చేశారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, సౌత్ సబ్ డివిజన్, విశాఖపట్నం సిటీ, గాజువాక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాధితులకు విమాన టిక్కెట్లు ఏర్పాటు చేయడంతో, వారు సురక్షితంగా దుబాయ్ నుండి విశాఖకు బుధవారం చేరుకున్నారు. బాధితులు బుధవారం మధ్యాహ్నం విశాఖపట్నం ఎయిర్పోర్ట్ కు చేరుకునే సమయంలో నగర పోలీస్ కమిషనర్ సీపీ శంకబ్రత బగ్చి ఎయిర్ పోర్ట్ కు స్వయంగా వెళ్లి వారిని ఇద్దని రిసీవ్ చేసుకున్నారు. దీంతో బాధితులు, వారి కుటుంబాలు సీపీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అనుమతి ఉన్న ఏజెన్సీల ద్వారానే విదేశాలకు వెళ్లాలని ఉద్యోగాలు పేరుతో మోసం చేసే ఏజెన్సీలు, ఏజెంట్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆంధ్ర యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ ద్వారా ఉత్తరాంధ్ర లో నిరుద్యోగులు..ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లాలనుకునేవారు ఏజెన్సీలు ఏజెంట్ల చేతిలో ఎలా మోసపోతున్నారో స్టడీ చేసి ప్రభుత్వం కి రిపోర్ట్ చేసే ఆలోచన చేస్తున్నామని సిపి వివరించారు.

## సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధిపథంలో

# ముందుకు తీసుకువెళ్దాం

జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన పంచాయత్ రాజ్, ద్యామ్, జిల్లా పరిషత్, గృహనిర్మాణ, రహదారులు, జలవనరులు, భూగర్భ గనుల శాఖలపై జరిగింది. ఈ సమావేశంలో, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 26 జిల్లాలలో తలసరి ఆదాయం లో గాని, రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో మన జిల్లా 12 స్థానం ఉందని, విశాఖపట్నం జిల్లా 1 వ స్థానం లో ఉందని. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని 2029 నాటికీ విశాఖ జిల్లా తో సమానంగా పోటీ పడేలా అందరం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో గుంతలు మరమ్మత్తు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, రోడ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మార్చి నెలాఖరులోగా నిధులు ఖర్చుచేయవలసి ఉన్న దృష్ట్యా అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలు రూపొందించిన దగ్గర నుండి, టెండర్లు, పనులు పూర్తి అయ్యేవరకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు, అనకాపల్లి లో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నకు భూముల సంబంధించిన నిర్వాసితులకు సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలన్నారు. జిల్లాను పారిశ్రామిక అభివృద్ధి తో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి బాటలో నిలిపేవిధంగా నియోజకవర్గ స్థాయిలో పారిశ్రామిక పార్క్ లు ఏర్పాటుచేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రతి మండలంలోను అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించేందుకు ల్యాండ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. సమిష్టి కృషితో అభివృద్ధి పథంలో అనకాపల్లి జిల్లాను అగ్రగామిగా ముందుంచేందుకు తమకు తాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. రైతాంగానికి మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పేదప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా గ్రామీణ, రోడ్లు, వంటి మౌలిక సదుపాయాలు వంటి సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె. సుభద్ర, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణ, సుందరపు విజయ కుమార్, కె ఎస్ ఎన్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జువనల్ హోమ్‌లో.. కలకలం

అయితే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై హోం సూపరింటెండెంట్ సునీత మాట్లాడుతూ బాలికలు మానసిక పరిస్థితి బాగోలేదని, వారిని పెద్దలకు అప్పగించినప్పటికీ వారి వద్ద ఉంచుకోవడం లేదని అన్నారు. పిల్లల పెద్దలు చెప్పే పరిస్థితిలో లేరని చెప్పారు. వివిధ సమస్యలు ఉన్న పిల్లలు జువనైల్ హోమ్ లో చేరుతారు. హోమ్ లో ప్రస్తుతం 60 పిల్లలు ఉన్నారు. వీరిలో ఐదుగురుతో మాత్రమే హోమ్ లో సమస్యలు ఎదురవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. రెండు రోజులు నుంచి ఐదుగురు పిల్లలు ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాన్ని ఆరిలోవ పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకువెళ్లామని ఆమె వివరించారు. ఈ ఐదుగురు పిల్లలలో నలుగురు శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లా నుంచి రాగా, ఒకరు కోర్టు ద్వారా హైదరాబాద్ నుంచి వచ్చారు. కమిటీ ద్వారా అనుమతులతో పిల్లలను విడుదల చేస్తాం. ఐదుగురు పిల్లలు ఆరోపిస్తున్నట్లు హోమ్ లో సిబ్బంది తల్లిదండ్రుల నుంచి డబ్బులు తీసుకుంటున్నట్లు మా దృష్టికి రాలేదు. ఎవరైనా తీసుకుంటున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఐదుగురు పిల్లలను ప్రస్తుతం మానసిక ఆసుపత్రికి తీసుకు వెళుతున్నామని, ఐదుగురు పిల్లలలో నలుగురు మానసిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

## ఎరుకు రెడ్డి నాయుడు, ఆదమ్మ తీర్థ మహోత్సవంలో ఎమ్మెల్యే సుందరపు..

**ఎలమంచిలి జనవరి 22 ప్రభాతవార్త:**

నియోజకవర్గం రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో లాలంవంశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ లాలం ఎరుకు రెడ్డి నాయుడు, శ్రీమతి ఆదమ్మ తీర్థ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీర్థ మహోత్సవాల్లో క్రీడా పోటీలు పెట్టడం క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా అభినందన అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు..

నివారించడం వంటి ఉన్నాయి. ఈ ప్రాజెక్టును స్థానిక రైతులు ముందడుగు వేస్తూ ఈ సీజన్‌లో తమ పంటను త్యాగం చేసి ముందుండి నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, విశాఖపట్నం వంటి తీర ప్రాంత నగరాల్లో సరస్సులను రక్షించడం, మంచినీటి మట్టాన్ని నిలుపుకోవడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సముద్రపు నీటి ప్రవేశం వల్ల నీటి వనరులు ఉప్పుగా మారుతాయి అని, వ్యవసాయ ఉత్పాదకత లోటు, పర్యావరణ నష్టం వంటి సమస్యలు ఎదురవుతాయని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టులో భాగస్వాములైన రైతులను అభినందిస్తూ, నీటి సంరక్షణలో ఈ ప్రాజెక్టు ఆదర్శవంతమైన చర్యగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ఆరిలోవ, జనవరి 22, ప్రభాతవార్త**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో స్టేషన్కు వెళ్లేందుకు వీలుగా కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంపీ శ్రీ భరత్, నగర కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం వారు చేతుల మీదుగా పూజా కార్యక్రమాలతో, వేదమంత్రాలతో కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారు 60 లక్షలు జీవిఎంసి నిధులతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ 1 అజిత వనపాల, ద్వారక ఏసీపీ అన్నపు నరసింహమూర్తి, ఆరిలోవ సిఐ హెచ్ మల్లేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరు గోవింద్, బలగ సుధాకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి...

**అగనంపూడి ప్రభాత వార్త:**

అగనంపూడి గాజువాక జాతీయ రహదారిపై టోల్గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే అగనంపూడి నుంచి గాజువాక వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా భారీ వాహనం ఢీకొనడం భార్యాభర్తలు గొర్ల మన్మధరావు అరుణ కుమారి గాజువాక ప్రాంతానికి చెందిన వీరిద్దరూ మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన లారీను స్వాధీనం చేసుకొని, మృతి దేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బి.జె.పి.అధ్యక్షుడు పరశురామరాజును కలిసిన పద్మనాభం బి.జె.పి.నాయకులు.



**పద్మనాభం, జనవరి 22, ప్రభాతవార్త :**

విశాఖ జిల్లాకు నూతనంగా ఎన్నికైన బి.జె.పి.జిల్లా అధ్యక్షుడు పరశురామరాజును బుధవారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో పద్మనాభం మండల బి.జె.పి.అధ్యక్షులు తమటపు నాగమణి,వైద్య విభాగ కన్వీనరు రూపాకుల రవికుమార్ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరశురామరాజు సహాయంతో పద్మనాభంలో అన్ని వర్గాలలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి.నాయకులు సోమేశ్వరరావు, పాలూరి కృష్ణారావు, వెంకట్రావు,శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# 80 మంది గీతం ఎంబిఎ విద్యార్థులకు ఉద్యోగాలు

**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో బుధవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు 80మంది ప్రముఖ కార్పొరేట్ సంస్థలలో కొలువులు సాధించారు. విద్యార్థులలో పలువురు రూ.11లక్షల వార్షిక వేతనంతో ప్రాంగణ నియామకాలలో ఎంపిక అయినట్లు గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజులు తెలిపారు. ప్రముఖ కార్పొరేట్ సంస్థలు డెలాయిట్, బెర్కాడియా, బివిఎమ్ సొల్యూషన్స్, ఎక్సెంచర్ విప్రో బజాజ్ ఎలక్ట్రికల్స్, టివిఎస్ మోటార్స్, ఓరాకిల్, ఎడిపి, ప్రైస్ వాటర్ కూపర్ , కాల్గేట్ పామోలివ్ , గ్రాసిమ్ తదితర సంస్థలు ఈ ప్రాంగణ నియామకాలను నిర్వహించాయిని ఆయన తెలిపారు. రానున్న రోజులలో మరికొన్ని ప్రముఖ కంపెనీలు ప్రాంగణ నియామకాలు జరపనున్నాయని తెలిపారు. విద్యార్థులకు ప్రణాళికయుతంగా శిక్షణ ఇవ్వడం కార్పొరేట్ రంగం నిపుణులతో పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు విజయం సాధించడానికి ఉపయోగపడిందని గీతం కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె వి సంధ్యారాణి తెలిపారు. కాగా విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా పి పప్పు ను అభినందించారు.


కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I, డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

| లోన్ అకౌంట్ & లోన్ సౌకర్యం | లోన్ మంజూరు తేదీ & మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్, అకౌంట్ నెం. 0894619000253 | 19-01-2018 & రూ.21,00,000.00/- | రూ. 23,56,947.46/- | 9.35% |

తనఖా / తాకట్టు పెట్టిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు

తేదీ: 20-01-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు



అనకాపల్లి, జనవరి 22, ప్రభాతవార్త

గవరపాలెంలో వేంచేసియున్న శ్రీ గౌరీపరమే శ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద ఉత్సవకమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావునాయుడు ఆధ్వర్యంలో.. కొణతాల నూకమహాలక్ష్మినాయుడు దంపతులు, పొలిమేర రవి దంపతులచే ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం నిర్వహించారు. వధూవరులుగా అలంకృతులైన శ్రీ గౌరీపర మేశ్వరుల కళ్యాణం విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించిన అనంతరం ఆలయ పురో హితులు నేతేటి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా కళ్యాణం జరిపించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు భారీ సారె ఊరేగింపును జనసేన పార్టీ నాయకులు భీమర శెట్టి రామకృష్ణ (రాంకీ) ప్రారంభించగా తీన్మార్, బ్యాండ్, సన్నాయిమేళం, తాడుపెద్దు సేవ వంటి మేళతాళాల నేపథ్యంలో.. డిజే దరువుల సందడి లో వేలాది మంది యువకులు, అని వీధుల నుంచి విచ్చేసిన రెండువేలమంది ముత్తయిదువులు స్వామి వారికి, అమ్మవారికి కళ్యాణకానుకలుగా సమర్పించడానికి తీసుకొచ్చిన బూరెలు, అరిసెలు, గవ్వలు, సున్ని పాకులు, పూతరేకులు, జంతికలు, మురుకులు, పాలముంజలు వంటి తినుబండరాలతో పాటు పసుపు కుంకుమలు, విబూదిలింగం, చీరలు, కాయగూరలు, వాహనములు, ఇంటి ఫర్నిఛర్ లతో సతకంపట్టు నుండి సంతబయల,చింతావారి వీధి,మెయినురోడ్డు, పార్కు జంక్షన్ మీదుగా పురవీధుల గుండా జరిగిన ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, భక్తులకు ఆ ప్రసాదాన్ని పంచారు. ఉత్సవకమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, పెంటకోట జగది, సూరిశెట్టి నర్సింగరావు,బుద్ధ భూలోకనాయుడు, కొణ తాల కృష్ణంరాజు, కాండ్రేగుల శ్రీను, కెఎం నాయుడు, పొలిమేర శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు, గండే పల్లి మురళీ,దొడ్డి భోగేషు,బుద్ధ సంతోష్,పెంటకోట సత్యనారాయణ, పిళ్లా సత్యనారాయణ, పెంటకోట లక్ష్మీనారాయణ,మళ్ళ రాజు,కొణతాల లోకేష్, పొలమరశెట్టి సూర్య,దొడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు...



ఎలమంచిలి, జనవరి 22, ప్రభాతవార్త

కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఎంపీపీ బోధపు గోవింద్, బొడ్డెడ ప్రసాద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బోధుపు గోవింద్ బొడ్డేడ ప్రసాద్ మాట్లాడు తూ ఉత్తరాంధ్రలోని తండ్రిలానే నిత్యం ప్రజల్లో ఉంటూ మంచి మనసున్న వ్యక్తిగా ఎంతోమంది అభిమా నులు ఆరాధ్య నాయకుడిగా ప్రజానీతిగా ఉన్న గుడివాడ అమర్నాథ్ ఎప్పుడు పార్టీ అధినాయకుడికి జగన్మోహన్ రెడ్డికి విధేయుడిగా కార్యకర్తలకు అండగా ఉన్న నాయకుడని అలాంటి నాయకుడు ఉత్తరాంధ్రలోనే లేరని అన్నారు. 2014లో పార్టీ పరాజ్యం పాలైన పార్టీ మారకుండా 2019లో పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని 2024లో పార్టీ ఎన్నికల్లో ఓటమి చూసిన పార్టీతోనే ఉంటూ కార్యకర్తలకు అండగా ఉన్నారని, ప్రస్తుతం నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారిపోతున్నారని అలా కాకుండా పార్టీని అంట పెట్టుకుంటూ కార్యకర్తలకు అండగా ఉన్నారని అన్నారు. గ్రామ సమాజంలో పిల్లలకు వృద్ధులకు పండ్లు స్వీట్లు మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేశారు. బొడ్డేటి ప్రసాద్ ప్రేమ సమాజానికి పదివేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సైన్స్ వీడియో పోటీలకు విద్యార్థులు హాజరు కావాలి



గొలుగొండ జనవరి 22, ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న సైన్స్ వీడియో పోటీలకు విద్యార్థులు భారీగా హాజరు కావాలని వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో నిర్వహించిన అవగాహన క్యాంపెయిన్‌లో ఆయన పాల్గొని విద్యార్థుల నిర్దేశించి ప్రసంగించారు. పాఠశాలలో స్థాయిలో సైన్స్ ప్రయోగాలు పూర్తిస్థాయిలో నిర్వహించలేకపోవడం వల్ల నిర్వహించ లేకపోవడం వలన విద్యార్థుల్లో సృజనాత్మకంగా ఆలోచించలేకపోతున్నారన్నారు. అందుకే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాధ్యత గల సైన్స్ సంస్థగా రాష్ట్రవ్యాప్తంగా సైన్స్ ప్రయోగ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఏ.ఎల్ పురం, చోద్యం, కె.మల్లంపేట, గొలుగొండ, జోగంపేట, పాకలపాడు గ్రామాల్లో గల పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి క్యాంపైన్లో పాల్గొనేలా చైతన్యపరిచామన్నారు. ఈ సందర్భంగా కస్తూరిబా పాఠశాలలో గోడ పత్రికను ఆవిష్కరించారు. విద్యార్థులంతా ఫ్యాన్స్ వీడియో పోటీల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు.

## ఏ ఎల్ పురంలో తెగిపడిన విద్యుత్ వైరు

గొలుగొండ, జనవరి 22, ప్రభాతవార్త

ఏఎల్ పురం మేజర్ పం చాయతీ బీసీ కాలనీలో లెవెన్ కె.వి విద్యుత్ వైరు బుధవారం ఉదయం తెగిపడింది. కాలనీ మధ్యలో నుండి వెళ్తున్న విద్యుత్ లైన్ నుండి వైరు తిరుగుపడటంతో కాలనీ వాసులంతా ఒక్కసారిగా ఆందోళనకు గుర య్యారు. వేలాడు తున్న విద్యుత్ వైర్లను చూసి వెంటనే అప్రమత్తమై జాగ్రత్త వహించారు. సమీపంలోనే విద్యుత్ శాఖ అధికారులు నివాసం ఉండడంతో తక్షణమే స్పందించి నిలిపివేశారు. వెంటనే సిబ్బందికి సమాచారం ఇచ్చి సరి చేసే పనిలో నిమగ్నమయ్యారు.



## గోవాడ షుగర్స్‌ని గట్టెక్కిస్తాం

### ఫ్యాక్టరీ బలోపేతానికి అనుబంధ పరిశ్రమలు -సీఎం దృష్టికి షుగర్స్ సమస్యలు : మంత్రి రవీంద్ర



చోడవరం,జనవరి 22, ప్రభాతవార్త

కష్ట,నష్టాల్లోవున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ నీ అన్ని విధాల ఆదుకొని పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఎక్సిజ్ శాఖా మంత్రి,అనకాపల్లి జిల్లా ఇంఛార్జి మంత్రి అయిన కొల్లు రవీంద్ర చెప్పారు. బుధవారం చోడవరం మండలంలో పర్యటించిన ఆయన గోవాడ ఫ్యాక్టరీ అతిధి గృహంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా చేసి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని ఆ దిశగా చర్యలు చేపట్టి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దానిలో భాగంగా గోవాడ ఫ్యాక్టరీ అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఫ్యాక్టరీ మరింత బలోపేతం అయ్యే విధంగా ఏదో ఒక అనుబంధ పరిశ్రమ కూడా ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని ఇందుకు సంబంధించి ఇథనాల్ ఫ్యాక్టరీకి కానీ,డిస్తలరి ప్లాంట్‌కి కానీ ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వెనుక బడ్డా ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జేఎస్ఎన్ రాజు అభ్యర్థనను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను అన్నారు. ఇక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని, అంపశయ్యపై ఆర్థిక పరిస్థితితో గత ప్రభుత్వం ఎప్పగించిందన్నారు. రాష్ట్రాన్ని ధ్వంసం చేసి 10 లక్షల కోట్లు అప్ప గించారన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోది కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకుంటుందని, దానిలో భాగంగానే 2లక్షల కోట్లు ఏపీకి అందజేయుడంతో పాటు, విశాఖ ఉక్కుకి 11,440 కోట్లు సాయం చేశారని, పోలవరం అభివృద్ధి సాయం అందించారని చెప్పారు ఇవన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి మూలంగానే కేంద్రం సాయం చేస్తుందన్నారు. అలాగే జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు ఫ్యాక్టరీ అధికారులతో సమావేశమై చర్చిన మంత్రి ఎమ్మెల్యే రాజు ఫ్యాక్టరీలో నెలుకున్న పరిస్థితులను,అప్పుల వివరాలు,రావలసిన బకాయిలు గురించి వివరిస్తూ.. ఈ ప్రాంతంలో చెరకు సాగు బారంగా మారిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వ పరమైన సహకారం అందిం చాలని కోరారు. అలాగే ఎండీ సన్యాసి నాయుడు ఫ్యాక్టరీ రావలసిన బకాయిలు,రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు గురించి మంత్రికు వివరించారు. అలాగే కార్మిక సంగా నాయకుడు కే భాస్కర రావు కూడా కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు ఈప్పించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జేసి ఎం జాహ్నవి ఆర్‌డిఓ ఆయుషా, దేశం నాయకులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హౌసింగ్ సొసైటీ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గునూరు మల్లు నాయుడు, పూతి కోటీశ్వర రావు, గేదెల సత్య నారాయణ, ఎక్స్ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ, ఎక్స్ జెడ్పిటిసి మచ్చిరాజు, పళ్ళ అర్జున్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు



పాయకరావుపేట జనవరి 22, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు వేడుకలు మండల వైసీపీ అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో స్థానిక వై జంక్షన్ వద్ద గల వైసిపి కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు ఆ పార్టీ శ్రేణులతో కలిసి అభిమాన నేత అమర్నాథ్ జన్మదిన కేక్ కట్ చేసి అక్కడకు విచ్చేసిన అభిమానగణం సహా అతిథిలకు అందజేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల మాట్లాడుతూ మాజీమంత్రి,అభిమాన నేత గుడివాడ అమర్నాథ్ విశాఖ జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షునిగా పార్టీ పటిష్టతకు ఆయన చేసిన కృషిని ప్రస్తుతించారు. అలాగే తాజాగా పార్టీ అధిష్టానం ఆయన్ని చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. యువ నేత అమర్నాథ్ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్తగా వైసిపి కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయడంతో పాటు పార్టీ పటిష్టతకు కృషి చేస్తారన్న ఆశాభావాన్ని మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్య నారాయణ, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు సీనియర్ నాయకులు దనిశెట్టి బాబూరావు, జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమాడ సుందర్ రావు, ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షులు దనిశెట్టి మహేష్, పిఎసిఎస్ మాజీ చైర్ పర్సన్ రాజేష్ ఖన్నా, సర్పంచ్‌లు పన్నీరు పాపారావు, కోడ కోటేశ్వరరావు, మెడిసెట్టి రామ గోవింద్, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, వంగలపూడి సరస్వతి రామరావు, చేపల నాగమణి తాతాజీ పందిరి ధర్మాజీ, ఎంపీటీసీలు కొంతం నరేష్, నీలాపు వరలక్ష్మి, మహేష్ రెడ్డి,గారా వెంకటలక్ష్మి చక్రవర్తి, పల్యాల లక్ష్మణరావు సహా ఆ పార్టీ నాయకులు చిరంజీవి రెడ్డి,గోవింద్ రెడ్డి, బోడపాటి గోవింద్, యజ్జల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆ కుటుంబాన్ని ఆదుకున్న గ్రామస్తులు..!




నక్కపల్లి,జనవరి 22, ప్రభాతవార్త

చిన్న వయసులో అకస్మాత్తుగా మరణించిన ధూళి అప్పల రాజు కుటుంబానికి గ్రామ పెద్దలు యువకులు కలసి రూ.51,500 ఆర్థిక సహాయాన్ని బుధవారం అందిం చారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామ ఉప సర్పంచ్ నానాజీ, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, యువనాయకులు పాల్గొని అప్పల రాజు కుటుంబానికి గ్రామం తరుపున అండగా వుంటామని భరోసా కల్పించారు.

## మంత్రి కొల్లు రవీంద్రను సత్కరించిన లాలం

నక్కపల్లి,జనవరి 22, ప్రభాతవార్త



రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రను అనకాపల్లి జిల్లాకు సంబంధించిన పలువురు ప్రము ఖులు ఘనంగా సత్కరించారు. చోడవరం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబులు మర్యాదపూర్వ కలిసి ఘనంగా సత్కరించారు. వారితో పాటు మంత్రిని కలిసిన వారిలో మల్ల సురేంద్ర ఉన్నారు.




## జాతీయ ఉత్తమ పంచాయతీలో జూదాలు

### కూటమి నాయకుల బరి తెగింపు



అనకాపల్లి, జనవరి 22, ప్రభాతవార్త

గ్రామానికి మంచిపేరు తీసుకువచ్చే వారు కొందరైతే...తమ స్వలాభం కోసం గ్రామ పరువు తీసే వారు మరి కొందరు. అనకాపల్లి మండలంలోని తగరంపూడి పంచాయతీ ఇటీవల జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిన విషయం అందరికీ తెలిసిందే. తమ గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో గ్రామస్తులే కాకుండా జిల్లా స్థాయి అధికారులు కూడా గర్వించారు. జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిందన్న ఆనందం గ్రామస్తులకు ఉంది తప్ప కూటమి నాయకులలో ఆ ఛాయలు ఏమీ కనిపించడం లేదు. బుధవారం గ్రామంలో పండగ తీర్థం జరిగింది. కోడిపందాలు, గుల్ల ఆటలు జోరుగా కూటమి నాయకుల సారధ్యంలో జరగడం విశేషం. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామం లో దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు. జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీ గా గుర్తింపు లభించిందని, గ్రామానికి ఇంకా మంచి పేరు తీసుకురావాలనే ఇంగిత జ్ఞానం లేకుండా కొందరు తమ స్వలాభం కోసం కోడి పందాలు, జూదాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమో కూటమి నాయకులకే తెలియాలి. అవార్డు పొందిన ఈ ఒక్క ఏడాది అయినా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉంటే బాగుండేదని గ్రామస్తులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ నడిపిస్తుంటే సహకారం అందించాల్సిన కూటమి నాయకులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తుండడం విశేషం.



## చోడవరం మండలంలో పర్యటించిన మంత్రి కొల్లు



చోడవరం,జనవరి 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గంధవరంలో4.7 కోట్లతో నిర్మిస్తూ.. గత ప్రభుత్వంలో నిలిచిన విత్తన శుద్ధి కర్మాగారాన్ని మంత్రి పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం చోడవరంలో పదేళ్లుగా నిర్మాణాల్లో నిలిచిపోయిన తాహసిల్దార్ కార్యాలయ భవ నాన్ని, రైతు బజార్ భవనాలను మంత్రి పరిశీలించారు. నిలిచిన నిర్మాణాలను పునః ప్రారంభిం చాలన్ని అధికారులకు సూచిం చారు. ఇవి పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పనితీరును పరిశీలించి, ఫ్యాక్టరీ అంతా అధికారులతో కలసి తిరిగారు ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి జిల్లాలకు ఇన్చార్జి మంత్రిగా నన్ను నియ మించిన తర్వాత ప్రప్రదంగా చోడవరం రావడం జరిగింద న్నారు. ముఖ్యమంత్రి ఆలోచన ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తయారు చేయాలని, ఆ జిల్లాలో ఉన్న పరిస్థితులు వనరులను అన్ని సద్వినియోగం చేసుకోవాలని తక్కువ సమయంలోఒక ప్లాన్ ప్రకారం అడుగు వేయాలని ఆదేశించారన్నారు. జిల్లా కలెక్టర్స్ ఎంపీ అధికారులు భాగస్వామ్యంలో కావాలని సూచించారన్నారు. ప్రక్కన ఉన్న గాజువాక తలసరి ఆదాయం, మన తలసరాదాయం ఎంత ఇది కాకుండా పక్క రాష్ట్రాలు తమిళనాడు కర్ణాటక తెలంగాణ వారి కంటే తలసరాదాయాలు చాలా వెనుకబడి ఉన్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు చేసిన దానికి రాష్ట్రం విధ్వంసం అయిందని రాష్ట్రం దానివల్ల అన్ని రకాల నష్టపోయమన్నారు ప్రజలంతా మంచి ప్రభుత్వం కోరుకున్నారని మన అదృష్టం కొద్ది 175 స్థానాలకు 164స్థానాలు గెలిపించారన్నారు. రాష్ట్ర ఆదాయం పెంచుకోవాలని కేంద్రం కూడా మనకు సపోర్ట్ చేస్తుందన్నారు పోలవరం లెఫ్ట్ కెనాల్ పూర్తిచేయాలని రాష్ట్రంలో చివరి వరకు కూడా గోదావరి జలాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుందని కనీసం మనం 100 క్యూసెక్కులు నీరుని కూడా స్టోరేజ్ చేస్తే తద్వారా వ్యవసాయ అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్రం అన్ని విధాల సహకరిస్తుందని అమరావతి, పోలవరం, స్టీల్‌ప్లాంట్‌కు రూ.11 వేల 449 కోట్లు కేంద్రం రాష్ట్రానికి ఇచ్చి ఆదుకున్నార న్నారు. ఇది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఎంపీలు కూడా పోరాడారని అని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలని ఏజెన్సీ గ్రామాల నుండి అన్నీ కూడా అభివృద్ధి చేయాలని, మొట్టమొదటగా మనం చోడవరం గోవాడ చక్కెర ఫ్యాక్టరీని నుండి అభివృద్ధి ప్రారంబిద్దామన్నారు. చెరకు ఉత్పత్తి తగ్గిపోయిందని రైతులు ప్రత్యామ్నాయ పంటలకు వలస పోతున్నారని ఇవన్నీ అరికట్టాలంటే, పవర్ జనరేషన్ 365 రోజులు ఉండేలా అదేవిధంగా బయో విత్తనాలు బయో ప్రొడక్షన్ జరిగేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ జిల్లాను ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంచి అభివృద్ధిలోకి నెంబర్ వన్ స్థానానికి తీసుకొస్తానని అధికారులు అందరినీ కలుసుకొని ఒక ప్లాన్ ప్రకారం చేసుకొని అడుగులు వేస్తామన్నారు.

## విశాఖ ఉక్కును అన్ని రకాలుగా ఆదుకునేది కూటమి ప్రభుత్వమే..

పాడేరు, జనవరి22, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారం అని వేలాది మంది తెలుగు వాళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి సంపాదించుకున్న సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం అని గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం గా ఏటా 7.3మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం వల్ల అప్పులలోకి కురికుపోయిందనీ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్,మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు చైర్మన్ క్యాంప్ కార్యాలయం లో బుదవారం విలేఖర్లతో సమావేశం అయన మాట్లాడారు. ఈ సంక్షోభం నుండి గట్టు ఎక్కాలంటే 18వేల కోట్లు అయినా అవసరం అని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి కి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్, ఎంపీ భరత్ లు విన్నవించారని దానికి స్పందించిన కేంద్ర మంత్రి ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జిఎస్టి చెల్లింపులకు 500కోట్లు ముడి సరుకు సంబంధించి అలాగే బ్యాంక్ అప్పులు చెల్లింపు కు రు.1,150కోట్లు చొప్పున మొత్తం రు1,650కొట్లును రెండు విడతల్లో కేంద్ర సాయం చేసిందన్నారు. సంక్షోభంలో ఉన్న స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాల నీ సి ఏం చంద్ర బాబు విజ్ఞప్తి కృషి మేరకు ఫలితం గా 11,440కోట్ల రూపాయలు సాయాన్ని కేంద్రం ప్రకటించడమే కాకుండా కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసిందనీ అయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం లో నష్టాలలో ఉన్న స్టీల్ ప్లాంట్ ను గట్టెంకించి అన్ని రకాలుగా ఆదుకునే భాధ్యత తీసుకుంటుందనీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాకురు సర్పంచ్ పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకట రమణ రాజు స్టేట్ ఎస్టి సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి జన సేన మండల అధ్యక్షుడు కోటేశ్వర పడల్ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు రాజు కుమార్ బీజేపీ నాయకులు గంగరాజు టీడీపీ నాయకులు మురళి స్వామి జగదీష్ రాజేంద్ర తిరుపతి రాజు శాంతి రాజు అచ్చి బాబు శ్రీనివాసరావు మహేష్ లైకొన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను డిప్యూటీ డైరెక్టర్ తనిఖీలు

రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఏకలవ్య పాఠశాలను బుధవారం రంపచోడ వరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. గిరిజన విద్యార్థిను లుతో కలిసి ఆమె భోజనం చేశారు. విద్యా ప్రమాణాలను ఆమె పరిశీలించారు. మెనూ రుచికరంగా లేదని, విద్యా ప్రమాణాలు బాగోలేవని వెల్లడించారు. మెనూ నిబంధనలు అమలు జరగటం లేదన్నారు. ఈవిషయాలను ఉన్నతస్థాయి అధికారు లకు తెలుపుతామని వెల్లడించారు. ఈవిషయంపై రాజవొమ్మం గి ప్రిన్సిపాల్ను ప్రభాతవార్త ఫోన్లో వివరణ కోరగా ఆహారాల తయారీకి పాఠశాల ఆవరణలో గల చేతి పంపు నుండి వచ్చే నీరు సుద్దగా ఉంటుందని అన్నారు. ఉత్తరాది నుండి వచ్చిన అధ్యాపకులు హిందీ, ఇంగ్లీష్లో మాత్రమే బోధన చేయడం వల్ల లక్ష్యాన్ని చేరుకోవడం లేదని అన్నారు. 600 మంది విద్యార్థులకు మెనూ తయారికీ నలుగురు వంటవారు ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో అడ్డతీగల ప్రిన్సిపాల్ అరుణ్ పురోహిత్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## చింతపల్లి ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్యనిపుణుల ఖాళీలు భర్తీ

చింతపల్లి, జనవరి 22, ప్రభాతవార్త



వాముగెడ్డ గ్రామంలో వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల శిశు మరణాలు సంభవించినట్టు ప్రాథమికంగా గుర్తించామ మని డీసీహెచ్ఎస్ డాక్టర్ శంకర ప్రసాద్ అన్నారు. గ్రామంలో శిశు మరణాలపై ప్రాథమిక విచారణ చేపట్టామన్నారు. ఇద్దరు శిశువులు ఒకే లక్షణాలతో మరణించారన్నారు. మృతి చెందిన ఇద్దరు శిశువులకు చింతపల్లి ఏ రియా ఆస్పత్రి, కేజీహెచ్లో చికిత్స అందించడం జరిగిందన్నారు. ఒక శిశువుకి తొలుత చింతపల్లి ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందించడంతో వ్యాధి తగ్గిందని, మరలా వ్యాధి లక్షణాలు కనిపిం చడంతో ఆర్ఎంపీ వైద్యులతో చిక్సిత చేయించుకుని గృహానికి వెళ్లిన మరుసటి రోజు మృతి చెందింద న్నారు. వాము గెడ్డలో శిశు మరణాలపై అధ్యాయనం చేస్తున్నామని, నీటి నమూనాలు సేకరిం చి ల్యాబ్కి పంపించామన్నారు. మరణాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు గురువారం కేజీహెచ్ ప్రత్యేక వైద్యనిపుణుల బృందం గ్రామాన్ని సందర్శిస్తుందన్నారు. భవిష్యత్లో శిశు మరణాలు సంభవిం చకుండగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. తాజా నియామకాల్లో చింతపల్లి ఏరియా ఆస్పత్రిల్లో ప్రత్యేక వైద్యనిపుణుల ఖాళీల భర్తీకి తొలి ప్రాధాన్యం ఇసు బిన్నట్టు విశాఖపట్నం డీసీహెచ్ఎస్ డాక్టర్ పి. శంకర ప్రసాద్ అన్నారు. బుధవారం పాడేరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాష, చిన్నపిల్లల వైద్యనిపుణులతో కలిసి శిశు మరణాలు సంభవించిన వాముగెడ్డ గ్రామాన్ని సందర్శించారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి శిశు మరణాలపై ఆరా తీశారు. గ్రామాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, గ్రామ పెద్దలతో చర్చించారు. ఏరియా ఆస్పత్రిని వచ్చిన ఆయన వైద్యులు, నీ బృందంతో సమావేశమయ్యారు. డీసీహెచ్ఎస్ మాట్లాడుతూ ప్రత్యేక వైద్యనిపుణుల ఖాళీల భర్తీకి వారం, పది రోజుల్లో నియామకాల ప్రక్రియ జరగనున్నదన్నారు. ఈనియామకాల్లో చింతపల్లి ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా నున్న ప్రత్యేక వైద్యనిపుణుల పోస్టులు భర్తీకి మొదటి ప్రాధాన్యం ఇస్తామని సెకండరీ హెల్త్ డైరెక్టర్ చెప్పడం జరిగిం దన్నారు. ఈమేరకు కొద్ది రోజుల్లోనే ప్రత్యేక పీడియాట్రిక్స్, గైనికాలజిస్టు, ఎనస్థీషియా పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.జి. ప్రభావతి, అగనం పూడి చిన్నపిల్లల వైద్యుడు బి.వాత్సల్య, స్థానిక సీడీపీవో జీవీ రమణ, ఏసీడీపీవో రామలక్ష్మి పాల్గొన్నారు.

## ఏఓబిలో పోలీసులు అప్రమత్తం..

ముంచంగిపుట్టు, జనవరి 22, ప్రభాతవార్త



చత్తీస్ గడ్–ఒడిశా సరిహద్దుల్లో భారీ ఎన్కౌంటర్ చోటు చేసుకోవడంతోపాటు 27 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందడం అందులోనూ కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీ తోపాటు మావో యిస్టు అగ్ర నేతలు మృతి చెందడంతో ఏపీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏఓబి సరిహద్దు ప్రాంతాల్లో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. భారీ ఎన్ కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతలను కోల్పోయిన మావోయిస్టు పార్టీ ప్రతీ కారంతో రగిలిపోతున్న మావోయిస్టులు ఏఓబి సరి హద్దు ప్రాంతాల్లో దాడులకు పాల్పడవచ్చనే ఉద్దేశంతో ముందుగానే అప్రమత్తమైన పోలీసులు ఏవోబి సరిహద్దు ప్రాంతంలో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బుధవారం ముంచంగిపుట్టు ఎస్సై జె.రామకృష్ణ ఆధ్వర్యంలో సరిహద్దు ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారుల కూడలిలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ఒడిస్సాతో పాటు సరిహద్దు ప్రాంతాలు మరియు మారుమూల ప్రాంతాల నుండి వచ్చే ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేయడంతో పాటు అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ వారిని క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి సమాచారం తెలుసుకుని విడిచిపెడుతున్నారు. మండల కేంద్రం నుండి దుడుమ, జోలపుట్టు, పెదబయలు, ప్రధాన రహదారుల్లో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మురంగా నిర్వ హించారు. మండల కేంద్రంతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో సిఆర్పిఎఫ్ బలగాలు సైతం గస్తీని నిర్వ హించాయి. అనంతరం స్థానిక ఎస్సై రామకృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చత్తీస్ గడ్–ఒడిశా ప్రాంతంలో ఎన్కౌంటర్ నేపథ్యంలో వాహన తనిఖీలు ముమ్మురం చేశామని వీటిని నిరంతరం నిర్వహి స్తామని ఏఓబి సరిహద్దు ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలుచోటు చేసుకోకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని అయన ప్రజలు సైతం సహకరించాలని అయన కోరారు.

## జాతీయ యువతేజం పురస్కారం అందుకున్న మన్యం కవి నూనె రమేష్

వి.ఆర్.పురం, జనవరి 22, ప్రభాతవార్త

మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన మన్యం కవి నూనె.రమేష్ జాతీయ యువ తేజం పురస్కారం అందుకున్నారు. బుధవారం విజయవాడలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సి.ఇ.ఒ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రామావతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, ఇతర జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు మన్యం కవి నూనె.రమేష్కు ఈ పురస్కారాన్ని అందించి, ఘనంగా సత్కరించారు. ఇప్పటికే రమేష్ ప్రపంచ కవుల జాబితాలో చేరి మన్యం కీర్తిని నలు దిశలు చాటారు. అంతర్జాతీయ కవుల సమ్మేళనంలో పాల్గొని, జాతీయ అవార్డు గెలుచుకున్న కవి రమేష్ ను పలువురు అభినందించారు. రమేష్ అభినందించిన వారిలో స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ.రంగారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నరావు, సిపిఎం మండల కార్యదర్శి పులి. సంతోష్ కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కుంజా సాయికృష్ణ, వైసిపి సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, సీనియర్ పాత్రికేయులు ఎస్.కె.ఇబ్రహీం (వార్త), చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్నమాణిక్యం, చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె.నాగుల్ మీర, రెండు కళాశాలల అధ్యాపక బృందం, రమేష్ తల్లిదండ్రులు నూనె.అజరయ్య దంపతులు, ప్రముఖులు, బంధు, మిత్రులు ఉన్నారు.



## ఉపాధి జాబ్ కార్డు అప్డేషన్ చేయాలి : ఏ.పి.డి.రాంబాబు

రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త



ఉపాధిహామీ వేతన జాబ్ కార్డులను అప్డేషన్ చేయించాలని ఉపాధి హామీ క్షేత్ర స్థాయి సిబ్బందికి ఏ.పి.ఓ.రెడ్డిబాబు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ వారంతపు ప్రగతిపై సమావేశం జరిగింది. ఏ.పి.ఓ.మాట్లాడుతూ 2025..26 పనులు గుర్తించాలన్నారు. కనీస వేతన పని కల్పన, 100 రోజులు పని, వేతన దారుల లక్ష్యం పూర్తి అవ్వాలన్నారు. గ్రామ పంచాయితీ స్థాయి రికార్డులను అడ్డతీగల క్లస్టర్ ఏ.పి.డి రికార్డులను తనిఖీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏపి. డి.రాంబాబు, ఏపి. ఓ రెడ్డిబాబు, టి.ఏ.లు బి.రామలక్ష్మి, వై.రామశ్రీను, ఉల్లి దుర్గ శ్రీను, ఎస్.తులసి తేజస్వని, కె.లోవకుమారి, జి.రాజబాబు, కె.వీరవరలక్ష్మి, కె.రామలక్ష్మి, 20 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొత్త జిఓ ప్రకారం 26వేలు అమలు చేయాలి..

పాడేరు, జనవరి 22, ప్రభాతవార్త



పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని అల్లూరి జిల్లా పరిధిలో పాడేరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, అరకు, చింతపల్లి, ముంచంగి పుట్టు ఏరియా ఆసుపత్రిలో గత 20 సంవత్సరాలపై బడి పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019 సంవత్సరంలో రూ.16 వేల జీతాలు చెల్లిస్తామని చెప్పి ప్రభుత్వం జిఓ జారీ చేసినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు గరిష్టముగా 11,200 మాత్రమే చెల్లిస్తున్నారు. నెలలు తరబడి జీతాలు అందక,పీఎఫ్, ఈఎస్ఐలు కార్మికుల నుండి వసూలు చేసినప్పటికీ కాంట్రాక్టర్ పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ము సక్రమంగా జమ చెయ్యడం లేదు. రూ.1175 కట్ట వలసి ఉన్న కార్మికుల ఖాతా కేవలం రూ.509 జమ అవుతున్నాయి. తక్షణమే కాంట్రాక్టు విధానం రద్దు చేసి డెరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) ద్వారా జీతాలు చెల్లించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొత్త జిఓ రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఎల్.సుందరరావు డిమాండ్ చేశారు. పాడేరు గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో 420 పడకాలకు 60 మంది ఉండవలసిన ఉన్న కేవలం 47మంది తోనే పనిచేస్తున్నారు. పని భారం ఎక్కువై ఇబ్బందులు గురి అవుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చిన తమ సమస్య పరిష్కారం కాలేదని, ప్రస్తుత కొత్త ప్రభుత్వం తమ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పాడేరు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డా.విశ్వామిత్రకి అందజేశారు. ఈ కార్యక్రమనికి పారిశుద్ధ్య కార్మికుల అర్.ముత్యాలమ్మ, ఘాటీ, రాజేశ్వరి, సింహాచలం, నగేష్, చిట్టిబాబు, కార్మికులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరం

పాడేరు, జనవరి22, ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రత మాసో స్థావలు కార్యక్రమం కిందపాడేరు ఐటిడిఎ పక్కన దేవాలయం హాల్ లో ఆటో మరియు జీపు డ్రైవర్లు కు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డ్రైవర్లు పాల్గోని విజయవంతం చేసినందుకు జిల్లా రవాణా అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ లీలాప్రసాద్ జిల్లా రవాణా అధికారి కోడి వాసు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, డి.వెంకట్రావు కంటి స్పెషలిస్ట్, ఇతర ఆరోగ్య శాఖ, రవాణా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ వికలాంగుడు ఉద్యోగి పురుషోత్తం సమస్యను పరిష్కరించండి

పాడేరు,జనవరి22,ప్రభాతవార్త:



రాష్ట్ర జిసిసి కార్యాలయంలో చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను కలిసి సమస్యలను తెలపటానికి వచ్చిన జిసిసి రిటైర్డ్ ఉద్యోగి పురుషోత్తంను చూసి మేడ మీద నుండి క్రిందకు వచ్చి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఏ సమస్య మీద మీరు వచ్చారని.. ఆప్యాయంగా పలకరించి అడిగి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగి పురుషోత్తం నా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో ఇంకా రాలేదని విన్నవించడంతో వెంటనే స్పందించి చైర్మన్ శ్రావణ్ కుమార్ జిఎం ను పిలిచి పురుషోత్తం యొక్క సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. తాను మన్యం జిల్లా నుండి కొమరాడ మండలం సోల పాలెం గ్రామం నుంచి వచ్చారని దూర ప్రాంతం నుంచి వచ్చిన వారిని వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించే విధంగా ఉండాలని అధికారులను జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పలు సూచనలు చేశారు.

## చెరుకుంపాలెంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం

రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త



బుధవారం చెరుకుంపాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిభిరం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా. తరుణ్ కుమార్ ఆధ్వరంలో నిర్వహించారు. అడ్డతీగల ఏ.డి.సి.హెచ్. గణేష్ పాల్గొని. మేకలకు మందులను వేసారు. 68తెల్లజతి పశువులు, 74 నల్లజాతి పశువులు, 342 గొర్రెలు మేకలకు డీవార్మింగ్ (నట్టలనివారణ మందులు), 436 కోళ్ళు మందులను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యం.పై. టి.సి మీనవల్లి సుబ్బారావు, డా.తరుణ్ కుమార్, అసిస్టెంట్స్ డైరెక్టర్ సి.హెచ్.గణేష్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మనరావు, సచివాలయాల పశువైద్య సహాయకులు చప్పా వీరబాబు, సుబ్బరాజు. రమణ, చిన్నయ్య, వెంకటేష్. రవికుమార్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు. శరభవరం పంచాయితీ వనకరాయి గ్రామంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన డా. తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య వైద్య శిభిరాన్ని నిర్వహించి వైద్యసేవలను అందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లోతా లక్ష్మనరావు, సచివాలయాల సహాయకులు కిషోర్, వెంకటేష్, ప్రవీణ్, ఏసుబాబు, రాజు, రైతులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్ట్ సేవా కేంద్రం సేవలను సద్వినియోగ పరుచుకోండి

అరకలోయ, జనవరి 22, ప్రభాతవార్త



అరకులోయ తపాలా శాఖ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్ట్ సేవా కేంద్రం సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజా రాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం అన్నారు. బుధవారం అరకులోయ తపాలా శాఖ కార్యాలయం వద్ద పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్టు సేవా కేంద్రంను అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనుజా రాణి, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, పెదలబుడు మేజర్ పంచాయతీ పెట్టెలి దాసుబాబు, విశాఖపట్నం రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డాక్టర్ వెన్నం ఉపేంద్ర, పాస్ పోర్ట్ సేవా ప్రాజెక్టు జాయింట్ సెక్రెటరీ కె.జె శ్రీనివాస , పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, విశాఖ రీజియన్ యాక్టింగ్ పాస్ పోర్ట్ అధికారి కె.ఎన్ భాస్కరరావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అరకులోయలో పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్ట్ సేవ కేంద్రం ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. ఒకప్పుడు పాస్ పోర్ట్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందని, ఎంతో సమయం పట్టేదని కానీ నేడు అరకులోయలో పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభించడంతో పాస్ పోర్ట్ కోసం ఇబ్బందులు తొలగిపోయినట్లేనన్నారు. మన్యం వాసులకు పాస్ పోర్ట్ సేవలను త్వరితగతిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందించుటకు ఈ పాస్ పోర్ట్ సేవా కేంద్రం దోహదపడుతుందని చెప్పారు. ఈ కేంద్రం ద్వారా ప్రజలు మరింత సులభంగా పాస్ పోర్ట్ ను పొందవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్ పోర్ట్ సేవా ప్రాజెక్ట్ జాయింట్ సెక్రెటరీ కెజె శ్రీనివాస, విశాఖపట్నం రీజియన్ పోస్టు మాస్టర్ జనరల్ వెన్నెం ఉపేంద్ర లు మాట్లాడుతూ మన్యం ప్రజలకు తపాల శాఖ ద్వారా పాస్ పోర్ట్ సేవలను ఎంపిక చేసిన పార్లమెంటు నియోజక వర్గాల్లో అందించుటకు భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనిలో భాగంగానే అరకులోయ తపాలా శాఖ కార్యాలయం వద్ద పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్ట్ సేవా కేంద్రంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ప్రతి ఇంటిలో ఒకరికి పాస్ పోర్ట్ ఉండాలని లక్ష్యమని చెప్పారు. అనంతరం పాస్ పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న పలువురికి పాస్ పోర్ట్ లను అరకు ఎంపీ, ఎమ్మెల్యే, పాడేరు సబ్ కలెక్టర్, పాస్ పోర్ట్ అధికారులు అందజేశారు. అలాగే పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్ట్ సేవా కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం ముఖ్య అతిథులను , అధికారులను పాస్ పోర్ట్ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరకు ఎంపీపీ రంజపల్లి ఉషారాణి , అనకాపల్లి పోస్టల్ సూపరేంటెండెంట్ డి ఎస్ ఎన్ యు రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ కె వి డి సాగర్, అనకాపల్లి ఏ.ఎస్.పి సంజయ్ పాండా, అరకు ఇన్స్పెక్టర్ లక్ష్మి కిషోర్, తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నిర్వాసితులకు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్

దేవీపట్నం, జనవరి 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో పట్టాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్ రంప చోడవరం కలెక్టర్ సబ్ కలెక్టర్ కల్పశ్రీ దేవి పట్నం మండలం ఇందుకూరుపేట ఎమ్మార్వో కార్యాలయంలో పోలవరం నిర్వాసితుల కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భముగా గౌరవ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇటీవలే పోలవరం నిర్వాసితుల కుటుంబాలకు సుమారు 815 కోట్లు రూపాయలు మన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద విడుదల చేయడం జరిగింది అని తెలిపారు అదే విధముగా ఈరోజు దేవిపట్నం మండలంలోని తాళ్లూరు గ్రామానికి చెందిన మొత్తం 74 ఇళ్లపట్టాలు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు ఇందులో గత ఐదు సంవత్సరాల నుంచి భర్త చనిపోయినటువంటి 33 మందికి ఇవ్వని ఇళ్ల పట్టాలను ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం వారు అందరికీ అందిస్తుందని తెలిపారు. మండల ప్రజలు దేవీపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి చెట్ల వెంకటేశ్వరరావు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కారము రామన్న దొర జనసేన పార్టీ అధ్యక్షులు సారపు వెంకట రాయుడు సర్పంచ్ కుంజం రాజమణి మాగాపు బాబురావు గోల చంటిబాబు శివ రామకృష్ణ గంగాధర్ నాగేశ్వరరావు పోచమ్మ నాగేశ్వరి చిన్ని కేశవరపు పండు అధికారులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షురాలుకి మండల నేతలు సన్మానం

కొయ్యూరు, జనవరి 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి నూతన అధ్యక్షురాలుగా నియమితులైన మఠం శాంత కుమారిని మంగళవారం మండల బిజెపి నేతలు ప్రత్యేకంగా సన్మానించారు. శాంత కుమారి ఆధ్వర్యంలో జిల్లాలో బిజెపి మరింత బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు బీజేపీ నూతన అధ్యక్షుడు సంపరి శివకుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, యువ నాయకుడు ఎన్.దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో పాఠశాల భవనాన్ని నిర్మించుకున్న గ్రామస్తులు

### పాఠశాల భవనాలన దుస్థితినిపట్టించుకోని ప్రభుత్వం

చింతపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



చింతపల్లి మండలం మారుమూల బలపం పంచాయితీ వీరవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం లేక ఆ గ్రామస్తులే స్వయంగా సొంత నిధులతో పాఠశాల భవనాన్ని నిర్మించుకున్నారు. గ్రామ వార్డు సభ్యుడు పాంగిలింగరాజు ఆధ్వర్యంలో ఆ గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి గవర్నమెంట్ సహాయం కోసం ఎదురు చూడకుండా తమ పిల్లలు బాగా చదువుకోవాలని సమాజంలో తమ పిల్లలకు మంచి గుర్తింపు ఉండాలని వారి స్వయంగా తమ సొంత నిధులను వెచ్చించి పాఠశాలకు సంబంధించి రేకుల షెడ్యూల్ నిర్మించుకున్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఇప్పటికీ చాలా గ్రామాలలో పాఠశాలలకు సొంతభవనాలు లేవని ప్రభుత్వం ఆ దిశగా దృష్టి సాధించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ప్రత్యేక దృష్టి పెట్టి బలపం పంచాయితీ పరిధిలో సందర్శించి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాడేరు మెడికల్ కాలేజీలో 75 శాతం స్థానిక గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి


పాడేరు,జనవరి22, ప్రభాతవార్త



గతంలో పాడేరు మెడికల్ కాలేజీ పోస్టులకు డిడీ రూపంలో వసూలూ చేసిన రూ.200 తక్షణమే అభ్యర్ధులకు చెల్లించాలని అదే విధంగా 75 శాతం స్థానిక గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాడేరు మాజీ శాసనసభ్యులు మరియు వైస్సార్సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో పాడేరు మెడికల్ కాలేజ్ నందు కాంట్రాక్ట్ బేసిక్, ఔట్సోర్సింగ్ పద్ధతి ప్రకారం 244 పోస్టులకు గాను గత వైఎస్ఆర్ సీపీ ప్రభు త్వంలో స్థానిక గిరిజన నిరుద్యోగ యువత 10,000 వేల మందికి పైగా అప్లికేషన్స్ అప్లై చేసుకోవడం జరిగిందని అప్లై చేసిన ప్రతి ఒక్క నిరుద్యోగి మూడు నుంచి ఐదు పోస్టులకు ప్రతి ఒక్క పోస్టుకు రూ.200 డిడి తీసి అప్లికేషన్ అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల యాజమాన్యం తరువాత అర్హత ఉన్న వారి అందరి మెరిట్ లిస్ట్ పెట్టడం జరిగిందని ఈ టైంలో ఎలక్షన్ కోడ్ రావడం వలన ఈ పోస్టులు తాత్కాలికంగా వాయిదా పడ్డాయనీ భాగ్యలక్ష్మి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జనవరిలో మరలా కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఇప్పుడు అప్లై చేసుకున్న అభ్యర్థులు ఎవరూ కూడా ఎటువంటి డీడీలుతీయలేదన్నారు. గతంలో అప్లై చేసుకున్న ప్రతి గిరిజన నిరుద్యోగుల దగ్గర వసూలు చేసిన డిడి రుసును వెంటనే ఆయా అభ్యర్థులకు తిరిగి చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన మెడికల్ కాలేజ్ నోటిఫికేషన్కు ఎవరైతే గిరిజన నిరుద్యోగులు దగ్గర రూ.200 డిడి రుసుము తీసుకున్నారు అవి తిరిగి వాళ్లకి వెంటనే చెల్లించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఇండస్ట్రియల్ పాలసీ ప్రకారంగా ఆ ప్రాంతంలో ఏ ఉద్యోగ అవకాశాలు వచ్చిన సరే 75శాతం ఈ ప్రాంత స్థానిక అర్హత ఉన్న నిరుద్యోగులకు కచ్చితంగా ఇవ్వాలని ఇండస్ట్రియల్ పాలసీ ప్రకారంగా ఉద్యోగాల్లో అవకాశం కల్పించి నిరుద్యోగ గిరిజన యువతకు న్యాయం చేయాలని భాగ్యలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వాము గడ్డ కొత్తూరులో ఉచిత వైద్యశిబిరం

చింతపల్లి, జనవరి 22, ప్రభాతవార్త



మండలంలోని చౌడపల్లి పంచాయతీ వాము గడ్డ కొత్తూరులో వారం రోజుల వ్యవధిలో నవజాత శిశువుల మరణించిన సంగతి పాఠకులకు తెలిసినదే. దీంతో స్పందించిన వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని వాము గడ్డ కొత్తూరులో బుధవారం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమల్ భాష,జిల్లా డిసిహెచ్ఓ శివప్రసాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వాము గడ్డ గ్రామంలో జరిగిన వరుస శిశు మరణాలపై సమగ్ర విచారణ జరిపామని, మరణాలకు కారణాలను వైద్య పరంగా అన్వేషించి తగు నివేదిక సమర్పించడం జరిగిందన్నారు. మరణించిన పిల్లల తల్లిదండ్రులు ఎవరు పసర మందులు వంటివి వాడలేదని నిర్ధారణకు వచ్చామన్నారు. చింతపల్లి ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డా.జి.ప్రభావతి, జెర్రీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.మణిదీప్, ఎం.పి.హెచ్.ఓ. కుడుముల రామకృష్ణ, హెచ్.పి.సీతాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



## మీకోసంలో 48 దరఖాస్తులు

చింతూరు, జనవరి 23, ప్రభాతవార్త

చింతూరు ఐటీడిఏలో బుధవారం ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో మొత్తం 48 దరఖాస్తులు వచ్చాయి. వివిధ శాఖల అధికారులు వారి శాఖల వారీగా వాటిని పరిష్కరించాలని యూనిట్ అధికారులను పిఓ అదేశించారు. వాటిలో భూతగాదా కొరకు-03, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా కొరకు-02, ఆర్ఆర్ ప్యాకేజీ కొరకు-27, ఆర్,ఆర్ ల్యాండ్ ఎక్విజిషన్ సమస్యలు-07, ఇతరులు-08, పై అర్జీలలో కొన్నింటిని అధికారుల సమక్షములో పరిష్కరించగా, మిగిలిన అర్జీలను నిర్ణేతసమయంలో పరిష్కరించవలసినదిగా ప్రాజెక్టు అధికారి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ అర్జిదారుల ద్వారా వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించడం చూపించాలని పేర్కొన్నారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అర్జీ దారులతో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ మన చింతూరు డివిజన్కి పోలవరం ఇరిగేషన్కి కొత్తగా ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ని ప్రభుత్వం నియమించడం జరిగినదని, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ల్యాండ్, హౌస్ హోల్డ్ స్ట్రక్చరల్ వాల్యుయేషన్, సోషల్ ఎకనామికల్ సర్వే వంటి పనులను వేగవంతం చేయటం జరుగుతోంది అని తెలిపారు. మంగళవారం వి.ఆర్.పురం తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు కొత్తగా వచ్చిన పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు సంబందించిన సమస్యల గురించి స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తునట్లు ప్రాజెక్టు అధికారి తేలిపారు. ఈ స్పెషల్ క్యాంప్లో మొదటి, రెండవ ఫేజ్ కాంటూరు సమస్యలను అధికారులకు వివరించవచ్చు అని ఈ అవకాశాన్ని పోలవరం నిర్వాసితులు సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, వి.ఆర్.పురం, అంబేద్కర్, చింతూరు, జగన్నాథం, చింతూరు, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఒడియా పాఠశాలలు తెలుగు పాఠశాలల్లో విలీనం చేయొద్దు

కవిటి, జనవరి 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 117 రద్దు చేసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పునర్నిర్మాణంలో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాలోని ఒడియా మాధ్యమం, ఒడియా సెక్షన్ గల బైలాంగ్విల్ పాఠశాలలను ఎట్టి పరిస్థితుల్లోను తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విలీనం చేయొద్దని, బైలాంగ్విల్ మోడల్ ప్రైమరీ పాఠశాల, బేసిక్ ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాలలో ఒడియా మాధ్యమం ఉపాధ్యాయులను ఇప్పటిలాగే ప్రత్యేకంగా కేటాయించాలని, ఒడియా మాధ్యమం కొనసాగించాలని, 3 కిలోమీటర్ల పరిధిలో ఒడియా మాధ్యమం ఉన్నత పాఠశాలలు లేని ప్రాథమికోన్నత పాఠశాలలు యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన ఒడియా టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్‌పాడి, బృందావన్ దోళాయి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లాలో మోడల్ ప్రైమరీ స్కూల్స్ పునర్నిర్మాణంలో భాగంగా తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలతో పాటు ఒడియా పాఠశాలలను కూడా విలీనం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఒడియా పాఠశాలలను ఇతర పాఠశాలలో విలీనం చేయకూడదని, 35 మంది విద్యార్థులున్న ఒడియా ప్రాథమిక పాఠశాలలుగా స్థాపించుటకు రాష్ట్ర, జిల్లా అధికారులు చర్యలు తీసుకుని ఒడియా విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అపోటా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్‌పాడీ, బృందావన్ దోళాయి విజ్ఞప్తి చేశారు.

# నీలాపురంలో పొలం పిలుస్తోంది

మెళియాపుట్టి, జనవరి 22 ప్రభాతవార్త



దీనబంధపురం, రామచంద్రాపురం రైతు సేవ కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న అపరాలు, నువ్వులు సాగు మీద రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన సమయంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నారు. పూత మరియు పిందె దశలో 13 0 45 ఎరువును ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి కలుపుకుని పిచికారి చేసుకోవాలని సూచించారు. అవసరాన్ని బట్టి పురుగుమందులు పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రినాధరావు, నరేంద్రకుమార్, రైతులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడండి... ప్రమాదాలు నివారించండి

సీతంపేట, జనవరి 22 ప్రభాతవార్త



వాహనదారులు హెల్మెట్ వినియోగించినట్లయితే ప్రమాదాలు నివారించడానికి ఆస్కారం ఉంటుందని ఎస్సై అమ్మన్నరావు స్పష్టం చేశారు. బుధవారం సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ వద్ద సంకల్పం కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై సంజీవ్ పాల్గొన్నారు.

# వంద రోజులు పని కల్పించాల్సిందే!

వీరఘట్టం, జనవరి 22 ప్రభాతవార్త



ఉపాధి పనుల్లో ప్రతి కుటుంబానికి వంద రోజులు ఖచ్చితంగా పని కల్పించాలని ఎంపీడీఓ బి.వెంకట రమణ అన్నారు. బుధవారం మండల కంప్యూటర్ సెంటర్‌లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులపై జరిపిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించడం, రైతులకు ఉపయోగపడే విధంగా పంట పొలాల్లో నీటి కుంటల ఏర్పాటు, కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణాలు వంటి పనులను అడిగి తెలుసుకుని వాటిని మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఏపీఓ జి.సత్యంనాయుడు, ఈసీ వి.కృష్ణప్రసాద్, క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

# పాడి పశువుల వలన నిత్యం ఆదాయం

## ఉచిత పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి : శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

జలుమూరు, జనవరి 22 ప్రభాతవార్త



పాడి పశువుల వలన నిత్యం ఆదాయమని ఉచిత పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని, మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరమని గుర్తించి పశువైద్యశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. మండలం లింగాలవలస గ్రామంలో పశుసంవర్ధక శాఖ బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పశువైద్య శిబిరం ఏర్పాట్లు పరిశీలించి ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పాడి పశువుల వలన నిత్యం ఆదాయం ఉంటుందని, రైతు సోదరులు పశువుల వ్యాధులకు కావల్సిన వైద్యం అందించే నిమిత్తం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతు సోదరులు నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చికిత్సతో పాటు వాటికి కావల్సిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి, డిఎల్‌డిఏ డిడి, ఏడి, ఎహెచ్ఎ, విఎఎస్ డాక్టర్లు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నీటి సంఘం సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా రక్తదాన శిబిరం

ఆముదాలవలస, జనవరి 22 ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖమంత్రి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం తెలిపారు. ఆముదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రం వద్ద న్యూశ్రీకాకుళం బ్లడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, యువత హాజరు కావాలని సూచించారు. రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఒకరు చేసే రక్తదానం వలన నలుగురు ప్రాణాలను కాపాడవచ్చునని చెప్పారు. రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# మర్రిపాడులో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

సంతబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మర్రిపాడులో బుధవారం ఉచిత పశువైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో 14 పశువులకు చూడు పరీక్షలు, 21 లేగదూడలకు నట్టలనివారణ మందులు, 18 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 35 పశువులకు సాధారణ చికిత్సలు పశువైద్య సిబ్బంది అందించారు. ఈ కార్యక్రమానికి మర్రిపాడు గ్రామసర్పంచ్ అట్టాడ కల్పన రాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సంతబొమ్మాళి పశువైద్యాధికారి కె.అప్పలసూరి, సంతబొమ్మాళి మండలం పారా వెటర్నరీ సిబ్బంది, పశుసహాయకులు, అటెండర్స్ గోపాలమిత్రలు సేవలు అందించారు.




# అపరాల సాగులో సస్యరక్షణ చర్యలు

సంతబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త



రబీ పంటకాలంలో సాగు చేస్తున్న అపరాలలో రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణంలో తేమ అధికంగా ఉంటున్న ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో అపరాల్లో తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. తగు సస్యరక్షణ చర్యలు తీసుకుని తెగుళ్ల నుంచి ఉపశమనం పొందవచ్చున్నారు. ప్రధానంగా అపరాల్లో ఆశించే బూడిద తెగులు నివారణకు లీటర్ నీటికి 3 గ్రాములు కరిగే గంధకం లేదా 2.మి.లీ హెటిపీకొనజోల్ మరియు ఆకుమచ్చ తెగులు నివారణకు 2 గ్రా. కార్బండాజిమ్ మోతాదులో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దేవాది సాయిరాజు, బాలక సాయికిశోర్, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు తంగి విజయమ్మ, కింజరాపు ఉష, వేణమ్మ, అభ్యుదయ రైతులు తంగి రమణమూర్తి, కింజరాపు రామారావు, తంగి సంకయ్య, పెద్దిన బాలరాజు, గగంగు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రహదారులు అభివృద్ధి చేయండి

ఇచ్ఛాపురం, జనవరి 22 ప్రభాతవార్త



నియోజకవర్గంలో పలు రహదారులను అభివృద్ధి చేయాలని ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీర్ నయముల్లాను సీడాప్ మాజీ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. జగన్నాధపురం రోడ్డు అభివృద్ధి చేయాలని మలుపు వద్ద ప్రమాదాలు నివారించేందుకు రోడ్డు వెడల్పు చేయాలని కోరారు. బాహుదా వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ బాలునాయక్‌ను కలిసి పలు సమస్యలు నివేదించారు. బూర్జపాడు వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. రట్టి వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. సముద్ర తీర ప్రాంత గ్రామాలకు వంతెన నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు.

# వైఎస్సార్ సీపీ నాయకుల దౌర్జన్యాలను అరికట్టండి

ఇచ్ఛాపురం, జనవరి 22 ప్రభాతవార్త



మున్సిపాలిటీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతూ దౌర్జన్యాలు చేస్తున్నారని బిజెపి జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ అన్నారు. ఆయన ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు సమస్య వివరించారు. ఒక వైద్యుడు, ఒక కౌన్సిలర్, మరో ప్రతినిధి కలిసి భూకబ్జాలకు పాల్పడు తున్నారని ఫిర్యాదు చేశారు. రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. తనకు సంబంధించిన స్థలంలో తన వ్యక్తిపై దాడికి పాల్పడ్డారని చెప్పారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైతులకు సబ్సిడీపై డ్రోన్లు : ఏఓ మోహనరావు



## చీమలవలసలో పొలం పిలుస్తోంది

ఆముదాలవలస, జనవరి 22 ప్రభాతవార్త

రాష్ట్ర కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై అందిస్తున్న డ్రోన్లు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. మండలంలో చిమలవలస రైతు సేవా కేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సస్యరక్షణతో అపరాల పంటలలో అధిక దిగుబడిని పొందవచ్చునన్నారు. రబీ కాలంలో పండించే అపరాల పంటలకు ఆశించే వివిధ రకాల చీడ పీడలు తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అపరాల పంటలను ఆశించే వైరస్ తెగుళ్ళు, పల్లాకు తెగులు, మొవ్వకుళ్లు తెగులు, బొబ్బర తెగుళ్లను నివారించడానికి సమగ్ర సస్య చర్యలు పాతించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనపల చెల్లంనాయుడు, రైతులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ కృష్ణబాబు అధ్యక్షతన ఎన్ఆర్ఈజీఎస్ గ్రామసభ

నరసన్నపేట, జనవరి 22 ప్రభాతవార్త



జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జరిపిన పనులు, వాటి నిర్వహణ, వేతనదారులకు వేతనం అందజేత, ఇంకా పలు అంశాలను సమీక్షించేందుకు ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్ గ్రామసభను బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పలువురిని ప్రశ్నించి ఉపాధి హామీ పనులు జరిపారా, వేతనదారులకు వేతనం సక్రమంగా అందిందా అని అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ఏడాదిలో 100 రోజుల కనీస ఉపాధిహామీ ఉండాలని సదుద్దేశంతో జాతీయ స్థాయిలో ప్రవేశపెట్టిన అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నరసన్నపేట ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి జామి వెంకటరావు, వార్డు మెంబర్ బోయిన సతీష్, మాజీ ఎంపీటీసీ పీస కృష్ణ, ఈఓ ద్రాక్షాయిని, ఆడిట్ అధికారులు సురేష్, రామారావు, వేతనదారులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి ఆధార్ నమోదు చేయించుకోండి

సీతంపేట, జనవరి 22 ప్రభాతవార్త



ప్రతి వ్యక్తి ఆధార్‌కార్డు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. బుధవారం సీతంపేట మండలంలోని ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా మండల, గ్రామ పంచాయతీలో ఆధార్ కార్డు నమోదు కాని చిన్నపిల్లలకు ఆధార్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఆధార్‌కార్డుకు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా లింక్ చేయించుకోవడం కొరకు ప్రత్యేకంగా ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. హౌస్‌హోల్డ్ వివరాల జాబితాలో పేర్లు లేని వారు తప్పనిసరిగా సచివాలయం వచ్చి నమోదు చేయించుకోవాల్సిందిగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధార్ ఆపరేటర్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి ఉమా మహేష్, రాజ్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ సంధ్య, మహిళా పోలీస్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# 24న పలు గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం

కొత్తూరు, జనవరి 22 ప్రభాతవార్త

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ టెక్కలి విద్యుత్‌శాఖ జి.శంకరరావు ఆదేశాలతో కొత్తూరు 33/11 కెవి సబ్ స్టేషన్‌లో మెట్టూరు సర్వీస్ బ్రేకర్ పాత బ్రేకర్‌ను తీసి కొత్త బ్రేకర్ మార్చడంతో పాటు పనుల నిర్వహణ కారణంగా ఈ నెల 24వ తేదీ శుక్రవారం మండలంలోని కొత్తూరు, మహాసింగి, బడిగాం, కుంటిభద్ర, వసప కాలనీ, మెట్టూరు, నీలకంఠాపురం, లబ్బ, గొట్టిపల్లి పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కొత్తూరు ఏఈ కడాలి లక్ష్మణరావు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు విద్యుత్‌శాఖ సిబ్బంది సహకరించగలరని కోరారు.




బహుజన టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ కవిటి ఎంఈఓ ధనుంజయ మజ్జి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీటీఏ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పేకేటి రామారావు, మండల ప్రెసిడెంట్ హరిబాబు, సెక్రటరీ బాగా చలపతి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు. (ప్రభాతవార్త-కవిటి )

# సెబీ వద్ద డీఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన వినిర్ ఇంజనీరింగ్

టెక్కలి, జనవరి 22 ప్రభాతవార్త

విస్తృత శ్రేణి పరిశ్రమలు అప్లికేషన్‌ల కోసం ప్రత్యేకమైన, క్లిష్టమైన భారీ, ఖచ్చితత్వంతో కూడిన యంత్ర భాగాల తయారీలో నిమగ్నమైన ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కంపెనీ వినిర్ ఇంజనీరింగ్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పి)ని దాఖలు చేసింది. మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఐపిఓలో ఒక్కొక్కటి రూ.2 ముఖ విలువ కలిగిన 53,300,000 ఈక్విటీ షేర్ల విక్రయానికి ఆఫర్ ఉంటుంది. అమ్మకానికి ఆఫర్‌లో నితేష్ గుప్తా (ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డర్) ద్వారా ఒక్కొక్కటి రూ.2 ముఖ విలువ కలిగిన 53,300,000 ఈక్విటీ షేర్‌లు ఉన్నాయి.

# సిరిపురం ఎన్నిక పట్ల వెల్లువెత్తుతున్న అభినందనలు

## పార్టీ, కార్యకర్తల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా : తేజేశ్వరరావు

కొత్తూరు, జనవరి 22 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, విద్యావేత్త, సామాజికవేత్త సిరిపురం తేజేశ్వరరావును పార్టీ అధిష్టానం మంగళవారం సాయంత్రం ఎంపిక చేసిన విషయం జిల్లా వాసులకు తెల్సిందే. ప్రస్తుత బిజెపి జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావుతో పాటు మరికొంత మంది బిజెపి నేతలు అధ్యక్ష పదవికి నామినేషన్లు వేసినప్పటికీ కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో భాజపా అధిష్టానం సిరిపురం తేజేశ్వరరావు వైపు మొగ్గు చూపుతూ ఖరారు చేయడం విశేషం. బిజెపికి చెందిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు బిజెపి రాష్ట్ర నేతలు పైడి వేణుగోపాలం, పూడి తిరుపతిరావు, చల్లా వెంకటేశ్వరరావు, సవ్వాన ఉమామహేశ్వరి పార్టీ పరిశీలకుల సమక్షంలో భారతీయ జనతాపార్టీ నూతన అధ్యక్షులుగా సిరిపురం తేజేశ్వరరావు పేరును ప్రకటించారు. ఒడిషా సరిహద్దు ప్రాంతం పాతపట్నం నియోజకవర్గం సరాళి గ్రామానికి చెందిన తేజేశ్వరరావు గుజరాత్‌లో కొంత కాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి తదుపరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. రాజకీయ ప్రవేశానంతరం నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. నియోజకవర్గ అభివృద్ధే తన అజెండాగా మార్చుకుని గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు చుట్టిముట్టారు. బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు నేతృత్వంలో మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రం టౌన్‌హాల్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. భాజపా జిల్లా అధ్యక్షులు సిరిపురం ఎన్నిక పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. జిల్లా అధ్యక్షులుగా ఎంపిక సమాచారం తెలుసుకున్న పలువురు నేతలు పెద్ద ఎత్తున సిరిపురంనకు అభినందనలు తెలిపారు.

# పల్లెల ప్రగతి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రవికుమార్

బూర్జ, జనవరి 22 ప్రభాతవార్త



మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన పల్లె ప్రాంతంలో ఉన్న గ్రామాలను సైతం ముందుకు నడిపించేందుకు కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గిరిజన గ్రామాల రహదారుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా బూర్జ మండలంలోని గిరిజన గ్రామాలకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. మదనాపురం- సరుబుజ్జిలి రోడ్డులోని బొడ్లపాడు, అన్నంపేట, బిటి రహదారి కోసం కోటి రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేటాయించామన్నారు. పాలవలస గ్రామం నుంచి కొత్తవలస రోడ్డుకు 62 లక్షల రూపాయలను, జేజే రోడ్డు నుంచి అన్నంపేట పంచాయతీ పరిధిలోని జేవీపురం గిరిజన గ్రామానికి 64 లక్షల రూపాయలు, కోటి రూపాయల వ్యయంతో వైకుంఠపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అల్లిపల్లి గూడ గిరిజన గ్రామానికి బీటీ రోడ్డు మంజూరయ్యాయని అన్నారు. వీటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గతుకులు లేని రోడ్లను చూస్తామన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని రహదారుల ను సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆనేపు రామకృష్ణనాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, ఎంపీపీ కర్నేన దీప, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వావిలపల్లి సీతారాంబాబునాయుడు, టీడీపీ నాయకులు పీరుకట్ల సీతబాబు, శ్రీరాములు నాయుడు, జల్లు బలరామ నాయుడు, జల్లు పోలినాయుడు, లంక జగన్నాధంనాయుడు, సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్‌లు ఎం.సత్యం, ఎంపీడీఓ తిరుపతిరావు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రేగిడిలో సర్వసభ్య సమావేశం వాయిదా



రేగిడి, జనవరి 22 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దార అప్పల నరసమ్మ అధ్యక్షతన జరగవల్సిన సమావేశం వాయిదా పడింది. కోరం ఉన్నప్పటికీ 22 శాఖల అధికారులు హాజరు కావల్సి ఉండగా రెవెన్యూ, డిఆర్‌డిఏ, వెలుగు, ఉపాధి, విద్య, పశు వైద్యం, ఐసీడీఎస్ శాఖల అధికారులు హాజరయ్యారు. మిగిలిన స్థాయి అధికారులు హాజరు అవ్వక దిగువస్థాయి సిబ్బంది హాజరయ్యారు. మరికొన్ని శాఖల అధికారులు ఓడి పై వెళ్లారు. దీంతో సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎంపీపీ దార అప్పల నరసమ్మ, వైస్ ఎంపీపీలు అచ్చంనాయుడు, జగన్మోహన్‌లు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఆయా శాఖ అధికారులు హాజరు అవ్వక కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరై మిగతా శాఖల అధికారులు దిగువ స్థాయి సిబ్బందిని పంపించడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓకు తెలిపారు. ఇలాగే జరగబోయే సర్వసభ్య సమావేశంలో ఇలాగే కొనసాగితే మరలా వాయిదా పడిన ఆశ్చర్యపోవల్సిన అవసరం లేదని అన్నారు. మరలా జరగబోయే సమావేశానికి అయినా పూర్తిస్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని ఎంపీడీఓకు ఎంపీపీ అప్పల నరసమ్మ, వైస్ ఎంపీపీలు అచ్చంనాయుడు, జగన్మోహన్‌లు కోరారు.

# మెగా రక్తదాన శిబిరం... రికార్డుస్థాయిలో రక్తం ఇచ్చిన టీడీపీ శ్రేణులు

## రక్తదాన శిబిరంలో 738 యూనిట్లు రక్తం సేకరణ -రక్తదానం చేసిన గౌతు శిరీష

కాశీబుగ్గ, జనవరి 22 ప్రభాతవార్త



నిత్య జీవితంలో ఎంతో మందికి సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి పరిస్థితి ఏర్పడకుండా యువత రక్తదానం చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాసలోని తన కార్యాలయంలో బుధవారం విశాఖపట్నం ఎన్టీఆర్ ట్రస్ట్, శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రి, టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రి, కాశీబుగ్గ ప్రాణదాత, శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు వర్ధంతి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, పలాస నియోజకవర్గం టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈమేరకు గౌతు శిరీష రక్తదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చున్నారు. రక్తనిల్వలు లేకపోవడంతో ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. దీంతో ఆరోగ్యంగా ఉంటారని, మరలా కొత్తరక్తం తయారవుతుందని చెప్పారు. ఏటా టీడీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. రక్తదాన శిబిరంలో సుమారు 740 మంది పాల్గొని రక్తదానం చేయగా సుమారు 738 యూనిట్లు రక్తాన్ని సేకరించడం జరిగిందని, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అధునాతన ప్రయోగశాల ప్రారంభం

గార, జనవరి 22 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ ఇన్‌పుట్‌ల సంస్థ అయిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, కాకినాడలోని తమ ప్లాంట్‌లో అధునాతన మట్టి మరియు ఆకు పరీక్ష ప్రయోగశాలను ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కూడిన ఈ సదుపాయం, భారతదేశం అంతటా రైతులు తమ నేల మరియు దాని పోషకస్థాయిని బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడే రీతిలో ఖచ్చితమైన మట్టి మరియు మొక్కల పోషక విశ్లేషణను అందించడానికి రూపొందించబడింది. ఇది వ్యవసాయ ఎరువుల వినియోగంపై తగిన సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి, భవిష్యత్తు తరాల కోసం నేల ఆరోగ్యాన్ని కాపాడుతూనే పార్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి తోడ్పడుతుంది.

# టీ-20లో చోటు దక్కించుకున్న విశ్వనాథపురం విద్యార్థి



పాచిపెంట, జనవరి 22 ప్రభాతవార్త :

గత ఏడాది డిసెంబర్ నెలలో ఒంగోల్లో జరిగిన స్టేట్ టీ-20 టోర్నమెంటు ఉత్తరాంధ్ర పార్వతీపురం మన్యం జిల్లా స్టేట్ అండర్ -17 టీ-20 కప్ విజేతగా నిలిచింది. ఈ విజయంలో పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండల విశ్వనాథపురం గ్రామానికి చెందిన నోమును శ్రీధర్ ఫైనల్ మ్యాచ్లో మూడు వికెట్లు తీసి విజయంలో కీలకపాత్ర వహించాడు. అందుకుగాను ఎమర్జింగ్ ప్లే అవార్డును కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో ఈ నెల జనవరి 28,29,30,31 తేదీల్లో ఉత్తర ప్రదేశ్ లక్నోలో జరగోబోయే నేషనల్ అండర్ 17 టీ-20లకు ఎంపిక కావడం జరిగింది. ఈ విజయం పట్ల కోచ్ దుర్గాప్రసాద్, తల్లిదండ్రులు నోమును చలపతిరావు, లక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అభినందించారు.

# వికలాంగుల పింఛన్లు తొలగిస్తే ఊరుకోం

## -జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హెచ్చరిక



విజయనగరం, జనవరి 22 ప్రభాతవార్త :

వికలాంగుల పింఛన్ల పున:పరిశీలన పేరుతో పింఛన్లను తొలగిస్తే ఊరుకోబోమని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సామాజిక పింఛన్లను తగ్గించే కార్యక్రమంలో భాగంగానే ప్రభుత్వం ఈ పున: పరిశీలన కార్యక్రమానికి తెరలేపిందని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. మంచానికి పరిమితమై కదల్లేని స్థితిలో ఉన్న వికలాంగుల పింఛన్లను ఇటీవల ఇంటింటికి వెళ్ళి పున:పరిశీలన చేయడంతో ఏళ్ల తరబడి పింఛన్ పొందుతున్న పింఛన్‌దారులంతా ఇప్పుడు తమ పింఛన్ ఉంటుందో, ఊడుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారని మజ్జి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆరు వేల పింఛన్ పొందుతున్న వికలాంగుల పింఛన్లను గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించడంతో వీరిలో కూడా ఆందోళన మొదలైందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన పరిశీలన కేంద్రాలకు వచ్చి తనిఖీ చేయించుకోవాలని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎంతో మంది శారీరక వికలాంగులు తమంతట తాము ఈ కేంద్రాలకు చేరుకోవడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని పేర్కొన్నారు. జిల్లాలో ఏ ఒక్క అర్హత ఉన్న వికలాంగుని పింఛన్‌ను తొలగించినా, తమ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మజ్జి శ్రీనివాసరావు హెచ్చరించారు.

# నంద బలగలో పశువైద్య శిబిరం

తెర్లాం, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలోని నందబలగ, కుసుమూరు గ్రామాలలో డాక్టర్.జె.నరేంద్ర కుమార్, డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 136 పశువులకు సాధారణ చికిత్సలు, 54 పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలు 15 పశువులకు కృత్రిమ గర్భదారణ, 34 పశువులకు చూడి తనిఖీలు పెద్ద పశువులకు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. 400 కోళ్లకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 125 మంది పాడి రైతులకు లబ్ది చేకూరింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌ల గుల్లిపల్లి శ్రీనివాసరావు, తెంటు సత్యంనాయుడు, ఎంపిటిసి అక్కేన నూకంనాయుడు, తెంటు భవాని, గ్రామ పెద్దలు పశుసంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఎన్‌పిఎస్ఎస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి

గజపతినగరం, జనవరి 22 ప్రభాతవార్త :



మండలంలోని తుమ్మికాపల్లి, లోగిశ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి సిహెచ్.ధనలక్ష్మి మాట్లాడుతూ మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్యం కోసం పురుగులు, తెగుళ్ల యాజమాన్యం కోసం పలు సూచనలు, సలహాలు రైతులకు వివరించారు.మొక్కజొన్నలో వచ్చే దాతు లోపం భాస్వరం,జింక్, పొటాష్ లోపం గురించి కూడా తెలిపారు,ఎన్‌పిఎస్ఎస్ యాప్‌ను రైతులు ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ వల్ల పంట యాజమాన్య వివరాలు తెలుస్తాయని అన్నారు.అపరాలు పంటలు, పెసర,మినుము పంటలో పూత దశలో ఎన్-పి-కె,19-19-19 ని స్ప్రే చేసుకోవడం వల్ల దిగుబడి పెరుగుతుందని తెలిపారు.

# విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై అవగాహన : ఎం.వి.ఐ



సాలూరు, జనవరి 22 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ డిగ్రీ కళాశాలలో నేషనల్ రోడ్డు సేఫ్టీ మాసోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ అలాగే రవాణశాఖ అధికారి ఆదేశాలు మేరకు బుధవారం ఉదయం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.ఎస్.ఎస్ ప్రసాద్, టౌన్ సిఐ బి.అప్పలనాయుడు ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సులో వాహనాలు నడపరాదని తల్లి దండ్రులు కూడా పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. బైకుపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ఇంకా కారులో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. అంతేకాకుండా లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని అది చట్టపరంగా నేరమని పలు సూచనలు చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ బాస్కర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన యువకుడు మృతి

దత్తిరాజేరు, జనవరి 22 ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన బొరుబిల్లి రవి (25( అస్వస్థతకు గురై మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసు ఉద్యోగ నియామకం కోసం విజయనగరం పోలీస్ గ్రౌండ్‌లో రన్నింగ్ చేస్తుండగా అస్వస్థతకు గురై చాతిలో నొప్పి రావడంతో కూర్చొని ఉండటంతో గమనించిన పోలీసులు వచ్చి వెంటనే విజయనగరం పెద్దాసుపత్రిలో చేర్చారు. వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేయగానే ఆసుపత్రికి వచ్చి మెరుగైన వైద్యం కోసం విశాఖ మెడికవర్ హాస్పటల్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి అప్పలరాము, తల్లి అక్కమ్మ, అన్నయ్య సతీష్ ఉన్నారు. అందివచ్చిన కొడుకు అనంతలోకాలకు వెళ్ళిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై ఆపడం ఎవరి తరం కాలేదు గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని విజయనగరం పోస్టుమార్టం చేసి స్వగ్రామం కోమటిపల్లికి తరలించారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



గుర్ల, జనవరి 22 ప్రభాతవార్త

పాడి రైతులంతా పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు చనమల్లు మహేష్ తెలిపారు. బుధవారం పెద నాగళ్లవలస గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చనమల్ల రాదమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పాడి రైతులంతా పశువులకు వ్యాధులు నివారణకు పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి పాడి రైతు సద్వినియోగం చేసుకుని తన పాడి సంపదను వృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పశువులకు చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 80 మంది రైతులు లబ్ది పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానృద మృతి

చీపురుపల్లి, జనవరి 22 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని రామాంజనేయ కాలనీలో నివాసం ఉంటున్న వివాహిత వద్దాది తులసి 43 అనుమానాస్పదంగా మృతి చెందినట్లు చీపురుపల్లి హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు. బుధవారం చీపురుపల్లి పట్టణం రామాంజనేయ కాలనీలో నివాసం ఉంటున్న రామ్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు. తన భార్య ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని చనిపోయినట్లు రామ్‌సింగ్ ఫిర్యాదు చేశారని కానిస్టేబుల్ తెలిపారు. రామ్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా వద్దాది తులసి ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతున్నట్లు మృతదేహం ఉందని ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం జరిపించి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్థానిక కథనం ప్రకారం బార్యభర్తల మధ్య వేరే కారణాలతో గత కొంతకాలంగా వివాదాలు జరుగుతున్నట్లు వద్దాది తులసి మరణానికి భార్యవర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు వివాదాలకు కారణమంటూ పలువరు వ్యాఖ్యానిస్తున్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీల్లో పశువైద్య విద్యార్థులకు పతకాలు పంట



గరివిడి, జనవరి 22 ప్రభాతవార్త :

స్థానిక పశువైద్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా కళాశాల క్రీడా, సాంస్కృతిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు పంట పండించారు. వివిధ విభాగాల్లో 105 పతకాలు సాదించి గరివిడి కళాశాల కీర్తి చాటారు. తిరుపతి పశు వైద్య కళాశాలలో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన 13వ రాష్ట్ర అంతర్ కళాశాలల క్రీడా, సాంస్కృతిక పోటల్లో గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థులు అన్నింటా అత్యున్నత ప్రతిభతో బంగారు, రజిత, కాంస్య పతకాలు సాదించి కళాశాల ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారు. బాలుర 5000 మీటర్ల పరుగు పందెంలో ఎన్.రాజేష్ పసిడి పతకాన్ని అందుకోగా, క్విజ్‌లో జి.వి రోషిణి ప్రథమ, బాలుర విభాగంలో ఎస్.రోషన్ కుమార్ ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. అలాగే పూజిత, వివేక్, అంజలి తదితర విద్యార్థులు పలు క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచారు. అలాగే సాంస్కృతిక పోటీల్లోను గరివిడి కళాశాల విద్యార్థులు తమ హావబావాలతో ప్రదర్శించిన ప్రదర్శనలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి., గీతాలాపన, నృత్యం, స్కిట్ ప్రదర్శనల్లోనూ కళాశాల విద్యార్థులు అబ్బురపరిచే విధంగా ప్రదర్శన లిచ్చి బహుమతులు అందుకున్నారు. కాగా కళాశాల విద్యార్థులు, క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనల్లో రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించడం పట్ల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను, విద్యా సంబందాల అధికారి డాక్టర్ సుధారాణి, ప్రొఫెసర్‌లు డాక్టర్ ప్రభాకర్‌రావు, డాక్టర్ అన్నే సుప్రియ, డాక్టర్ చందన, డాక్టర్ జయకాంత్, వ్యాయామ అధ్యాపకులు త్రినాద్ తదితరులు హార్షం వ్యక్తం చేసి అభినందించారు.

# నేడు ఉల్లాస్‌పై శిక్షణ

కొత్తవలస, జనవరి 22 ప్రభాతవార్త

స్థానిక ఎంపిడివో కార్యాలయంలో నేడు ఉల్లాష్‌పై శిక్షణ నిర్వహించనున్నామని ఎంపిడిఒ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల ఉంచి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమంపై మండలంలో గల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు అందరికీ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిహెచ్‌సి టీకా కార్యక్రమం తనిఖీ చేసిన డాక్టర్

పార్వతీపురం, జనవరి 22 ప్రభాతవార్త



జగన్నాథపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టీకా కార్యక్రమాన్ని వైద్యశాఖ జిల్లా పోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ కోసం సమీప గిరిజన గ్రామాల నుంఇచ వచ్చిన గర్భిణీలతో మాట్లాడి ఆరోగ్య తనిఖీ వివరాలు ఎంసిపి కార్డులో పరిశీలించారు. కాన్పు తేదీలపై గర్భిణీలకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. గైనకాలజిస్టు డాక్టర్ జి.నిహారిక గర్భిణీలకు యుపిహెచ్సీలో స్కానింగ్ నిర్వహించారు. ప్రతీ రోజు ఆరోగ్య కేంద్రానికి తనిఖీ కోసం ఎంత మంది వస్తున్నారని ఓపి రికార్డులో పరిశీలించారు. వ్యాక్సిన్ మందుల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. లెప్రషీ, ఎన్సీడే సర్వేలు, అంగన్వాడీ, స్కూల్ హెల్త్ స్క్రీనింగ్‌లపై అడిగి గుర్తించిన ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. టీకా కార్యక్రమం అనంతరం డాక్టర్ జగన్మోహన్ కొత్తవలస 7,8 వార్డుల్లో సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎంతమంది పిల్లలకు టీకాలు వేశారు, టీకా వివరాలు, ఆర్పిహెచ్ రికార్డులో పరిశీలించారు. మొబైల్‌లో యూవిన్ పోర్టల్ పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. వైద్యాధికారి డా.ఎంజి.ఎం.చాంద్, సూపర్‌వైజర్ సత్తిబాబు, ఇందిర, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# త్రినేత్ర డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

రామభద్రపురం, జనవరి 22 ప్రభాతవార్త



మండలంలోని త్రినేత్ర డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే బేబినాయన బుధవారం ప్రారంభించారు. అత్యాధునిక సదుపాయాలతో ఈ డయాగ్నోటిస్టక్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన వాసుదేవరావు, రామినాయుడులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు, రా ష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల టీడీపీ అద్యక్షుడు కరణం బాస్కరరావు, ఎంపిటిసి సభ్యుడు వసంతుల తిరుపతిరావు, బవిరెడ్డి చంద్రరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సర్వీసులు పునరుద్ధరణ

వార్త ప్రభావం

మక్కువ, జనవరి 22 ప్రభాతవార్త

పార్వతీపురం జిల్లా కేంద్రం నుంచి మక్కువ మండల కేంద్రానికి ఎపిఎస్ ఆర్టీసీ అధికారులు బస్సులను బుధవారం నుంచి పునరుద్ధరించారు. ఈ నెల 18వ తేదీన వార్తపత్రికలో వెలువడిన 'నడవని ఆర్టీసీ సర్వీసులు' అన్న శీర్షికను అధికారులు స్పందించి ఆర్టీసీ సర్వీసులను పురుద్ధరించారు. బస్సులను పునరుద్ధరించడంతో బస్సు ప్రయాణీకులు ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ



బొబ్బిలి, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలో గొంగాడవలస గ్రామానికి చెందిన గొంగాడ అప్పారావుకు ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు చేతులుమీదుగా చెక్కు పంపిణీ చేశారు. బుదవారం బొబ్బిలి కోటలో బేబినాయన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు 25వేలరూపాయులు అప్పారావుకు అందజేసినందుకు వారు ఎమ్మెల్యే కృషితో మా అరోగ్యం కుదుడు పడుతుందని కృతజుత తెలియజేశారు.

# అతిసార వ్యాధిగ్రస్తులను పరామర్శించిన ప్రభుత్వ విప్

కురుపాం, జనవరి 22 ప్రభాతవార్త


కురుపాంలో ఇటీవల అతిసారవ్యాధి వ్యాపించడంతో ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బుధవారం వ్యాధిగ్రస్తులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు వైద్య సిబ్బంది ఈ వ్యాధి ఉధృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ వేడి నీరు వేడి పదార్థాలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఆమెతో పాటు ఎంపిడివో ఉమామహేశ్వరి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ నాగేశ్వరరావు, మండల కన్వీనర్ కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మాజీ ఎంపిపి రమణమూర్తి, పార్టీ నాయకులు కర్రి శ్రీను, ఆకుల రమేష్, రామకృష్ణ తదితర పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# విద్యార్థుల హాజరు నమోదు పరిశీలించిన ఎంఈఒ

బలిజిపేట, జనవరి 22 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నమోదును మండల విద్యాశాఖ అధికారి సామల సింహచలం బుధవారం ప్రత్యేకంగా పరిశీలించారు. పెదపెంకి గ్రామంలోని మూడు ప్రాథమిక పాఠశాలలను, మిర్తివలస గ్రామంలో గల రెండు ప్రాథమిక పాఠశాలలను ఎంఈఒ ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టిలో ఉన్న విద్యార్థుల సంఖ్యను, హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల ప్రధానోపాధ్యాయులకు డ్రాపౌట్స్‌ను నమోదు చయాలని హెచ్ఎం అందరికీ ఆదేశాలు ఇచ్చిమన్నారు. అలా చేయని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పలు గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించిన ఏఒ

లక్కవరపుకోట, జనవరి 22 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో మండల వ్యవసాయాధికారిణి స్వాతికుమారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బీమాలి, గేదెలవానిపాలెం గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మినుములు పెసలులో యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించడం జరిగింది. రబీలో వేసిన అన్ని వ్యవసాయ, ఉద్యానవన పంటలకు క్రాప్ బుకింగ్ అందరూ చేసుకోవాలని తెలిపారు. ఈ కార క్రమంలో ఏడిఎ ఎల్.విజయ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్ధులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి



నెల్లిమర్ల, జనవరి 22 ప్రభాతవార్త

విద్యారు ్ధలు మత్తు పదార్ధాల వినియోగానికి దూరంగా ఉండాలని ఎస్ఐ బి.గణేష్ సూచించారు. మండలంలోని మొయిద విజయరాంపురం ఉన్నత పాఠశాలలో బుధవారం నెల్లిమర్ల పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ సందర ్భంగా విద్యార్దులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడేందుకు విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్ధాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.నిషేదిత మత్తు పదార్ధాలు గంజాయి తదితర వాటిని అమ్మకం, కొనుగోళ్లు చేసినా అక్రమంగా రవాణా చేసినా , వినియోగించినా చట్టపరంగా శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి ఎదగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని బేతా మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు

# కాలువలపై ఎఎల్ఒ మందు పిచికారి

మక్కువ, జనవరి 22 ప్రభాతవార్త



శంబర జాతర సమీపించడంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పారిశుద్ధ్యంపైన దృష్టి సారించారు. బుధవారం స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ రమ్యసాయి, స్థానిక ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ దగ్గరుండి కాలువలపైన యాంటీ లార్వా ఆపరేషన్ మందును పిచికారి చేయించారు. ఈ మందు పిచికారి చేడయం వల్ల దోమలు తాలూకా లార్వా వృద్ధి చెందకుండా ఉంటుందని తద్వారా దోమల ప్రభావం తగ్గుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయలక్ష్మి, స్థానిక హెల్త్ అసిస్టెంట్ ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# తాడూరు కొత్తవలసలో పొలం పిలుస్తోంది



పాచిపెంట, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలో తాడూరు కొత్తవలసలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సాగు విస్తీర్ణంతో పాటు దిగుబడులను కూడా పెంచే దిశగా రైతులు ఆలోచనలు చేయాలని అన్నారు. గులిచోడి సాధారణ పద్ధతి కంటే దాదాపు రెట్టింపు దిగుబడి ఇస్తుందని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చిరు ధాన్యాలను సరైన మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని కాబట్టి రైతులు చోటి పంట విస్తీర్ణాన్ని పెంచుతూ దిగుబడిని కూడా పెంచే దిశంగా ఆలోచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్‌కుమార్, ప్రకృతి సేద్య ఎల్.ఎస్ తిరుపతినాయుడు పాల్గొన్నారు.

# నేడు ఒక రోజు శిక్షణా తరగతులు

గజపతినగరం, జనవరి 22 ప్రభాతవార్త

వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో పాత ఎంపిడివో కార్యాలయం సమావేశ భవనంలో ఈ నెల 23వ తేదీ గురువారం ఒక రోజు శిక్షణ తరగతులు వాలంటీర్ టీచర్లకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ బి. కల్యాణి బుధవారం తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు గజపతినగరం ఏరియా ఆసుపత్రి లో వికలాంగుల పించన్ దారుల దృవీకరణ పున: పరిశీలన ద్వారా నిర్థారించడం జరుగుతుందని తెలిపారు.

# విశాఖ ఉక్కు కర్మాగార అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి : ఎమ్మెల్యే

రామభద్రపురం, జనవరి 22 ప్రభాతవార్త



విశాఖ ఉక్కు కర్మాగార అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారంను ప్రేవేటీకరణ చేయడం కోసమే మాత్రమే డిల్లీ వెళ్లే వారని ప్రతి యేటా 7.3మిలియనట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం కలిగిన స్టీల్ ప్లాంట్‌ను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదలు వేయడంతో అప్పులు పాలైందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి సారి డిల్లీ వెళ్ళినప్పుడు స్టీల్ ప్లాంట్ విషయమై మాట్లాడిన కళప్రస్తుతం నెరవేరిందన్నారు. బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మనాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల టీడీపీ అద్యక్షుడు కరణం బాస్కరరావు, గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, నీటి సంఘం ఛైర్మన్ పూడి రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మిరాకిల్ సంస్థల అధినేత లోకం ప్రసాద్‌కు చనమల్లు శుభాకాంక్షలు

నెల్లిమర్ల,జనవరి 22 ప్రభాతవార్త



జనసేన నాయకుడు, మిరాకిల్ విద్యా సంస్థల అధినేత లోకం ప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకుడు, డిసిసిబి మాజీ వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ తదితరులు బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఎ లోకం నాగమాధవి, లోకం ప్రసాద్ దంపతులను దుశ్శాలువతో ఘనంగా సత ్కరించారు.రాజకీయ రంగంలో మంచి భవిష్యత్తు సాధించి అత్యున్నత స్థాయికి ఎదగాలని చనమల్లు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చనమలు ్ల వెంకటరమణతో పాటు నెల్లిమర్ల మండలానికి చెందిన పార్టీ నాయకులు ఎడ్ల గోవిందరావు,కరుమజ్జి గోవిందరావు, పతివాడ గోవిందరావు,ఎం.ఎం.నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్,తుమ్ము వెంకటరమణ,రవ్వా నాని, జమ్ము నారాయణరావు,చింతపల్లి అప్పలస్వామి, మద్దిల అప్పన్న ,రవ్వా నాని తదితరులు పాల్గొన్నారు.

# యూఫోరియా మ్యూజికల్ నైట్‌కి అందరూ ఆహ్వానితులే..

బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్. మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. ఈ గొప్ప కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా వచ్చి ఈ షోలో పాల్గొనాలని కోరుకుంటున్నాను. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది అన్నారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, ఎన్టీఆర్ ట్రస్ట్ సిఈవో రాజేంద్ర కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ సివోవో గోపి పాల్గొన్నారు. ప్రెస్ మీట్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి మాట్లాడుతూ, మా ఆహ్వానం అంగీకరించి ఇక్కడికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. నాన్న నందమూరి తారక రామారావు అలా పిలిస్తే మీకు ఇష్టం ఉండదు. మన అన్నగారు నందమూరి తారక రామారావు ఆయన చాలా కష్టపడి పైకి వచ్చిన మహోన్నత వ్యక్తి. ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర ప్రజల కోసం వాళ్ళ భవిష్యత్తు కోసం ఏమీ ఆశించకుండా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ప్రజల కోసం



విప్లవాత్మకమైన పథకాలను ఎంతో ధైర్యంతో ముందుకు తీసుకువెళ్లారు. రెండు రూపాయలకి కిలో బియ్యం, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు.. ఇలా ఎన్నో పథకాలు తెలుగు జాతిని, ప్రజల్ని మనసులో పెట్టుకొని ముందుకు తీసుకువెళ్లారు. మన ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు, ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజలకు విద్య, వైద్య, ఆరోగ్యం అందుబాటులో వుండాలని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ని స్థాపించారు. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం సహాయం తీసుకోకుండా 28యేళ్లుగా ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఎన్టీఆర్ ఆశయాలని ట్రస్టు పాటిస్తోంది. ఆయన కలలని నెరవేర్చడానికి మేము ఎప్పుడూ ముందుంటాం. 2013లో వచ్చిన పైలన్ తుఫాన్, 2014లో వచ్చిన హుదూద్ తుఫాన్, 2018 కేరళ వచ్చిన తుఫాన్ సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందు అడుగేసి ప్రజల కావాల్సిన సహాయం అందించింది. ట్రస్ట్ ద్వారా ప్రజాసేవాలో అందరికంటే ముందుటాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా, జెనిటిక్ డిసార్డర్ తలసేమియాతో చాలా మంది పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. ఈ వ్యాధి వున్న వారికి బ్లడ్‌లో హిమోగ్లోబిన్ చాలా తక్కువగా వుంటుంది. ఊపిరి పీల్చుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు. ఇది తీవ్రంగా వచ్చినప్పుడు రక్త మార్పిడి వెంటనే జరగాలి. దీనికి చాలా రక్తం అవసరం. బ్లడ్ డొనేషన్‌పై ప్రజల్లో చాలా అపోహలు వున్నాయి. బ్లడ్ డొనేషన్ చేయడానికి భయపడాల్సిన అవసరం లేదు. నిపుణులు అన్ని పరిశీలించిన తర్వాత బ్లడ్ తీసుకుంటారు.

బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్.మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. అది ప్రజలు గుర్తించాలి. ఈ గొప్ప కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి మాకు ముందు గుర్తుకు వచ్చింది ఎస్ తమన్. సారీ నందమూరి తమన్ (నవ్వుతూ). మా టీం ఆయన్ని కలసిన వెంటనే ఆయన ఒప్పుకున్నారు. మా ట్రస్ట్ తరపున ఆయనకి హృదయ పూర్వక ధన్యవాదాలు. ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం.

# 'బ్యాడ్‌బాయ్ కార్తీక్' ఫస్ట్ లుక్ రిలీజ్

హీరో నాగశౌర్య ప్రస్తుతం ఓ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి బ్యాడ్ బాయ్ కార్తీక్ అనే పవర్ ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. టైటిల్ నాగ శౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్‌ని సూచిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వ్యాన్ వెనుక కూర్చుని ఇంటెన్స్ లుక్‌తో ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. అతని నుదిటిపై రక్తంతో కూడిన మూడు గోవింద నామాలు, చేతులపై రక్తపు మరకలు కనిపిస్తున్నాయి. వ్యాన్‌పై వున్న స్టిక్కర్ హైదరాబాద్‌లో బాద్ అనే పదాన్ని తొలగించడం అతని పాత్ర దూకుడు స్వభావాన్ని, యాక్షన్‌ప్యాక్డ్ స్టయిల్‌ని సూచిస్తుంది. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకు కమ్ బ్యాక్ ఇస్తూ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. షూటింగ్ కంప్లీట్ కావస్తున్న ఈ చిత్రం ఇంట్రస్టింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ప్రమోషన్స్‌ని ప్రారంభించింది. రెగ్యులర్ అప్‌డేట్స్‌తో రాబోతున్నారు మేకర్స్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్) నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ డీవోపీ: రసూల్ ఎల్లోర్ సంగీతం: హారిస్ జైరాజ్ ఆర్ట్: రామాంజనేయులు ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్: సుప్రీమ్ సుందర్, పృథ్వి, కొరియోగ్రాఫర్స్: రాజు సుందరం, శోబి మాస్టర్, విజయ్ పోలంకి, శిరీష్ లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, కృష్ణకాంత్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యుసర్: శంకర్, పీఆర్వో: వంశీశేఖర్.



# 'బాబీ డియోల్'కు మరో ఆఫర్!

'బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌కి ప్రస్తుతం టైమ్ బాగా కలిసి వస్తోంది. యానిమల్ సినిమాతో ఫామ్‌లోకి వచ్చిన ఆయన రీసెంట్‌గా 'డాకు మహారాజ్'తో తెలుగు తెరకు నేరుగా పరిచయం అయ్యారు. పైగా 'డాకు మహారాజ్'కి విలన్‌గా బాబీ డియోల్ తన పాత్రలో ఒదిగిపోయారు. ఇప్పుడు బాబీ డియోల్‌కి మరో క్రేజీ ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రాబోతున్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. కాగా ఈ సినిమాలో బాబీ డియోల్ సీరియస్ పోలీస్ ఆఫీసర్ గా నటించనున్నాడని, పైగా సినిమాలో బాబీ డియోల్ పాత్ర బాగా పాజిటివ్‌గా సాగుతుందని తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమాగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తోంది. అన్నట్టు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమా కోసం ఇప్పటికే సాంగ్స్‌ను కంపోజ్ చేయడం స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన స్పెషల్ సాంగ్‌ను కూడా ఆల్ రెడీ కంపోజ్ చేశారట.



# చివరి దశలో 'త్రిబాణధారి బార్బరిక్' షూటింగ్

కంటెంట్ బేస్డ్, యూనిక్ కాన్సెప్ట్ చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. కొత్త పాయింట్‌ను సరికొత్తగా చెప్పే మేకర్ల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే 'త్రిబాణధారి బార్బరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతున్నారు. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశాయి. సత్య రాజ్, వశిష్ట, సత్యం రాజేష్ ఇలా ప్రతీ ఒక్కరి పాత్రలకు ఎంత ప్రాముఖ్యత ఉందో టీజర్ చూస్తే తెలుస్తోంది. మరీ ముఖ్యంగా సత్య రాజ్ కనిపించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. టీజర్‌లోని విజువల్స్, ఆర్ఆర్, మేకింగ్ స్టాండర్డ్స్ అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. ఈ చిత్రానికి ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన మ్యూజిక్ ఆర్ఆర్, కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా వర్క్, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ప్రత్యేక ఆకర్షణకానుంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేస్తున్నారు. తారాగణం: సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయ భాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, విటివి గణేష్, మొట్టా రాజేంద్ర. సాంకేతిక బృందం: బ్యానర్: వానర సెల్యూలాయిడ్, రచన, దర్శకత్వం: మోహన్ శ్రీవత్స, నిర్మాత: విజయపాల్ రెడ్డి అడిదల, సమర్పణ: మారుతీ టీమ్ ప్రోడక్ట్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: రాజేష్, లైన్ ప్రొడ్యూసర్: సురేష్ డీఓపీ: కుశేందర్ రమేష్ రెడ్డి సంగీతం: ఇంఫ్యూజన్ బ్యాండ్ ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్ పున్నాస్ ఫైట్స్: రామ్ సుంకర కాస్ట్యూమ్ డిజైనర్: మహి దేరంగుల పిఆర్ఓ: సాయి సతీష్.






# 'తండేల్' థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తండేల్. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి సెన్సేషనల్ హిట్ అయింది. రీసెంట్‌గా రిలీజైన సెకండ్ సింగిల్ నమో నమః శివాయ సెన్సేషన్ క్రియేట్ చేసింది. థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. తండేల్ థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్ హైలెస్సో హైలెస్సా జనవరి 23న రిలీజ్ కానుంది. సముద్ర తీరంలో రగ్గడ్ లుక్‌లో లవ్లీ స్మైల్‌తో నిలుచుకున్న నాగచైతన్య, ఎదురుగా బ్యూటీఫుల్‌గా డ్యాన్స్ చేస్తూ సాయి పల్లవి కనిపించిన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు, షామ్‌దత్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తండేల్ ఫిబ్రవరి 7న విడుదల కానుంది. నటీనటులు: నాగ చైతన్య, సాయి పల్లవి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాసు, బ్యానర్: గీతా ఆర్ట్స్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్ డీవోపీ: షామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల పీఆర్వో: వంశీ శేఖర్.



# 'రజాకార్' మీట్ ది ప్రెస్

బాబీ సింహా, వేదిక, అనిష్కత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాటా సత్యనారాయణ దరకత్వం వహించారు. గతేడాది థియేటర్స్‌లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమా ఈ నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో వరల్డ్ డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సినిమాలను డబ్బు కోసం, ఎంటర్ టైన్ మెంట్ కోసం చేస్తుంటారు. కానీ మేము రజాకార్ సినిమాను ఒక బాధ్యతతో చేశాం. నిజాం పాలనలో రజాకార్లు సాగించిన అకృత్యాలను కళ్లకు కట్టినట్లు చూపించాలనే ప్రయత్నంచేశాం. రేపటి తరాలు రజాకార్ల అకృత్యాలను తెలుసుకోవాలి. మరోసారి అలాంటి వారు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ఈ సినిమా నిర్మించే క్రమంలో నాకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. నన్ను నా కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారు. కానీ నేను భయపడలేదు. సినిమాను నిర్మించాను. ఐఎండీబీలో 9.5 రేటింగ్ వచ్చింది. గోవా ఫిలిం ఫెస్టివల్‌లో సన్మానం చేశారు. మా టీమ్, మా డైరెక్టర్ యాటా సత్యనారాయణ సపోర్ట్‌తో సినిమా సక్సెస్ ఫుల్‌గా ప్రేక్షకులకు రీచ్ చేయగలిగాం. సొసైటీకి ఇది నేను ఇచ్చిన కాంట్రిబ్యూషన్ అనుకుంటా. ప్రజల నుంచి వచ్చిన స్పందన నాకు ఎంతో సంతృప్తిని మిగిల్చింది. ఈ సినిమాను మరో ప్రొడ్యూసర్ చేయలేదని చెప్పగలను. ఇప్పుడు మన తెలుగు వారి ఓటీటీకే మూవీ ఇవ్వాలని ఆహాలోకి తీసుకొస్తున్నాం. ఈ నెల 24వ తేదీ నుంచి ఆహాలో మా సినిమా ప్రీమియర్‌కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ, రజాకార్ సినిమాను ప్రొడ్యూసర్ గూడూరు సత్యనారాయణ రెడ్డి ఎన్నో కష్టాలకు తట్టుకుని నిర్మించారు. దర్శకుడు యాటా సత్యనారాయణ పదేళ్లు ఈ మూవీ కోసం కష్టపడ్డారు. రజాకార్ల అకృత్యాలకు ఈ సినిమా గొప్ప డాక్యుమెంటరీ. మన నేల చరిత్ర గురించి తెలుసుకోవడం ఇక్కడ బతికే ప్రతి ఒక్కరి బాధ్యత. మతాలకు అతీతంగా ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ఆహాలో చూడాలి. ఎందుకంటే ఇది హిందూ, ముస్లిం మతాల మధ్య విభేదాలు సృష్టించే మూవీ కాదు. చరిత్రలో జరిగింది జరిగినట్లు తెరకెక్కించారు. ముస్లిం జర్నలిస్ట్ క్యారెక్టర్ మా సినిమాలో గొప్పగా ఉంటుంది. అలాగే ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన ఆరో నిజాం ఘనతను కూడా చెప్పాం. నేను ఈ సినిమాలో వీరనారి చాకలి ఐలమ్మ క్యారెక్టర్‌లో నటించాను. ఇలాంటి గొప్ప క్యారెక్టర్‌లో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్‌కి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు. నటుడు నాగమహేశ్ మాట్లాడుతూ, రజాకార్ చిత్రంలో నేను రాపాక రామచంద్రారెడ్డి అనే దేశ్ ముఖ్ క్యారెక్టర్‌లో నటించాను. చాలా క్రూరమైన పాత్ర ఇది. సినిమాలో కీలకమైన ఇలాంటి పాత్రలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు యాటా సత్యనారాయణకి థ్యాంక్స్. ఆయన ఎంతో రీసెర్చ్ చేసి ఈ సినిమాను రూపొందించారు అన్నారు. డైరెక్టర్ యాటా సత్యనారాయణ మాట్లాడుతూ,



మా రజాకార్ మూవీకి తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇతర భాషల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. 18 ఫిలిం ఫెస్టివల్స్‌కు అప్లై చేస్తే 15 ఫిలిం ఫెస్టివల్స్‌కు సెలెక్ట్ అయ్యింది. గోవాలో జరిగిన ఇఫ్ఫీలో బెస్ట్ ఇండియాడెబ్యూగా నమోదైంది, బెస్ట్ డైరెక్టర్‌గా నామినేట్ అయ్యాను. గోవాలో 75 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు రాజాకార్ సినిమా చూసి అప్రిషియేట్ చేశారు. జైపూర్ ఫిలిం ఫెస్టివల్‌లో 72 దేశాల ప్రతినిధులు వచ్చి మా మూవీ చూశారు. ఇంత గొప్ప స్వాతంత్ర్యపోరాటం జరిగిందా అని వారంతా ఆశ్చర్యపోయారు. ఎన్నో అవార్డ్‌లు దక్కించుకుంది మా మూవీ అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ తిరుమల తిరుపతి మాట్లాడుతూ, రజాకార్ సినిమాకు ఆర్ట్ వర్క్ చేసే అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాతకు థ్యాంక్స్. చాలా పెద్ద స్పాన్ ఉన్న చిత్రమిది. ఇలాంటి హిస్టారికల్ మూవీకి ఆర్ట్ వర్క్ చేయడం ఎంతో హ్యాపీగా అనిపించింది. డైరెక్షన్ టీమ్, మా డైరెక్టర్ ఇచ్చిన ఇన్‌పుట్స్, మెటీరియల్ సపోర్ట్‌తో వర్క్‌చేశాను. ఈ సినిమా పూర్తయ్యాక నాకు సంతృప్తి కలిగింది అన్నారు.

# శరవేగంగా 'తమ్ముడు' షూటింగ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ చిత్రంలో లయ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. తమ్ముడు సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. సంక్రాంతి ఫెస్టివల్ బ్రేక్ లేకుండా శరవేగంగా చిత్రీకరణ జరుపుతున్నారు. ప్రస్తుతం సినిమా క్లైమాక్స్ సన్నివేశాలను రూపొందిస్తున్నారు. దర్శకుడు శ్రీరామ్ వేణు వీలైనంత త్వరగా హై క్వాలిటీతో మూవీ కంప్లీట్ చేసేందుకు శ్రమిస్తున్నారు. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను 'తమ్ముడు' సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. త్వరలోనే తమ్ముడు సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: నితిన్, లయ, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: దిల్ రాజు, శిరీష్ రచన, దర్శకత్వం: శ్రీరామ్ వేణు.



23-1pg10.qxd:23-1pg10.qxd 1/1/02 7:02 AM Page 1



# వరల్డ్ నం.1కు చేరువైన స్మృతి

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో 2వ ర్యాంక్‌లోకి దూసుకొచ్చిన స్టార్




**ఢిల్లీ:** భారతస్టార్ బ్యాటర్ స్మృతి మంధాన నంబర్‌వన్ ర్యాంక్‌కు మరింత చేరువైంది. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా సూపర్‌ఫామ్ కొనసాగిస్తున్న స్మృతి తాజా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో ర్యాంక్‌కు దూసుకొచ్చింది. ఇటీవల ఐర్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఓ సెంచరీ సహా అర్ధ సెంచరీతో రాణించిన స్మృతి 738 పాయింట్లతో ఒక ర్యాంక్ మెరుగుపర్చుకుని టాప్-10లో కొనసాగుతున్న ఏకైక భారత బ్యాటర్‌గా నిలిచింది. దక్షి ణాఫ్రికా బ్యాటర్ లారా వోల్వార్డ్ 773 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. తొలి సెంచరీతో ఆకట్టుకున్న జెమీమా రోడ్రిగ్స్ రెండు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని 17వ ర్యాంక్‌కు చేరుకోగా, హర్మన్ ప్రీత్ కౌర్ 15లో ఉంది. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తిశర్మ 680 పాయింట్లతో ఒక ర్యాంక్ ఎగబాకి నాలుగులో నిలిచింది. సోఫీ ఎకల్‌స్టోన్ 770 పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తిశర్మ 344 పాయింట్లతో ఆరో ర్యాంక్‌లో ఉంది.

# ఐసిసి టాప్ ర్యాంకుల్లో బుమ్రా, జడేజా

## దిగజారిన రోహిత్ శర్మ



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా హవా కొనసాగుతున్నాడు. ఐసీసీ బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో బుమ్రా 904 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 సిరీస్‌లో బుమ్రా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మొత్తం 5 టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా బుమ్రా నిలిచాడు. ఈ క్రమంలోనే తన టెస్టు రేటింగ్ పాయింట్స్‌ను బుమ్రా మెరుగుపరుచుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో బుమ్రా తర్వాత స్థానాల్లో వరుసగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ (841), సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసోరబాడ (837) కొనసాగుతున్నారు. మరోవైపు ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకున్నా డు. జడేజా ఖాతాలో ప్రస్తుతం 400 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో జడేజా పర్వా లేదన్పించాడు. మిగితా ప్లేయర్లతో పోలిస్తే కాస్త మెరుగ్గానే కన్పించాడు. ఈ సిరీస్‌లో మొత్తం ఐదు మ్యాచ్‌లు ఆడిన జడ్డూ 27 సగటుతో 135 పరుగులు చేశాడు. జడేజా తర్వాత స్థానాల్లో ప్రోటీస్ ఆల్రౌండర్ మార్కో జాన్సెన్ (294), బంగ్లా ప్లేయర్ మెహిదీహసన్ (294) నిలిచారు. ఇక బ్యాటర్ల ర్యాంకింగ్స్ విషయానికి వస్తే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ర్యాంక్ మరింత దిగజారింది. రోహిత్ ఒక స్థానం దిగజారి 43వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. కాగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో రోహిత్ శర్మ తీవ్ర నిరాశపరిచాడు. అటు కెప్టెన్సీ, ఇటు బ్యాటింగ్ పరంగా రోహిత్ శర్మ పూర్తిగా తేలిపోయాడు. ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ తన ఫామ్‌ను తిరిగి పొందేందుకు 10 ఏళ్ల తర్వాత రంజీల్లో ఆడనున్నాడు.

# వెస్టిండీస్‌కు బంగ్లాదేశ్ షాక్

## 60 పరుగుల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టు వెస్టిండీస్‌కు షాకిచ్చింది. ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన వన్డే మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఏ ఫార్మాట్లో అయినా బంగ్లాదేశ్‌కు వెస్టిండీస్‌పై ఇదే తొలి గెలుపు. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ వన్డే ప్రపంచ కప్‌కు నేరుగా అర్హత సాధించే అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ ప్రపంచ కప్ ఫైనల్‌కు అర్హత సాధించేందుకు బంగ్లాదేశ్ ఒకే ఒక మ్యాచ్ దూరంలో ఉంది. మ్యాచ్ విషయానికి వస్తే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో వన్డే జరిగింది. ఈ మ్యాచ్‌లో విండీస్‌కు ఊహించని పరాభవం ఎదురైంది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో 184 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ నిగార్ సుల్తానా (68) బాధ్యతాయుతంగా ఆడి తమ జట్టుకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించింది. శోభన మోస్తరి (23), షో ర్నా అక్తెర్ (21) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. వీరు మినహా బంగ్లా



ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్కును దాటలేదు. ఫర్జానా హక్ 18, ముర్షిదా ఖాతూన్ 12, షిర్మన్ అక్తెర్ 11, ఫహీమా ఖాతూన్ 4, రబేయా ఖాన్ 1, నహీదా అక్తెర్ పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో కరిష్మా రామ్హరాక్ 4 వికెట్లు తీయగా, ఆలియా అలెన్ 3, డియాండ్రా డొట్టిన్, ఫ్రేసర్, అఫీఫ్లెచర్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బరిలోకి దిగిన వెస్టిండీస్ 35 ఓవర్లలో 124 పరుగులకే చాప చుట్టేసింది. బంగ్లా బౌలర్లు మరుఫా అక్తెర్ (8-0-35-2), నహీదా అక్తెర్ (10-0-31-3), రబేయా ఖాన్ (8-0-19-2), ఫహీమా ఖాతూన్ (5-0-17-2) రెచ్చిపోయి బౌలింగ్ చేశారు. వీరి ధాటికి పటిష్టమైన విండీస్ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలింది. విండీస్ ఇన్నింగ్స్‌లో షెర్మైన్ క్యాంప్‌బెల్ (28) టాప్ స్కోరర్‌గా నిలువగా, కెప్టెన్ హేలీ మాథ్యూస్ (16), ఆలియా అలెన్ (15), చెర్రీ ఫ్రేసర్ (18 నాటౌట్), కరిష్మ రామ్హరాక్ (13) రెండంకెల స్కోర్లు చేశారు. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో విండీస్ ఆధిక్యాన్ని తగ్గించింది. ప్రస్తుతం ఇరు జట్లు చెరో విజయంతో సమంగా నిలిచాయి. తొలి వన్డేలో వెస్టిండీస్ 9 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించింది. చివరి వన్డే 24న జరుగనుంది.



# ఛాంపియన్స్ ట్రోఫీలో.. ఇద్దరు కెప్టెన్లే సక్సెస్

## టీమిండియాకు 9మంది సారథ్యం

## గంగూలీ, ధోనీ నాయకత్వంలో గెలుపు

## రెండు సార్లు మాత్రమే ఛాంపియన్‌గా భారత్

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా అన్ని జట్లు పూర్తి సన్నద్ధం అవుతున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ జట్టు తప్ప మిగతా అన్ని జట్లు తమస్క్వాడ్‌లను ప్రకటించాయి. అయితే ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు పలువురు నాయకత్వం వహించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్న భారత్ జట్టుకు మొత్తం 9 మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. వీరిలో సౌరభ్ గంగూలీ మూడు సార్లు, ఎంఎస్ ధోనీ రెండు సార్లు ఛాంపియన్ ట్రోఫీకి టీమిండియాకు కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించారు. అయితే 9 మంది భారత్ కెప్టెన్ల హయంలో కేవలం ఇద్దరు కెప్టెన్లు మాత్రమే ట్రోఫీని గెలిచి టీమిండియాను విజేతగా నిలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి ఎడిషన్‌లో టీమిండియాకు మహ్మద్ అజారుద్దీన్ నాయకత్వం వహించాడు. 1998లో భారత జట్టు సెమీ ఫైనల్ వరకూ చేరుకుంది. ఈ టోర్నీలో వెస్టిండీస్ చేతిలో భారత్ 6వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు సౌరవ్ గంగూలీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ ఎడిషన్‌లో, జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ న్యూజిలాండ్ నాలుగు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇక 2002లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్‌లో సౌరవ్ గంగూలీ టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ఎడిషన్‌లో, భారత్ ఫైనల్స్‌కు చేరుకుంది. అక్కడ శ్రీలంకతో టైటిల్ పోరు జరిగింది. కానీ, ఫైనల్ ఫలితం ప్రకటించలేదు. దీని కారణంగా రెండు జట్లు ఉమ్మడి విజేతలుగా నిలిచాయి. 2004 ఎడిషన్‌లో సౌరవ్ గంగూలీ కూడా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇక్కడ భారత ప్రదర్శన చాలా నిరాశపరిచింది. జట్టు ఏడో స్థానంలో నిలిచింది. అలాగే 2006 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు రాహుల్ ద్రవిడ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని నాయకత్వంలో జట్టు 5వ స్థానంలో నిలిచింది. 2009 ఎడిషన్‌లో ఎంఎస్ ధోని భారత్ జట్టుకు నాయకత్వం వహించాడు. కానీ, అతని కెప్టెన్సీలో కూడా జట్టు 5వ స్థానంలో కొనసాగింది. తదుపరి 2013లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్లో భారత్ ఐదు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. 2017 ఎడిషన్‌లో, విరాట్ కోహ్లి జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టును ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. అక్కడ, పాకిస్తాన్ టైటిల్ గెలవాలనే భారత్ కలను విచ్ఛిన్నం చేసింది. దీంతో భారత్ 180 పరుగుల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2017 తర్వాత, ఇప్పుడు అంటే 2025లో, 8 ఏళ్ల నిరీక్షణ తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించబోతున్నారు. ఇందులో రోహిత్ శర్మ టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సారి ఎలాగైనా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా సన్నద్ధమవుతోంది.

# సాత్విక్, చిరాగ్ జోడీ శుభారంభం

## మహిళల డబుల్స్‌లో అశ్విని, తనీషా గెలుపు

**ఢిల్లీ:** ఇండోనేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురవుతున్నాయి. పురుషుల, మహిళలడబుల్స్ విభాగంలో భారత్ ఆటగాళ్లు దూసుకుపోతున్నారు. పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయి రాజ్-చిరాగ్ శెట్టి జోడీ శుభారంభం చేసింది. జకార్తాలో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ ద్వయం 21-16, 21-15తో చైనీస్ తైపీకి చెందిన చెన్ జి రే-లిన్ యు చియె జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 30 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత



జోడీకి ప్రతిఘటన ఎదురైనా కీలక దశల్లో పాయింట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక మహిళల డబుల్స్‌లో భారత్‌కు చెందిన తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జంట కూడా ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తొలి రౌండ్లో తనీషా-అశ్విని ద్వయం 21-6, 21-14తో థాయాలాండ్‌కు చెందిన ఒర్నిచా జోంగ్సతాపోర్న్-సుకిత్త సువాచాయ్ జంటపై గెలిచింది. కాగా సింగిల్స్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్‌లో హైదరాబాద్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్‌కు చుక్కెదురైంది. భారత్‌కే చెందిన ఆయుశ్ శెట్టితో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 7-21, 15-21తో ఓడిపోవడం గమనార్హం. కాగా మహిళల క్వాలిఫయింగ్ తొలి రౌండ్లో తాన్యా హేమంత్ 16-21, 21-17, 21-15తో చైనీస్ తైపీకి చెందిన టుంగ్ సియోటాంగ్‌పై నెగ్గి మెయిన్ డ్రాకు అర్హత పొందింది. మరోమ్యాచ్‌లో ఇషారాణి బారువా 18-21, 20-22తో ఇండోనేసియాకు చెందిన చియారామార్వెలా హండాయో చేతిలో ఓడిపోయి మెయిన్ డ్రాకు చేరుకోవడంలో విఫలమైంది.

# వాణిజ్యం

# ఇన్ఫీలో మూర్తి ఫ్యామిలీ కంటే ఎల్ఐసికే రెట్టింపు వాటా

**ముంబై, జనవరి 22:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కుటుంబానికి ఉన్న సమష్టి హోల్డింగ్స్ వారి శాశ్వత వారసత్వాన్ని, కంపెనీ పథంలో గణనీయమైన ప్రభావాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. కేవలం రిటైలర్లే కాకుండా ఇన్వెస్టింగ్ సంస్థలు చాలాకాలం నుంచే ఈ రంగంలో వాటా కొనుగోలు చేస్తున్నాయి. ఇన్ఫోసిస్‌లో మూర్తి కుటుంబానికి ఉన్న వాటాకంటే కూడా రెట్టింపు వాటాను హోల్డ్ చేస్తున్న సంస్థలున్నాయి. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి కుటుంబానికి కంపెనీలో గణనీయమైన వాటా ఉంది. తాజా నివేదికల ప్రకారం తన కుటుంబం మొత్తం హోల్డింగ్స్ సుమారు 4.02శాతం ఉన్నాయి. నారాయణమూర్తికి 0.36శాతం, ఆయన భార్య సుధామూర్తికి 0.93 శాతం, వారి పిల్లలు అక్షతమూర్తికి 1.05 శాతం, రోహన్ మూర్తికి 1.46శాతం వాటా ఉంది. నారాయణ మూర్తి మనవడు నాలుగేళ్ల ఏకగ్రహ్ మూర్తికి కూడా తన తాత ఇటీవల షేర్లను బహుమతిగా ఇవ్వడంతో 0.04శాతం వాటా ఉంది. వ్యూహాత్మక పెట్టుబడుల్లో భాగంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఇన్ఫోసిస్‌లో భారీగా పెట్టుబడి పెట్టింది. ఇన్ఫోసిస్‌లో ఏకంగా 9.531శాతం వాటాను ఎల్ఐసి హోల్డ్ చేస్తోంది. దీని విలువసుమారు రూ.8,694 కోట్లు. ఈ పెట్టుబడి ద్వారా ఎల్ఐసి భవిష్యత్తులో ఇన్ఫోసిస్ సామర్థ్యం పట్ల నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎల్ఐసి ఇన్వెస్ట్‌మెంట్ వల్ల ప్రపంచ ఐటి రంగంలో కంపెనీ పాత్ర ఎలా ఉండబోతుందో తెలుస్తోంది. ఇన్ఫోసిస్‌తో ఎల్ఐసి భాగస్వామ్యం కేవలం ఆర్థిక పెట్టుబడులకు పరిమితం కాలేదు. సంస్థ అందించే సేవల్లోనూ ఇరు కంపెనీల సహకారం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సర్వీసుల్లో ఇన్ఫోసిస్ నైపుణ్యం ద్వారా ఎల్ఐసి నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో డైవ్ అనే డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇనిషియే టివ్‌పై ఈ రెండు కంపెనీలు కలిసి పని చేశాయి.




**వాషింగ్టన్, జనవరి 22:** అమెరికా అధ్యకుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత యుఎస్ కీలక ప్రకటనలుచేస్తోంది. యునైటెడ్ స్టేట్స్ తన ఇంధన ఎగుమతులను పెంచబోతున్నట్లు తెలిపింది. దాంతో ప్రపంచ చమురు, గ్యాస్ మార్కెట్ గణనీయంగా ప్రభావితం చెందుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అమెరికా తీసుకున్న ఈ చర్య ధరలను తగ్గిస్తుందని, సరఫరాను పెంచుతుందని, ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని అంచనా వేస్తున్నాయి.అమెరికా చమురు, గ్యాస్

## అమెరికా చమురు ఎగుమతులు పెంపు


ఉత్పత్తిని పెంచేందుకు సిద్ధమవుతోంది. చమురు డ్రిల్లింగ్‌ను ప్రోత్సహించడం, గతంలో ఉన్న అంక్షలను ఎత్తివేయడం, ఇంధన ఎగుమతులను పెంచడం వంటి ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ వివరించారు. ఈ వ్యూహం ప్రపంచ చమురు మార్కెట్లో అమెరికాను టాప్ నిలిపేందుకు దేహదం చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. యూఎస్ ఇంధన ఎగుమతుల పెరుగుదల మార్కెట్లో ఒపెక్ ప్లస్ నియంత్రణను కట్టడి చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లోకి మరిన్ని చమురు, గ్యాస్ సరఫరాదారులు ప్రవేశించడంతో ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. ముడిచమురు ధరలు తగ్గడం వల్ల దిగుమతి



ఖర్చులు తగ్గుతాయని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించవచ్చని భారత్ వంటి దేశాలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. దీర్ఘకాలంలో యూఎస్ చమురు ఉత్పత్తి ఒపెక్ ప్లస్, ఇతర ఉత్పత్తిదారుల వ్యూహాల పునఃసమీక్షకు దారితీస్తుంది. పెరిగే యుఎస్ చమురు ఎగుమతులు ఇతర ప్రాంతాలకు సరఫరాదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. ఇది ధరల స్థిరత్వానికి మరింత సహాయం చేస్తుంది.

## హైదరాబాద్‌లో హెచ్‌సిఎల్ టెక్ విస్తరణ

**హైదరాబాద్, జనవరి 22:** దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం అనేక పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో అనేక భారతీయ కంపెనీలతో పాటు ఇతర దేశాలకు చెందిన కంపెనీల నుంచి కూడా పెట్టుబడులను రాబట్టే పనిలో సీఎంఓ టీమ్ గట్టిగా కృషి చేస్తోంది. దీంతో వరుసగా ఎంవోయూలు కుదుర్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. దేశంలోని టాప్5 ఐటీ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ప్రముఖ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సిఎల్ ఈ క్రమంలో తన వ్యాపారాన్ని హైదరాబాదులో మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా హైదరాబాద్‌లో తన గ్లోబల్ డెలివరీని పెంచాలని నిర్ణయించింది. దావోస్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన హెచ్‌సిఎల్ సీఈవో, ఎండీ విజయకుమార్ ఈ మేరకు కొత్త పెట్టుబడి నిర్ణయాన్ని ప్రకటించారు. హైదరాబాదులో కొత్తగా ఏర్పాటు చేయనున్న సెంటర్, హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి పరిశ్రమల్లోని గ్లోబల్ క్లయింట్‌లకు అత్యాధునిక క్లౌడ్, ఏఐ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ పరిష్కారాలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. టెక్ కంపెనీకి హైటెక్ సిటీలో ఉన్న క్యాంపస్ కొత్తగా 5,000 మంది ఐటీ ఉద్యోగులకు అవకాశాన్ని కల్పిస్తుందని తెలుస్తోంది. ఇది ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్‌తో రావటం స్థిరమైన వ్యాపార పద్ధతులపై కంపెనీకి ఉన్న నిబద్ధతను నొక్కి చెబుతోందని తెలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాదునగరం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అత్యధిక టాలెంట్ కలిగిన టాలెంట్ అందుబాటులో ఉందని సీఈవో విజయకుమార్ పేర్కొన్నారు. ఇది కంపెనీకి వ్యూహాత్మకంగా కీలకమైన స్థానంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త కేంద్రం తమ ప్రపంచ క్లయింట్ స్థావరానికి అత్యాధునిక సామర్థ్యాలను తీసుకువస్తుందని, స్థానిక సాంకేతిక పర్యావరణ వ్యవస్థకు దోహదపడుతుందని పేర్కొన్నారు. వచ్చే నెలలో ఈ కేంద్రాన్ని ముఖ్యమంత్రి, ఐటీ మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించబడుతుందన్నారు. టెక్ దిగ్గజం హెచ్సీఎల్ టెక్ తీసుకున్న పెట్టుబడి నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో ఐటీ రంగంలో హైదరాబాదును మరింతగా ముందుకు తీసుకెళ్లటానికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలను ప్రోత్సహించడానికి హైదరాబాద్‌లోని టెక్, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసి టైర్ 2, 3 నగరాలకు విస్తరించటంపై తాము దృష్టిసారించినట్లు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఐటి, ప్రైవేట్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో నాటి షాక్ నుంచి తేరుకున్నాయి. ఉదయం 76,114.42 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా స్వల్ప లాభాలకే పరిమితమైన సూచి, ఓ దశలో స్వల్పంగా నష్టపోయింది. చివరి గంటన్నరలో కొనుగోళ్ల ఉత్సాహంతో సెన్సెక్స్ 566.63 పాయింట్ల లాభంతో 76,404.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 130.70 పాయింట్లు లాభపడి 23,155.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.25 పైసలు లాభపడి రూ.86.33 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడా యిల్ బ్యారెల్ 79.64 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2771 డాలర్ల స్థాయికి చేరింది.

## రూపాయి పడినా ఇంకా విలువైనదే.. రాజన్

**న్యూఢిల్లీ, జనవరి 22:** అమెరికా డాలర్స్‌తో రూపాయి మారకం విలువ ఇటీవల భారీగా క్షీణిస్తోంది. అయినా అంత ర్జాతీయ మార్కెట్లో ఇతర పోటీ కరెన్సీలతో రూపాయి ఇంకా అధిక విలువ ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ (రాజన్) పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఇఎఫ్)లో రూపాయి భవి ష్యత్తు గమనంపై తన అభిప్రాయా లు పంచుకున్నారు. అమెరికా డాలరుతో ప్రస్తుత రూపాయి మారకం క్షీ ణించడాన్ని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని రాజన్ అన్నారు. అనేక ఇతర కరెన్సీలు కూడా ఇదే ధోరణిని కలిగి ఉన్నా యి. ఇతర కరెన్సీలతో ప్రస్తుత రూపాయి ఎఫెక్టివ్ ఎక్స్చేంజ్ రేట్ (ఆర్‌ఈఈఆర్) ఇప్పటికీ అధిక విలువ ను సూచిస్తోంది. ఈ ఓవర్ వాల్యుయేషన్ రూపాయి మరింత పతనం అయ్యేందుకు అవకాశం ఉందని సూచిస్తున్నట్లు అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇతర కరెన్సీలతో ప్రస్తుత రూపాయి అధిక విలువ కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో భారతీయ ఎగుమతులకు ప్రయోజనం చేకూరుతుంది. రూపాయి విలువను కాపాడేందుకు కరెన్సీ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని రాజన్ అన్నారు. ప్రాథమిక ఆర్థిక సర్దుబాట్లకు ప్రతిస్పందనగా, కరెన్సీ విలువను పెంచేలా కేంద్ర బ్యాంకులు నిర్వహించడం మానుకోవాలని, స్వల్పకాలిక అస్థిరతను అరికట్టడానికి మాత్రమే చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రూపాయిక్షీణత, అమెరికా డాలర్ బలపడటం, ఇతర ప్రపంచ ఆర్థిక అంశాలు సహజ మార్కెట్ ప్రతిస్పందనగా భావించాలని రాజన్ అన్నారు. ప్రపంచ కరెన్సీలను అమెరికా ఆయుధంగా మార్చుకునే అవకాశం ఉందని రాజన్ హెచ్చరిక.



ఇతర దేశాలపై ఆర్థిక సుంకాలు విధించడానికి అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకోవద్దని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కరెన్సీలపై పెరుగుతున్న ఈఆర్థిక యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకర్లకు ఆందోళన కలిగిస్తోంది.

## డెంటా వాటర్ సక్సస్‌ఫుల్ ఐపిఒ

**ముంబై, జనవరి 22:** వాటర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ కంపెనీ డెంటా వాటర్ పబ్లిక్‌ఇష్యూ బిడ్డింగ్ మొదలైన క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. బుధవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం, ఇష్యూలో భాగంగా 52.50 లక్షల షేర్లను ఆఫర్ చేయగా, 91.64,450 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.220.50 కోట్ల నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా 75,00,000 తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. రూ.279-294ను ధరల శ్రేణిగా నిర్ణయించింది. బుధవారం ఉదయం ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. 10.46 గంటల సమయానికి ఎన్ఐఐ కోటా 2.6 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 2.38 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. తన పబ్లిక్ ఇష్యూకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.66 కోట్లు సమీకరించింది. జనవరి 24 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్ కోసం రూ.14,700 వెచ్చించాలి. జనవరి 29న కంపెనీ షేర్లు లిస్టింగ్ కానున్నాయి. పబ్లిక్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధుల్ని రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించనుంది. 2016లో స్థాపించిన డెంటా వాటర్ ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ లిమిటెడ్ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ సేవల రంగంలో వ్యాపారాలు చేస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.